# సులభశైలిలో దివ్యఖుర్ఆన్

# ఇరవై ఏడవ కాండము

[ తెలుగు ]

## ترجمة معاني القرآن الكريم - الجزء 27

[اللغة التلغو ]


రబువ జాలియాత్

الجاليات بالربوة

అనువాదం : - ఇఖ్బాల్ అహ్మద్

ترجمة: - إقبال أحمد

పునర్విమర్శ : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రీ

مراجعة: مولانا عبد السلام أمري



రబువ జాలియాత్ - రియాద్

المكتب التعاوني للدعوة وتوعية الجاليات بالربوة بمدينة الرياض

2009 –1430



islamhouse.com

27

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను
అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# ఇరవై ఏడవ భాగం - ఖాల ఫమా ఖత్‌బుకుమ్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.

సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం :-ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

98667 52878

ప్రకాశకులు : ఇ దా ర ఫి క్రె ఆ ఖి ర త్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు

Contact Address :
**MOULANA ABDUL SALAM UMRI**
Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.
**Phone : 94407 24403**

27

قَالَ رَسُوْلُ اللهِ: خَيْرُكُمْ مَنْ تَعَلَّمَ الْقُرْآنَ وَعَلَّمَهُ (بخاری)

ఖాల రసూలుల్లాహ్ : ఖైరుకుమ్ మన్ తఅల్లమల్ ఖుర్ఆన వ అల్లమహూ
దైవ ప్రవక్త ముహమ్మద్ సల్లల్లాహు అలైహివసల్లం సెలవిచ్చారు. ''ఖుర్ఆన్‌ను అభ్యసించి ఇతరులకు నేర్పిన వాడే మీలో అందరికన్నా ఉత్తముడు'' (బుఖారీ)

Reg. No. 2164

# ఇరవై ఏడవ భాగం - ఖాల ఫమా ఖత్బుకుమ్

ఇందులో ఖుర్ఆన్‌తో పాటు దాని అనువాదం వ్యాఖ్యానం కూడా ఉన్నాయి దీని శైలి సరళతరం. ఈ వ్యాఖ్యానం వివిధ ప్రఖ్యాత వ్యాఖ్యానాలను ముందుంచుకుని వ్రాయబడింది. ఇందులో ప్రత్యేకించి తఫ్సీర్ ఇబ్నె కసీర్, తఫ్సీర్ సనాయి, మౌలానా సనావుల్లా అమృతసరీ తర్జుమానుల్ ఖుర్ఆన్ మౌలానా అబుల్ కలామ్ ఆజాద్. తైసీరుల్ ఖుర్ఆన్ హాఫిజ్ అతీఖుర్రహ్మాన్ కీలానీ, తఫ్సీర్ అహ్సనుల్ బయాన్ హాఫిజ్ సలాహుద్దీన్ యూసుఫ్ మరియు మౌలానా సఫీఉర్రహ్మాన్ ముబారక్ పూరీ, తఫ్సీరుల్ ఖుర్ఆన్ కరీమ్ మౌలానా జూనాగడీ మక్కాముకర్రమహ్ సౌదీ అరబ్‌లు చేర్చబడి ఉన్నాయి.


సంకలనం : మౌలానా అబ్దుస్సలామ్ ఉమ్రి

అనువాదం : ముహమ్మద్ జాకిర్ ఉమ్రీ

98667 52878



ప్రకాశకులు : ఇదార ఫిక్రె ఆఖిరత్

అధ్యక్షులు : ముహమ్మద్ హారూన్ అన్సారీ గారు



Contact Address :

**MOULANA ABDUL SALAM UMRI**

Masjid-e-Farooqiyah, Hakeempet, Toli Chowki, Hyderabad - 500 008, A.P.

**Phone : 94407 24403**

## 31 – 37 వాక్యాల అనువాదం :-

قَالَ فَمَا خَطْبُكُمْ اَيُّهَا الْمُرْسَلُوْنَ ۝ قَالُوْٓا اِنَّآ
اُرْسِلْنَآ اِلٰى قَوْمٍ مُّجْرِمِيْنَ ۝ لِنُرْسِلَ عَلَيْهِمْ حِجَارَةً
مِّنْ طِيْنٍ ۝ مُّسَوَّمَةً عِنْدَ رَبِّكَ لِلْمُسْرِفِيْنَ ۝
فَاَخْرَجْنَا مَنْ كَانَ فِيْهَا مِنَ الْمُؤْمِنِيْنَ ۝ فَمَا
وَجَدْنَا فِيْهَا غَيْرَ بَيْتٍ مِّنَ الْمُسْلِمِيْنَ ۝ وَتَرَكْنَا
فِيْهَآ اٰيَةً لِّلَّذِيْنَ يَخَافُوْنَ الْعَذَابَ الْاَلِيْمَ ۝

31 ఇబ్రాహీమ్, ''దైవదూతలారా! మీరు ఏ మహాకార్యం నిమిత్తం వచ్చారు'' అని అడిగాడు. 32 వారు ఇలా అన్నారు, ''మేము ఒక నేరస్తుల జాతి వైపునకు పంపబడ్డాము. 33 దాని మీద కాల్చబడిన మట్టి రాళ్లను వర్షింపజేయటానికి. 34 అవి నీ ప్రభువు దృష్టిలో హద్దులు మీరిన వారి కొరకు గుర్తు వేయబడిన రాళ్లు. 35 తరువాత మేము విశ్వాసులందరినీ ఆ జనవాసం నుండి బయటకు తీసుకువచ్చాము. 36 అక్కడ మేము ఒకే ఒక్క గృహాన్ని తప్ప మరే ముస్లిమ్ గృహాన్ని చూడలేదు. 37 ఆ తరువాత అక్కడ మేము వ్యధభరితమైన శిక్షకు భయపడే వారి కొరకు కేవలం ఒకే ఒక్క సూచనను విడిచి పెట్టాము.

## 31 – 37 వాక్యాల వ్యాఖ్యానం :-

31 – అంటే ఈ దైవదూతలు ఏదో ముఖ్య ఉద్దేశ్యంతోనే వచ్చారని ఇబ్రాహీమ్ (అ) గ్రహించారు అందువల్లే భయం తొలగిన తర్వాత, పుత్ర శుభవార్త అందినవెంటనే మీరెందుకు వచ్చారని ప్రశ్నించారు.
అప్పుడు ఆదైవదూతలు మేము ఒక నేరస్తుల జాతి వద్దకు పంప బడ్డాము అని, దాని పైకాల్చిన గులకరాళ్ళు కురిపిస్తామని, వాటిపై ప్రతి ఒక్కరి పేర్లు ఉన్నాయని తెలిపారు.

అల్లాహ్ (త) లూత్ (అ)ను వారి కుటుంబాన్నీ అక్కడి నుండి వెళ్ళి పొమ్మని ఆదేశించాడు వారు శిక్ష నుండి తప్పించుకుంటారని వీరు కేవలం ముగ్గురేముగ్గురు లూత్ మరియు అతని ఇద్దరుకు మార్తెలు అతని భార్య విశ్వసించలేదు, అందువల్లే హతమార్చబడింది. ఈ ముగ్గురితో పాటు మరో 10 మంది ముస్లిములు కూడా ఉన్నారని కొందరు వ్యాఖ్యానకర్తల అభిప్రాయం. వీరిని గురించి 35వ వాక్యంలో విశ్వాసి అని, 36వ వాక్యంలో ముస్లిమ్ అని పేర్కొనడం జరిగింది. ఒక ముఖ్యమైన విషయం ఏమిటంటే ప్రతి విశ్వాసి ముస్లిమ్ అవుతాడు ప్రతి ముస్లిమ్ విశ్వాసికాడు ఎందుకంటే ఇస్లామ్ విధులను ఆచరించే వాడి మనసులో విశ్వాసం ఉందో లేదో మనం చెప్పలేము.

ఒక హదీసులో ప్రవక్త (స) ఇస్లాం గురించి వివరించారు ఇస్లాం అంటే పవిత్రవచనం ''లాయిలాహఇల్లాల్లాహ్ ''సాక్ష్యం, నమాజ్‌స్థాపించటం, జకాత్ చెల్లించటం, బైతుల్లాహ్ సందర్శించటం రమజాన్ ఉపవాసాలు ఉంచటం అదేవిధంగా విశ్వాసం అంటే అల్లాహ్‌ను, దైవదూతలను, దైవగ్రంథాలను, దైవప్రవక్తలను, జాత కాన్ని పరలోకాన్ని విశ్వసించటం, ఈ హదీసుద్వారా ఇస్లాంకి ఈమాన్‌కి మధ్యున్న తేడా విశదమయిపోతుంది. (తైసీరుర్రహ్మాన్)

37 – అంటే మేము లూత్ జాతి యొక్క ప్రాంతాన్ని ప్రజలకొరకు గుణపాఠంగా దుర్వాసన గల ఒక జల సంధిగా మార్చివేసాము. ఇందులో విశ్వాసుల కొరకు ఒక మంచి గుణపాఠం ఉంది ఎందుకంటే అల్లాహ్ శిక్ష అంటే వారికి ఎంతో భయం. (తఫ్‌సీర్‌ఇబ్నెకసీర్)

## 38 – 60 వాక్యాల అనువాదం :-

38 మరియు మూసా (అ) గాథలో (కూడా సూచన ఉన్నది) మేము అతనిని స్పష్టమైన ప్రమాణంతో ఫిర్ఔన్ వద్దకు పంపాము. 39 అతడు తన బలాన్ని చూసుకొని విర్రవీగాడు. ఇతడు మాంత్రికుడు లేదా పిచ్చివాడు అని అన్నాడు. 40 చివరకు మేము అతడినీ, అతడి సైన్యాలనూ పట్టుకున్నాము. వారందరినీ సముద్రంలోనికి విసరివేశాము. అతడు నిందింపదగినవాడుగా మిగిలిపోయాడు. 41 ఆద్ జాతిలో (మీ కొరకు ఒక సూచన ఉన్నది) అప్పుడు మేము వారి మీదకు ఒక వినాశకరమైన గాలిని పంపాము. 42 అది దేనిపై వీచినా, దానిని నాశనం చేసి మరీ వదలి పెట్టింది. 43 అదేవిధంగా సమూద్ జాతిలో అప్పుడు వారికి ఒక నిర్ణీత కాలం వరకు సుఖాలను అనుభవిస్తూ ఉండండి అని చెప్పటం జరిగింది. 44 కాని ఇలా హెచ్చరించినప్పటికీ వారు తమ ప్రభువు ఆదేశాన్ని తిరస్కరించారు. చివరకు వారు చూస్తూ ఉండగానే హఠాత్తుగా విరుచుకుపడే ఒక ఆపద వారినే చుట్టుముట్టింది. 45 తరువాత వారికి లేచి నిలబడే శక్తి కూడా లేకుండాపోయింది; వారు తమను తాము రక్షించుకోనూ లేకపోయారు. 46 వారందరికంటే ముందు మేము నూహ్ జాతిని నాశనం చేశాము. ఎందుకంటే, వారు చాలా దుర్మార్గులు. 47 మేము ఆకాశాన్ని మా సొంత శక్తితో నిర్మించాము. మేము అలా చేసే సామర్థ్యం కలిగి ఉన్నాము. 48 మేము భూమిని పరిచాము. మేము ఎంతో చక్కగా పరిచేవారము. 49 ప్రతివస్తువునూ మేము జంటలుగా సృష్టించాము, బహుశా మీరు గుణపాఠం నేర్చుకుంటారని. 50 కనుక పరుగెత్తండి అల్లాహ్ వైపునకు, నేను ఆయన తరపున మీకు స్పష్టంగా హెచ్చరిక చేసేవాడుగా వచ్చాను. 51 అల్లాహ్‌తోపాటు మరెవరినీ ఆరాధ్యులుగా చేసుకోకండి. నేను ఆయన తరపున మీకు స్పష్టంగా హెచ్చరించేవాన్ని మాత్రమే. 52 ఇలాగే వారికి పూర్వపు జాతుల వద్దకు కూడా పంపడంజరిగింది, ''ఇతడు మాంత్రికుడు లేదా పిచ్చివాడు'' అని నిందింపబడనటువంటి ఏ ప్రవక్తా రాలేదు. 53 ఈ విషయం గురించి వారంతా పరస్పరం కూడబలుక్కున్నారా ఏమిటి? అది. కాదు, అసలు వారంతా హద్దులు మీరినవారు. 54 కనుక ప్రవక్తా! వారి నుండి ముఖం మరల్చుకో. నీపై ఎలాంటి ఆక్షేపణా ఉండదు. 55 అయితే ఉపదేశిస్తూ ఉండు. ఎందుకంటే, ఉపదేశం, విశ్వాసులకు ప్రయోజనకరమైనది. 56 నేను జిన్నాతులనూ, మానవులనూ నా ఆరాధనకు తప్ప మరిదేని కొరకూ సృష్టించలేదు. 57 నేను వారి నుండి ఎలాంటి ఉపాధినీ కోరను; వారు నాకు ఆహారం పెట్టాలనీ నేను కోరము. 58 అల్లాహ్ స్వయంగా ఉపాధి ప్రదాత, గొప్ప శక్తిసంపన్నుడు, అత్యంత దృఢమైనవాడూను. 59 కనుక అన్యాయానికి పాల్పడిన వారి భాగానికి కూడా అటువంటి శిక్షయే సిద్ధంగా ఉంది, వారి వంటి ప్రజలకు లభించినటు వంటిది, దానికై వారు నన్ను తొందరపెట్టకూడదు. 60 చివరకు ఆరోజున అవిశ్వాసానికి పాల్పడిన వారికి వినాశం కలుగుతుంది. ఆరోజును గురించే వారిని భయపెట్టటం జరుగుతోంది.

وَفِيْ مُوْسٰۤى اِذْ اَرْسَلْنٰهُ اِلٰى فِرْعَوْنَ بِسُلْطٰنٍ
مُّبِيْنٍ ۝ فَتَوَلّٰى بِرُكْنِهٖ وَقَالَ سٰحِرٌ اَوْ مَجْنُوْنٌ ۝
فَاَخَذْنٰهُ وَجُنُوْدَهٗ فَنَبَذْنٰهُمْ فِى الْيَمِّ وَهُوَ مُلِيْمٌ ۝
وَفِيْ عَادٍ اِذْ اَرْسَلْنَا عَلَيْهِمُ الرِّيْحَ الْعَقِيْمَ ۝ مَا
تَذَرُ مِنْ شَيْءٍ اَتَتْ عَلَيْهِ اِلَّا جَعَلَتْهُ كَالرَّمِيْمِ ۝
وَفِيْ ثَمُوْدَ اِذْ قِيْلَ لَهُمْ تَمَتَّعُوْا حَتّٰى حِيْنٍ ۝ فَعَتَوْا
عَنْ اَمْرِ رَبِّهِمْ فَاَخَذَتْهُمُ الصّٰعِقَةُ وَهُمْ يَنْظُرُوْنَ ۝
فَمَا اسْتَطَاعُوْا مِنْ قِيَامٍ وَّمَا كَانُوْا مُنْتَصِرِيْنَ ۝
وَقَوْمَ نُوْحٍ مِّنْ قَبْلُ ۗ اِنَّهُمْ كَانُوْا قَوْمًا فٰسِقِيْنَ ۝
وَالسَّمَآءَ بَنَيْنٰهَا بِاَيْىدٍ وَّاِنَّا لَمُوْسِعُوْنَ ۝ وَالْاَرْضَ
فَرَشْنٰهَا فَنِعْمَ الْمٰهِدُوْنَ ۝ وَمِنْ كُلِّ شَيْءٍ
خَلَقْنَا زَوْجَيْنِ لَعَلَّكُمْ تَذَكَّرُوْنَ ۝ فَفِرُّوْٓا اِلَى
اللّٰهِ ۗ اِنِّيْ لَكُمْ مِّنْهُ نَذِيْرٌ مُّبِيْنٌ ۝ وَلَا تَجْعَلُوْا مَعَ
اللّٰهِ اِلٰهًا اٰخَرَ ۗ اِنِّيْ لَكُمْ مِّنْهُ نَذِيْرٌ مُّبِيْنٌ ۝ كَذٰلِكَ
مَآ اَتَى الَّذِيْنَ مِنْ قَبْلِهِمْ مِّنْ رَّسُوْلٍ اِلَّا قَالُوْا سَاحِرٌ
اَوْ مَجْنُوْنٌ ۝ اَتَوَاصَوْا بِهٖ ۚ بَلْ هُمْ قَوْمٌ طَاغُوْنَ ۝
فَتَوَلَّ عَنْهُمْ فَمَآ اَنْتَ بِمَلُوْمٍ ۝ وَّذَكِّرْ فَاِنَّ الذِّكْرٰى
تَنْفَعُ الْمُؤْمِنِيْنَ ۝ وَمَا خَلَقْتُ الْجِنَّ وَالْاِنْسَ اِلَّا
لِيَعْبُدُوْنِ ۝ مَآ اُرِيْدُ مِنْهُمْ مِّنْ رِّزْقٍ وَّمَآ اُرِيْدُ اَنْ
يُّطْعِمُوْنِ ۝ اِنَّ اللّٰهَ هُوَ الرَّزَّاقُ ذُو الْقُوَّةِ الْمَتِيْنُ ۝
فَاِنَّ لِلَّذِيْنَ ظَلَمُوْا ذَنُوْبًا مِّثْلَ ذَنُوْبِ اَصْحٰبِهِمْ
فَلَا يَسْتَعْجِلُوْنِ ۝ فَوَيْلٌ لِّلَّذِيْنَ كَفَرُوْا مِنْ
يَّوْمِهِمُ الَّذِيْ يُوْعَدُوْنَ ۝

<u>వాక్యాల సంబంధం :-</u> వెనుకటి వాక్యాల్లో పరలోకం సత్యమని, వాసవవాని, మంచి చెడు సమానం కాలేవని, చెడుకు శిక్ష, మంచికి కానుకలు ఉన్నాయని, అల్లాహ్‌కు సాటి కల్పిస్తే నరకంలోనికి వెళ్ళ వలసి వస్తుందని, ఏకదైవారాధన పాటిస్తే స్వర్గంలోనికి వెళ్ళ గలమని, పరలోకంలో విచారించడం తప్పనిసరి అని, దీనికి ఈ భూలోకంలో ఎన్నో సూచనలు, నిదర్శనాలు ఉన్నాయని పేర్కొనడు జరిగింది. ఉదాహరణకు ఎండిన భూమి పై ఏమీపండదు వర్షం పడగానే ఆభూమిలో జీవంపుడుతుంది ఎటు చూచినా వచ్చని పైర్లు కన బడతాయి. అదే విధంగా మానవున్ని కూడా తిరిగి లేపి విచారించడం జరుగుతుంది. మంచి వారికి స్వర్గంలో, చెడ్డవారికి నరకంలో ప్రవేశింపజేయడం జరుగుతుంది. అదేవిధంగా మనలో కూడా ఒక అంతరాత్మ ఉంటుంది. అది మనకు చెడు పట్ల విమర్శిస్తుంది. మంచి పట్ల శాంతిస్తుంది. ఇప్పుడు ఈ వాక్యాల్లో శిక్షా ప్రతిఫలాల చారిత్రక సాక్ష్యం ఇవబడింది. అదేమిటంటే చెడుకు పాల్పడిన జాతుల న్నిటిపై దైవశిక్ష అవతరించింది. లూత్ జాతి,, ఫిర్ఔన్ జాతి, ఆద్‌జాతి, సమూద్‌జాతి, నూహ్‌జాతి మొదలైన వారందరూ ఈ కోవకుచెందిన వారే. మీరు మంచీ చెడులను సమానంగా భావించెవారు. సత్యా సత్యాలను ఒకటిగా భావించేవారు.

## <u>38 - 60 వాక్యాల వ్యాఖ్యానం :-</u>

38 - దైవాగ్రహానికి గురైన నాశనమైన లూత్ జాతి పట్టణాలు మక్కా అవిశ్వాసులకు, ఇతర జాతులకు గుణపాఠాలు అయినట్లు మూసా (అ) శత్రువుల వినాశనంలో కూడా ఎన్నో గుంపాఠాలు ఉన్నాయి. విశ్వసించమని బోధించేందుకు అల్లాహ్ మూసా (అ) చేతికర్ర మహత్యాన్ని ఇచ్చి ఫిర్ఔన్ వద్దకు పంపాడు కాని వాడు ధిక్కరించాడు, అతని సందేశాన్ని తిరస్కరించాడు అంతేకాక తన జాతి వారితో ఇతడు మాంత్రికుడైనా అయి ఉండాలి లేదా పిచ్చివాడైనా అయి ఉండాలి అంటే తన చేతల ద్వారా తన జాతిని మోసగించాలని ప్రయత్నించాడు ఇది మాంత్రికులమహత్యం కాని, పిచ్చివాడి మహత్యం కాని అయి ఉండదని వీరందరికీ తెలిసి ఉండి కూడా తిరస్కరించారు. (తైసీరుర్రహ్మాన్)

40 - అల్లాహ్ (త) ఇక్కడ మూసా (అ) మరియు ఫిర్ఔన్ వృత్తాంతాన్నీ సంక్షిప్తంగా పేర్కొన్నాడు ఫిర్ఔన్ హద్దు మీరి ప్రవర్తించ సాగాడు విశ్వసిస్తాడనీ ఎలాంటి సూచనలు కనబడలేదు అప్పుడు మేము వాడినీ, వాడి జాతినీ సముద్రంలో ముంచి వేసాము. వాడు చేసినవన్నీ పాప కార్యాలే. తానే విశ్వ ప్రభువునని విర్రవీగాడు అల్లాహ్‌ను తిరస్కరించాడు క్షమించరాని స్థానానికి చేరుకున్నాడు. (తైసీరు ర్రహ్మాన్)

41 - 42 - అంటే భయంకరమైన వినాశనాన్ని కొని తెచ్చే తుఫాన్నుగాలులు దైవశిక్షగా అవతరించాయి. ఇవి ఎవరి వైపు వీచినా వారిని పొట్టులా మార్చివేసేవి కృళి కృళ్ళించిన దుమ్ముల్లా మార్చివేసేవి. (తఫ్సీర్‌ఇబ్నెకసీర్)

43 - 45 - అంటే మేము సమూద్ జాతి వారికి సన్మార్గానీ ప్రసాదించాము కాని వారు దాన్ని కాదని వక్రమార్గానికే ప్రాధాన్యత ఇచ్చారు. చివరికి వారు వ్యధాభరితమైన, అవమాన కరమైన కేకకు గురయ్యారు. మేము వారితో కొంతకాలం మాత్రమే సుఖాలు అనుభవించండి. అని అన్నాడు వాలు తమ ప్రభువునీ దిక్కరించారు. భయంకరమైన కేక వారిని చుట్టుముట్టేంది. చూస్తున్నవారు చూస్తున్న ఉండి పోయారు వారు మూడు రోజులవరకు దైవశిక్ష కొరుకువేచి ఉన్నారు. నాల్గవ రోజు ప్రొద్దెక్కిన తర్వాత ఒక భయంకరమైన కేక వారిని చుట్టు ముట్టింది. వారు పారి పోవాలని చూసారు కాని ఏమాత్రం అవకాశం కూడా వారికి దొరకలేదు. దైవశిక్ష నుండి తప్పించుకొలేకపోయారు. (తఫ్సీర్‌ఇబ్నెకసీర్)

47 - క్రింది వాక్యాల్లో అల్లాహ్ (త) తన శక్తి సామర్ధ్యాలను గురించి పేర్కొన్నాడు. ఆయన సర్వశక్తివంతుడు. అన్నిటికీ ప్రభువు ఇంకా తన దాసుల ఏకైక ఆరాధ్యుడు. మేము మా స్వశక్తి తో ఆకాశాన్ని సృష్టించామని, సూర్య చంద్రులను, నక్షత్రాలను అలంకరించామని, భూమిని పాన్పుగాచేసామని ఇదంతా మాదాసులు లాభం పొందేందుకే

అని అంటే మాతప్ప ఇతరులెవ్వరూ దీనికి తగరని పేర్కొనడం జరిగింది.

49 – ప్రతి వస్తువును మేము జతలుగా సృష్టించామని, ఏ వస్తువూ ఒంటరిగా లేదని, రాత్రీ పగలు, సూర్య చంద్రులు, భూమి సముద్రం, రాత్రి పగలు, విశ్వాసం అవిశ్వాసం, జీవన్మరణాలు, అదృష్టందుర దృష్టం, స్వర్గం నరకం చివరికి జంతువుల్లో, కీటకాల్లో కూడా జతలు ఉన్నాయని, కేవలం అల్లాహ్‌యే భగస్వామిలేని వాడని, ఆయన ప్రాణులన్నిటినీ ఒక్క వీర్య బిందువు ద్వారా సృష్టించాడని ఎన్నో సాక్షాధారాలు ఉన్నాయి. అదేవిధంగా మృతులను కూడా తిరిగి లేపగల సమర్థుడు. ప్రజలుదైవ వాక్యాలను పరికించాలి. అంటే స్త్రీ పురుషులుగా సృష్టించాడు. (తైసీరుర్రహ్మాన్)

52 – అంటే మీజాతి వారు మిమ్మల్ని మంత్రికుడని, పిచ్చివాడని అనడం వల్ల మీరు ఏమాత్రం విచారించకండని ఓదార్చటం జరిగింది. ఎందుకంటే అవిశ్వాస జాతులు తమ ప్రవక్తల పట్ల ఈ విధంగానే ప్రవర్తించారు. (తైసీరుర్రహ్మాన్)

53 – ప్రతి యుగంలో అవిశ్వాసులు ఈవిధంగా ప్రవర్తించటం పట్ల అల్లాహ్ ఆశ్చర్య వ్యక్తి చేస్తున్నాడు ఒకరు మరొకర్ని తెలియపరచుకున్నట్లుగా ఉంది. ప్రవక్తలు ఎప్పుడు వచ్చినా మాంత్రికుడని, పిచ్చివాడని అనేవారు. అంటే వీరు తమ హద్దులను అతిక్రమించినందువల్లే మాప్రవక్తను బూతులు తిడుతున్నారు. (తైసీరుర్రహ్మాన్)

57 – అల్లాహ్ (త) తన గొప్ప తనాన్ని, ఔన్నత్యాన్నీ గురించి పేరొంటూ అల్లాహ్ స్థానం ప్రాపంచిక యజమానుల వంటిది కాదని ఎందుకంటే వారు సేవచేయించుకుంటారు కాని అల్లాహ్ (త) దాస్యం తప్ప మరి దేన్ని కోరడు. ఎందుకంటే అల్లాహ్ అక్కరలేనివాడు. ఆయనే అందరికీ ఆహారం ప్రసాదిస్తాడు ఆయన ఎవరూ అధిగమించలేరు (తైసీరుర్రహ్మాన్)

60 – ఏదైవశిక్షను గురించి వారికి వాగ్దానం చేయబడిందో అదివారి వినాశనదినం. అంటే ప్రళయం లేదా బద్ర్ యుద్ధం అయితే మొదటి అభిప్రాయమే సరైనది.

## సూరహ్ తూర్ పరిచయం

సూరహ్ తూర్ మక్కాలో అవతరించ బడింది. ఇందులో 49 – వాక్యాలు, 2 రుకూలు ఉన్నాయి. సూరహ్ ఖాఫ్ మరియు జారియాత్‌లో ప్రళయం గురించి, శిక్షా ప్రతి ఫలాల గురించి పేర్కొనడం జరిగింది వీటిని సాక్ష్యాధారాల రూపంలో నిరూపించడం జరిగింది. అదే విధంగా సూరహ్ తూర్‌లో కూడా. అయితే ఈ సూరహ్‌లో అధికంగా శిక్షను గురించి చర్చించడం జరిగింది అంతే కాక అవిశ్వాసులను, విగ్రహారాధకులను, ద్రోహులను, బహిరంగంగా హెచ్చరించడం జరిగింది. అంట దైవ శిక్ష వారిపై విరుచుకు పడుతుంది, దాన్ని ఎవరూ తొలగించలేరు.

## 1 – 28 అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1 తూర్ పర్వతం సాక్షిగా! 2 మెత్తని చర్మపు కాగితంపై 3 వ్రాయబడిన స్పష్టమైన గ్రంథం సాక్షిగా! 4. సందర్శనాలయం (కాబా గృహం) సాక్షిగా! 5 ఎత్తైన కప్పు సాక్షిగా! 6 అల్లకల్లోలపు సముద్రం సాక్షిగా! 7 నీ ప్రభువు శిక్ష తప్పకుండా సంభవించనున్నది. 8 దానిని ఎవ్వడూ అడ్డుకోజాలడు. 9 ఆకాశం భయంకరంగా కనిపించే రోజున 10 పర్వతాలు ఎగురుతూ తిరిగే రోజున అది సంభవిస్తుంది. 11 ఈనాడు 12 సత్యతిరస్కారులకు ఆనాడు వినాశం కలుగుతుంది. 13 ఆ రోజున వారిని కొట్టుతూ, నెట్టుతూ నరకం వైపునకు తీసుకువెళ్లటం జరుగుతుంది. 14 అప్పుడు వారితో ఇలా

وَالطُّوْرِ ۝١ وَكِتٰبٍ مَّسْطُوْرٍ ۝٢ فِیْ رَقٍّ مَّنْشُوْرٍ ۝٣
وَّالْبَيْتِ الْمَعْمُوْرِ ۝٤ وَالسَّقْفِ الْمَرْفُوْعِ ۝٥ وَالْبَحْرِ
الْمَسْجُوْرِ ۝٦ اِنَّ عَذَابَ رَبِّكَ لَوَاقِعٌ ۝٧ مَّا لَهٗ
مِنْ دَافِعٍ ۝٨ يَّوْمَ تَمُوْرُ السَّمَآءُ مَوْرًا ۝٩ وَّ تَسِيْرُ
الْجِبَالُ سَيْرًا ۝١٠ فَوَيْلٌ يَّوْمَئِذٍ لِّلْمُكَذِّبِيْنَ ۝١١
الَّذِيْنَ هُمْ فِیْ خَوْضٍ يَّلْعَبُوْنَ ۝١٢ يَوْمَ يُدَعُّوْنَ
اِلٰى نَارِ جَهَنَّمَ دَعًّا ۝١٣ هٰذِهِ النَّارُ الَّتِیْ كُنْتُمْ
بِهَا تُكَذِّبُوْنَ ۝١٤

أَفَسِحْرٌ هَٰذَا أَمْ أَنتُمْ لَا تُبْصِرُونَ ﴿١٥﴾
اصْلَوْهَا فَاصْبِرُوا أَوْ لَا تَصْبِرُوا سَوَاءٌ عَلَيْكُمْ
إِنَّمَا تُجْزَوْنَ مَا كُنتُمْ تَعْمَلُونَ ﴿١٦﴾ إِنَّ الْمُتَّقِينَ
فِي جَنَّاتٍ وَنَعِيمٍ ﴿١٧﴾ فَاكِهِينَ بِمَا آتَاهُمْ رَبُّهُمْ وَوَقَاهُمْ
رَبُّهُمْ عَذَابَ الْجَحِيمِ ﴿١٨﴾ كُلُوا وَاشْرَبُوا هَنِيئًا بِمَا
كُنتُمْ تَعْمَلُونَ ﴿١٩﴾ مُتَّكِئِينَ عَلَىٰ سُرُرٍ مَّصْفُوفَةٍ وَ
زَوَّجْنَاهُم بِحُورٍ عِينٍ ﴿٢٠﴾ وَالَّذِينَ آمَنُوا وَاتَّبَعَتْهُمْ
ذُرِّيَّتُهُم بِإِيمَانٍ أَلْحَقْنَا بِهِمْ ذُرِّيَّتَهُمْ وَمَا أَلَتْنَاهُم
مِّنْ عَمَلِهِم مِّن شَيْءٍ كُلُّ امْرِئٍ بِمَا كَسَبَ رَهِينٌ ﴿٢١﴾
وَأَمْدَدْنَاهُم بِفَاكِهَةٍ وَلَحْمٍ مِّمَّا يَشْتَهُونَ ﴿٢٢﴾ يَتَنَازَعُونَ
فِيهَا كَأْسًا لَّا لَغْوٌ فِيهَا وَلَا تَأْثِيمٌ ﴿٢٣﴾ وَيَطُوفُ
عَلَيْهِمْ غِلْمَانٌ لَّهُمْ كَأَنَّهُمْ لُؤْلُؤٌ مَّكْنُونٌ ﴿٢٤﴾ وَأَقْبَلَ
بَعْضُهُمْ عَلَىٰ بَعْضٍ يَتَسَاءَلُونَ ﴿٢٥﴾ قَالُوا إِنَّا كُنَّا
قَبْلُ فِي أَهْلِنَا مُشْفِقِينَ ﴿٢٦﴾ فَمَنَّ اللَّهُ عَلَيْنَا
وَوَقَانَا عَذَابَ السَّمُومِ ﴿٢٧﴾ إِنَّا كُنَّا مِن قَبْلُ نَدْعُوهُ
إِنَّهُ هُوَ الْبَرُّ الرَّحِيمُ ﴿٢٨﴾

అనుబడుతుంది. ''మీరు తిరస్కరిస్తూ ఉండిన నరకాగ్ని ఇదే. 15 ఇప్పుడు చెప్పండి. ఇది మంత్రజాలమాలేక మీకే మీ స్ఫురించటంలేదా? 16 ఇక వెళ్లండి, అందులో కాలిపోతూ ఉండండి, మీరు సహనం వహించినా, వహించకపోయినా, మీకు ఒకటే. మీరు చేస్తూ ఉండిన కర్మల ప్రకారమే మీకు ప్రతిఫలం ఇవ్వబడుతోంది? 17 భయభక్తులు కలవారు అక్కడ ఉద్యానవనాల్లో, భోగభాగ్యాల్లో ఉంటారు. 18 వారి ప్రభువు వారికి ఇచ్చే వాటిని హాయిగా అనుభవిస్తూ ఉంటారు. వారి ప్రభువు వారిని నరకశిక్ష నుండి రక్షించుకుంటాడు 19 ''హాయిగా తినండి, త్రాగండి, మీరు చేస్తూ ఉండిన కర్మలకు ప్రతిఫలంగా, 20 వారు చేయబడిన ఆసనాలపై దిండ్లకు అనుకుని ఎదురెదురుగా కూర్చొని ఉంటారు. మేము వారికి అందమైన కళ్ళుగల సుందరాం గులనిచ్చి వివాహంచేస్తాము. 21 మేము విశ్వాసుల సంతానాన్ని కూడ, విశ్వాసం విషయంలో దాదాపు వారి అడుగుజాడలలో నడిచి ఉంటే, వారి ఈ సంతానాన్ని కూడా మేము (స్వర్గంలో) వారితో కలుపుతాము. ఇంకా వారి కర్మలతో వారికి ఏమాత్రం నష్టం కలుగజేయము. ప్రతి వ్యక్తి తాను సంపాదించిన దానికి తాకట్టుగా ఉన్నాడు. 22 మేము వారు కోరిన విధంగా వారికి అన్ని రకాల పండ్లు, మాంసం పుష్కలంగా ఇస్తూ ఉంటాము. 23 వారు ఒకరి నుండి ఒకరు మధుపాత్రలను అచాలాతోత్సాహంతో అందుకుంటూ ఉంటారు. దానిని సేవించటం వల్ల ప్రేలాపనలూ ఉండవు, చెడు నడతా ఉండదు. 24 వారి (సేవ) కొరకే ప్రత్యేకించబడిన, దాచబడిన ఆణిముత్యాలవంటి అందమైన బాలురు వారి సేవలో పరుగెడుతూ ఆటు ఇటూ తిరుగుతూ ఉంటారు. 25 వారు పరస్పరం పరిస్థితులను గురించి అడిగి తెలుసుకుంటారు. 26 వారు, ''మేము మొదట మా కుటుంబం వారి మధ్య (దేవునికి) భయపడుతూ జీవితం గడి పేవారం. 27 చివరకు అల్లాహ్ మాపై కనికరం చూపాడు, మమ్మల్ని తీవ్రమైన వడగాలి శిక్షనుండి రక్షించాడు. 28 మేము గత జీవితంలో ఆయననే వేడుకుంటూ ఉండేవారము. ఆయన నిజంగానే మహోపకారి మరియు అనంత కరుణామయుడు.

<u>వాక్యాలసంబంధం :-</u> మీకు వినిపించబడుతున్న ఈఖుర్‌ఆన్ జ్యోతిష్కులది, శాస్త్రజ్ఞులదికాదు అల్లాహ్ (త) తన ప్రియదైవదూతల ద్వారా తన ప్రవక్త (స) పై అవతరింప జేసాడు ఇందులో ఎలాంటి మార్గభ్రష్టత్వము, ఎలాంటి సంకోచములేదు. ఇందులో అన్నీ వాస్తవాలు, తీర్పులే ఉన్నాయి.

ఈ వాక్యాల్లో మిమ్మల్ని శిక్షవట్ల హెచ్చరించబడింది. దాన్ని గురించి తొందర పడవద్దని హెచ్చరించబడుతుంది. అయితే మిమ్మల్ని మీరు సంస్కరించు కోకపోతే అది అవతరించి తీరుతుంది. దాన్ని ఎవరూ తొలగించలేరు ఆతరువాత వాక్యాల్లో దాన్ని గురించి చిత్రించటం జరిగింది అంతేకాక దాన్ని తిరస్కరించేవారి సర్వవసానం కూడా తెలుపబడింది.

ఆతరువాత విశ్వాసులకు దైవానుగ్రహాలు, కానుకలు లభిస్తాయని పేర్కొనడం జరిగింది దీని ప్రత్యేకత ఏమిటంటే వారు ఇహలోకంలో తమసంతానం యొక్క పరలోకాన్ని సరిదిద్దడంలోనిమగ్నులయ్యే వారు అల్లాహ్

**(త) వారి విశ్వాసులైన వారి సంతానాన్ని వారితో పాటు స్వర్గంలోనికి ప్రవేశింపజేస్తాడు.**

## 1 - 28 వాక్యాల వ్యాఖ్యానం :-

1 - 6 - ఈ వాక్యాల్లో అల్లాహ్ తన సృష్టితాలపై ప్రమాణం చేసి వినే వారికి వాటి ప్రాముఖ్యతను తెలిపాడు. అంటే నరక శిక్ష దానికి తగిన వారిపై అది తప్పకుండ విరుచుకుపడుతుంది. ఇందులో ఎలాంటి సందేహంలేదు. తూర్ అంటే కొండ, పర్వతం అని అర్థం, ఈ సినాయ్ కొండపై మూసా (అ) అల్లాహ్ తో మాట్లాడారు. ఈ కొండపై అల్లాహ్ ప్రత్యక్షమయ్యాడు, అయన ధాటికి తాళకేక ఆపర్వతం ముక్కలయి పాయింది. అల్‌బైతుల్ మామూర్ అంటే సప్తాకాశాల పైఉన్న అల్లాహ్ గృహం ప్రవక్త (స) దీన్ని మేరాజ్ రాత్రి చూచారు. ప్రతిరోజు 70 వేల మంది దైవదూతలు ఇందులోకి ప్రవేశిస్తారు. మళ్ళీ తిరిగిరారు. దైవదూతలు దాని చుట్టు ప్రదక్షణం చేస్తూ ఉంటారు. ప్రవక్త (స) ఇబ్రాహీమ్ (అ)ను ఈ గృహంవద్దనే కలుసుకున్నారు. ఇటువంటి దేమరొక గృహం ప్రతి ఆకాశంలో ఉంది. దాని పేరు బైతుల్ ఇజ్జహ్. అంటే ఆకాశం భూమికి కప్పులాంటిది అంటే ప్రళయదినంనాడు సముద్రంలో మంటలు అంటుకుంటాయి. ఆనాడు ఉప్పునీరు. మంచినీరు కలసిపోతాయి. (తైసీరుర్రహ్మాన్)

8 - అల్లాహ్ శిక్ష నుండి ఎవరూ రక్షించలేరు. ఒక రాత్రి ఉమర్ (ర) పురవీధుల్లో సంచరంచ సాగారు. ఒక ఇంటిలో ఒక వ్యక్తి నమాజు చదువుతూ తూర్ సూరహ్‌ను పఠించాడు. ఉమర్ (ర) అదివిని ఇంటికి తిరిగి వచ్చి బాలాదినాలవరకు అస్వస్తతకు గురయ్యారు అంటే ఇదంతా దైవభీతివల్లే జరుగుతుంది. (తఫ్‌సీర్‌ఇబ్నెకసీర్)

12 - వీరు ప్రపంచంలో ఆధర్మాన్ని సమర్థించేవారు తీర్పు దినం పట్ల, విచారణపట్ల, శిక్షా ప్రతి ఫలాలసట్ల ఏమరుపాటుకు గురై, ప్రాపంచిక వినోదాల్లో నిమగ్నులై ఉండేవారు. ప్రవక్త(స)ను ఎగతాళిచేసేవారు. (తైపీరుర్రహ్మాన్)

16 - అందులోకి ప్రవేశించండి. దాని అగ్నిలో మీకు ఇష్టం ఉన్నా లేకన్నా, భరించినా భరించకపాయినా కాలుతూ ఉండండి. ఇక్కడి నుండి మీకు పారిపావటం సాధ్యంకాదు, విముక్తి లభించదు, ఇవన్నీ మీఅకృత్యాల ఫలితాలే. అల్లాహ్ (త) ఎంత మాత్రం మీ పట్ల అన్యాయంచేయడు. అని చీవాట్లు పెట్టటం జరుగుతుంది. (తఫ్ సీర్ ఇబ్నెకసీర్)

17 - 18 ఈ వాక్యంలో అదృష్టవంతుల గురించి పేర్కొనడం జరిగింది నరకం నుండి రక్షించబడిన వారు స్వర్గసు ఖాలను అనుభవిస్తూ ఉంటారు దాని విలాసాల్లో మునిగి ఉంటారు. రకరకాల ప్రీతికరమైన పదార్థాల్ని తింటూ ఉంటారు. రకరకాల వస్త్రలు ధరించి ఉంటారు. ఇవన్నీ ఎలాంటి అనుగ్రహాలంటే వీటిని ఏకన్ను చూడలేదు, ఏచెవి వినలేదు. ఎవరి ఊహకు అందలేదు.

21 - స్వర్గవాసులకు అనేక అనుగ్రహాలు లభిస్తాయి. వారి సంతానాన్ని కూడా వారి వద్దకు చేర్చటం జరుగుతుంది. వారి సంతోషాన్ని ఆధికంచేయడం జరుగుతుంది. అదేవిధంగా విశ్వాసుల సంతానం సన్మార్గాన్ని అవలంభిస్తుంది అల్లాహ్ కువిధేయులై ఉంటుంది. వారిని అల్లాహ్ (త) స్వర్గంలో ప్రవేశంపజేస్తాడు మరో విషయం ఏమిటంటే అల్లాహ్ (త) ఒకరిని మరొకరి వల్ల విచారించడం జరుగదు ప్రతి ఒక్కరు తమ కర్మలకే బాధ్యులు. (తైపీరుర్రహ్మాన్)

24 - అంటే స్వర్గంలో సేవలు చేసేందుకు సేవకులు ఉంటారు వారుచాలా అందంగా ఉంటారు. వాఖిఅ 56-17,19) మధు పాత్రల్లో రుచికరమైన పానియాలు సమపించ బడుతాయి. (తఫ్ సీర్ ఇబ్నెకసీర్)

25 - అంటే స్వర్గవాసులు పరస్పరం పాతజ్ఞాపకాలను గురించి మాట్లాడు కుంటారు చర్చించుకుంటారు. స్వర్గ సుఖాలను అనుభవిస్తూ పాత జ్ఞాపకాలను గుర్తుచేసుకుంటారు. (తఫ్ సీర్ ఇబ్నెకసీర్)

<u>29 – 49 వాక్యాల అనువాదం :-</u>

29 కనుక ఓ(ప్రవక్తా! నీవు హితోపదేశం చేస్తూ ఉండు. నీ (ప్రభువు దయవల్ల నీవు జ్యోతిష్కుడవూ కావు, పిచ్చివాడవూ కావు. 30 ''ఈయన కని, ఈయన వినాశకాలం కోసం మేము ఎదురు చూస్తున్నాము'' అని వారు అంటున్నారా? 31 సరే, ఎదురు చూడండి, నేను కూడా మీతో పాటు ఎదురుచూస్తాను, అని వారికి చెప్పు. 32 వారి బుద్ధులు వారిని ఇలాంటి మాటలే పలుకండి అని (పేరేపిస్తున్నాయా? లేక వారసలు దుర్మార్గంలో హద్దులు మీరిపోయారా?'' 33 ఈయన ఈఖురాన్‌ను స్వయంగా కల్పించాడని వారు అంటున్నారా? అసలు విషయం ఏమిటంటే, వారు విశ్వసించదలచుకోలేదు. 34 ఒకవేళ వారు తమ యీ మాటలో సత్యవంతులే అయితే, ఇలాంటి ఔన్నత్యంగల వాటినే రచించి తీసుకురావాలి. 35 వారు సృష్టికర్త లేకుండా తమంతట తామే జన్మించారా? లేక వారు తమకు తామే సృష్టికర్తలా? 36 లేక వారు భూమినీ, ఆకాశాలనూ సృష్టించారా? అసలు విషయం ఏమిటంటే, వారికసలు నమ్మకం లేదు. 37 నీ(ప్రభువు నిక్షేపాలు వారి అధీనంలో ఉన్నాయా? లేక వాటిపై వారి అధికారమే చలామణి అవుతుందా? 38 వారి దగ్గర నిచ్చెన ఏదైనా ఉందా, దానిపై ఎక్కి వారు పైలోకం మాటలు వినిరావటానికి? వారిలో ఎవడైనా విని ఉంటే, వాడు ఏదైనా స్పష్టమైన (ప్రమాణం తీసుకురావాలి. 39 అల్లాహ్‌కు కూతుళ్లా, మీకు కొడుకులా? 42 వారేదైనా పన్నాగం పన్నదలచారా? అవిశ్వాసుల పన్నాగం స్వయంగా వారికే బెడిసికొడుతుంది. 43 వారికి అల్లాహ్ తప్ప మరొక ఆరాధ్యుడు ఉన్నాడా? వారు చేసే షిర్క్ నుండి అల్లాహ్ పరిశుద్ధుడు. 44 వారు ఆకాశపు తునకలు సైతం రాలిపడటం చూసినా, ఇవి దట్టమైన మేఘాలు అని అంటారు. 45 కనుక ఓ(ప్రవక్తా! వారి మానాన వారిని వదలిపెట్టు, వారిని కొట్టి పడవేసే రోజు వచ్చేవరకు, అప్పుడు వారు దెబ్బలు తిని క్రిందపడిపోతారు. 46 ఆ రోజున వారి పన్నాగాలేవీ వారికి ఏమాత్రం పనికిరావు. వారిని ఆదుకోవటానికి కూడా ఎవడూ రాడు. 47 ఇంకా ఆ సమయం రావటానికి ముందు కూడా దుర్మార్గులకు ఒక శిక్ష ఉంది. కాని వారిలో చాలామందికి తెలియదు. 48 ఓ(ప్రవక్తా! నీ(ప్రభువు ఆదేశం వచ్చే వరకు సహనంపాటించు. నీవు మాదృష్టిలో ఉన్నావు. నీవు లేచినప్పుడు, నీ(ప్రభువుస్తో(త్రం చేయటంతోపాటు, ఆయన పవి(త్రనామాన్ని జపించు. 49 రా(త్రివేళ కూడా ఆయన పవి(త్రనామాన్ని జపించు, నక్షత్రాలు అస్తమించినప్పుడు.

فَذَكِّرْ فَمَآ اَنْتَ بِنِعْمَتِ
رَبِّكَ بِكَاهِنٍ وَّلَا مَجْنُوْنٍ ﴿٢٩﴾ اَمْ يَقُوْلُوْنَ شَاعِرٌ
نَّتَرَبَّصُ بِهٖ رَيْبَ الْمَنُوْنِ ﴿٣٠﴾ قُلْ تَرَبَّصُوْا فَاِنِّيْ
مَعَكُمْ مِّنَ الْمُتَرَبِّصِيْنَ ﴿٣١﴾ اَمْ تَاْمُرُهُمْ اَحْلَامُهُمْ
بِهٰذَآ اَمْ هُمْ قَوْمٌ طَاغُوْنَ ﴿٣٢﴾ اَمْ يَقُوْلُوْنَ تَقَوَّلَهٗ ۚ
بَلْ لَّا يُؤْمِنُوْنَ ﴿٣٣﴾ فَلْيَاْتُوْا بِحَدِيْثٍ مِّثْلِهٖٓ اِنْ كَانُوْا
صٰدِقِيْنَ ﴿٣٤﴾ اَمْ خُلِقُوْا مِنْ غَيْرِ شَيْءٍ اَمْ هُمُ الْخٰلِقُوْنَ ﴿٣٥﴾
اَمْ خَلَقُوا السَّمٰوٰتِ وَالْاَرْضَ ۚ بَلْ لَّا يُوْقِنُوْنَ ﴿٣٦﴾
اَمْ عِنْدَهُمْ خَزَآئِنُ رَبِّكَ اَمْ هُمُ الْمُصَيْطِرُوْنَ ﴿٣٧﴾
اَمْ لَهُمْ سُلَّمٌ يَّسْتَمِعُوْنَ فِيْهِ ۚ فَلْيَاْتِ مُسْتَمِعُهُمْ
بِسُلْطٰنٍ مُّبِيْنٍ ﴿٣٨﴾ اَمْ لَهُ الْبَنٰتُ وَلَكُمُ الْبَنُوْنَ ﴿٣٩﴾
اَمْ تَسْئَلُهُمْ اَجْرًا فَهُمْ مِّنْ مَّغْرَمٍ مُّثْقَلُوْنَ ﴿٤٠﴾ اَمْ
عِنْدَهُمُ الْغَيْبُ فَهُمْ يَكْتُبُوْنَ ﴿٤١﴾ اَمْ يُرِيْدُوْنَ
كَيْدًا ۚ فَالَّذِيْنَ كَفَرُوْا هُمُ الْمَكِيْدُوْنَ ﴿٤٢﴾ اَمْ لَهُمْ
اِلٰهٌ غَيْرُ اللّٰهِ ۚ سُبْحٰنَ اللّٰهِ عَمَّا يُشْرِكُوْنَ ﴿٤٣﴾ وَاِنْ
يَّرَوْا كِسْفًا مِّنَ السَّمَآءِ سَاقِطًا يَّقُوْلُوْا سَحَابٌ
مَّرْكُوْمٌ ﴿٤٤﴾ فَذَرْهُمْ حَتّٰى يُلٰقُوْا يَوْمَهُمُ الَّذِيْ فِيْهِ
يُصْعَقُوْنَ ﴿٤٥﴾ يَوْمَ لَا يُغْنِيْ عَنْهُمْ كَيْدُهُمْ شَيْئًا
وَّلَا هُمْ يُنْصَرُوْنَ ﴿٤٦﴾ وَاِنَّ لِلَّذِيْنَ ظَلَمُوْا عَذَابًا
دُوْنَ ذٰلِكَ وَلٰكِنَّ اَكْثَرَهُمْ لَا يَعْلَمُوْنَ ﴿٤٧﴾ وَاصْبِرْ
لِحُكْمِ رَبِّكَ فَاِنَّكَ بِاَعْيُنِنَا وَسَبِّحْ بِحَمْدِ رَبِّكَ حِيْنَ
تَقُوْمُ ﴿٤٨﴾ وَمِنَ الَّيْلِ فَسَبِّحْهُ وَاِدْبَارَ النُّجُوْمِ ﴿٤٩﴾

వాక్యాలసంబంధం :- వెనుకటి వాక్యాల్లో విశ్వసించిన వారికి, వారి సంతానంలోని విశ్వసించిన వారికి స్వర్గంలో ప్రవేశింపజేస్తానని పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో నిన్ను తిరస్కరించడానికి అవిశ్వాసులు సాకులు వెదుకుతున్నారని, వారిని పట్టించు కోకుండా నీ విధిని నువ్వునిర్వర్తించమని సన్మార్గంలోనికి రావలిసినవారు తప్పకుండా వస్తారని, మార్గభ్రష్టత్వాన్ని అంటి పెట్టుకొని ఉన్న వారిపై మా బాధ్యత తీరిపోతుందని ప్రవక్త (స) ను ఓ దార్చటంజరిగింది అంటే మొండిగా విర్రవీగే వారిని ఉభయలోకాల్లోనూ శిక్షించడం జరుగుతుంది. సహనం పాటించమని, ప్రభువు తీర్పువచ్చేవరకు వేచి ఉండవాని మీరు మారక్షణలో ఉన్నారని అందువల్ల నిర్భయంగా ఉండ మని సెలవియ్య బడింది.

## 29 - 49 వాక్యాల వ్యాఖ్యానం :-

29 - అవిశ్వాసులు ముహమ్మద్ (స) జ్యోతీష్కుడైనా అయి ఉంటాడని, పిచ్చివాడై నా అయి ఉంటాడని అందువల్లే తనవద్దకు అగోచరజ్ఞానం వస్తుందని వాదిస్తున్నాడని భావించేవారు. ఈ వాక్యాంలో వారిని ఖండించటం జరిగింది. అల్లాహ్ (త) ప్రవక్త (స) ను ఉద్దేశించి మీరు ఖుర్‌ఆన్ గ్రంధాన్ని పఠించి ప్రజలను అల్లాహ్ పైపు పిలుస్తున్నారు. ఇది నీపై నీ ప్రభువు యొక్క గొప్ప అనుగ్రహం. ఆయనే నీకు దైవదౌత్యాన్నీ, బుద్ధీ వివేకాలు, గొప్పనైతిక సద్గుణాలు ప్రసాదించాడు. వారనుకున్నట్లు మీరు జ్యోతిష్కులు కారు, పిచ్చివారు కారు మీరుదైవవాణిని బోధిస్తున్నారు. దానిలో హెచ్చుతతగ్గులు లేకుండా అందజేస్తున్నారు అని అన్నాడు. (త్రేసీరుర్రహ్మాన్)

30 - అవిశ్వాసులు ప్రవక్త (స) ను ఇతను ఒక కవి అని తన కవిత్వాన్నీ విని పిస్తూ గతిస్తారు అని అనే వారు దానికి సమాధానంగా మీరు నా చావుకు వేచిఉండండి. నేను కూడా మీ పట్ల అల్లాహ్ తీర్పు గురించి వేచి ఉంటానని. చెప్పమని ఆదేశించడం జరిగింది.

(త్రేసీరుర్రహ్మాన్)

33 - ఈ ఖుర్‌ఆన్ ను మీరు కల్పించుకున్నారని ఈ అమాయకులు భావిస్తున్నారు? వాస్తవమేమిటంటే వీరి హృదయాలలో విశ్వాసం లేదు. అవిశ్వాసం వల్ల ఇలాంటి ప్రగల్భాలు పలుకుతున్నారు.

34 - ఒకవేళ వీరు సత్యవంతులే అయితే దీనివంటి ఒక్క వాక్యాన్నీ తయారు చేసి తెమ్మనండి. ఒక వేళ భూలోకంలో ఉన్న మానవులు, జిన్నులు అందరూకలసినా ఖుర్‌ఆన్ లాంటి ఒక్క వాక్యాన్ని కూడా తేలేరు.

(ఇబ్నెకసీర్)

35 - అంటే వీరు సృష్టికర్తలేకుండా ఉనికిలోకి వచ్చారా? లేక తమ్ముతాము కనుగొన్నారా? వాస్తవం ఏమిటంటే వారి సృష్టికర్త అల్లాహ్. ఉనికిలో లేని వారిని అల్లాహ్ (త) ఉనికిలోనికి తెచ్చాడు. జాబిర్ బిన్ ముత్‌యిమ్ ఉల్లేఖన :- నేను ప్రవక్త (స) ను మగ్‌రిబ్ నమాజులో సూరె తూర్ పఠించడం చూసాను. ఈ వాక్యంపై చేరగానే నామనస్సు భయానికి గురి అయింది. వీరు యుదఖైదీల విషయం గురించి చర్చించే నిమిత్తం ప్రవక్త (స) వద్దకు వచ్చారు. అప్పటికి వీరు ఇస్లాం స్వీకరించలేదు ఈ సూరాలోని ఈ వాక్యం విని ఇస్లాం స్వీకరించాలనే అభిలాష అతనికి కలిగింది. (తఫ్‌సీర్‌ఇబ్నే కసీర్)

36 - అంటే భూమ్యా కాశాలను సృష్టించింది వారు కరు అలా జరిగి ఉంటే వీరు భాగస్వాములు కాగలరు. కాని అవిశ్వాసి వాస్తవానీ స్వీకరించరు అందువల్లే అల్లాహ్‌కు సంబంధించిన సాక్షా ధారాల వల్ల వారికి ఎటువంటి లాభం చేకూరదు. (త్రైసీరుర్రహ్మాన్)

37 - మక్కా అవిశ్వాసులు ప్రవక్త (స) దైవదౌత్యాన్నీ తిరస్కరించే వారు. అల్లాహ్ మక్కా, తాయిఫ్‌ల ప్రముఖులను వదలి ముహమ్మద్ (స) కు దైవదౌత్యం ప్రసాదించడం ఏమిటి? ఈ విషయాన్ని ఖండించటం జరిగింది అల్లాహ్

నిధులు వారి చేతిలో ఉన్నాయా? వారు కోరిన వారికి ఇవ్వడానికి ఇది అల్లాహ్ ఇష్టం తాను కోరిన వారిని ప్రవక్తగా నియమిస్తాడు వీరి లాభనష్టాలు కూడా వీరి అధీనంలో లేవు వీరు అల్లాహ్‌ను అధిగమించనూలేరు. వీరు అక్కరగలవారు, బలహీనులు. (తైసీరుర్రహ్మాన్)

38 – వారివద్ద ఏదైనా నిచ్చెన ఉందా? దానిపైకి ఎక్కి పరలోకాన్ని చూడడానికి. వీరు అంటున్న దానికి సాక్ష్యాధారాలు చూపలేరు సత్యాన్నీ అనుసరించనూలేరు. (తఫ్సీర్‌ఇబ్నేకసీర్)

40 – మీరు చేస్తున్న సందేశ ప్రచారానికి వారిని పారితోషికం అడుతున్నారా? దాన్ని గురించి వారు ఆలోచించడానికి. అంటే మీరు వారిని పారితోషికంకోరటం లేదు కదా? మరి ఎందుకు సందేశ స్వీకారం వారికి భారంగా కనబడుతుంది.? (తఫ్సీర్‌ఇబ్నెకసీర్)

44 – వారిధిక్కారం, విగ్రవీగడం ఎంత పెరిగి పోయిందంటే ఒక వేళ దైవశిక్షను చూచినావారు విశ్వసించలేనట్లుగా ఉంది. వారి పై ఆకాశం నుండి ఆకాశ శకలాలను పడవేసినా భయపడి విశ్వసించడానికి బదులు ఆపడుతున్నది మేఘమని, అదివర్షాన్నికురిపిస్తుందని భావిస్తారు. (తఫ్సీర్‌ఇబ్నెకసీర్)

47 – అల్లాహ్ (త) అవిశ్వాసులను, సాటి కల్పించే వారిని ప్రళయానికి ముందు ప్రపంచంలో కూడా శిక్షకు గురిచేస్తాడు అంటే అది సమాధి శిక్ష లేదా కరవుకాటకాలు, ప్రమాదాలు, నష్టాలు, రోగాలు, చావులు మొదలైనవి కావచ్చు. ఇలాంటివాటి వల్ల ఇవి హెచ్చరికలని, ఇది అల్లాహ్ సాంప్రదాయం అని తమ్ముతాము సరిదిద్దు కోవాలని ఏమాత్రం గ్రహించరు పైగా వాటినీ అంటి పెట్టుకొని ఉంటారు. (తైసీరుర్రహ్మాన్)

48 – అవిశ్వాసుల పట్ల శ్రద్ధ చూపవద్దని, మీకు ఇవ్వబడిన బాధ్యతను నిర్వర్తిస్తూ ఉండమని సహనంపాటి స్థానిలకడగా ఉండమని, ఎటువంటి భయానికి లోను కాకూడదని, మీరు అల్లాహ్ రక్షణలో ఉన్నారని, రాత్రి వేళల్లో అల్లాహ్‌ను స్తుతించ మని ప్రవక్త ముహమ్మద్ (స)ను ఆదేశించడం జరిగింది.

ఉబాదహ్ బిన్ సామిత్ ఇలా ఉల్లేఖిస్తున్నారు. ప్రవక్త (స) ఇలా ప్రవచించారు. ''రాత్రి నిద్ర నుండి లేచి ''లాయిలాహ ఇల్లల్లాహు వహ్‌దహు లాషరీక లహు లహుల్ ముల్కు వలహుల్ హమ్‌దువహువ అలాకుల్లి షమ్‌యిన్ ఖదీర్, ''ఆతరువాత సుబ్‌హానల్లాహ్, వల్‌హమ్ దులిల్లాహ్, వలాయిలాహఇల్లల్లాహ్ వల్లాహు అక్బర్ వలాహౌల వలా ఖువ్వత ఇల్లా బిల్లాహ్ అని పలికి అల్లాహ్‌ను కోరితే అల్లాహ్ తప్పకుండా అతని కోరికలను స్వీకరిస్తాడు ఇంకా ఒక వేళ దాని తరువాత వుజూచేసి నమాజ్ చదివితే అతని నమాజ్ స్వీకరించ బడుతుంది. (బుఖారీ, అహ్మద్,) కొందరు దీన్ని తహజ్జుద్‌గా, మరి కొందరు అయిదు పుటల నమాజుగా అభిప్రాయ పడుతున్నారు. (తైసీరుర్రహ్మాన్)

## సూరహ్ నజ్మ్ పరిచయం

సూరహ్ నజ్మ్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 63 వాక్యాలు, 3 రుకూ ఉన్నాయి. ఈ సూరహ్‌లో కూడా ప్రధానాంశం శిక్షా ప్రతి ఫలాలే. ఇందులో అధర్మసిఫారసును ఖండించటం జరిగింది. ఎందుకంటే ఇది **అవిశ్వాసుల్లో వ్యాపించి ఉండేది. అందువల్లే ఖుర్‌ఆన్ ప్రతి చోట ప్రళయాన్నీ, ఏకత్వాన్నీ బోధిస్తుంది.** విగ్రహాలు తమకోసం సిఫారను చేస్తాయని ఎలా భావిస్తున్నారు వారి ఉనికే లేదు. విగ్రహాలన్నీ వీరు కల్పించుకున్నవి.

### 1 – 32 వాక్యాల అనువాదం:–

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1 అప్పుడే అస్తమించిన నక్షత్రం సాక్షిగా! 2 మీ సహచరుడు మార్గం తప్పలేదు, వక్రమార్గాన్ని అనుసరించ లేదు.

بِسْمِ اللهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ

وَالنَّجْمِ إِذَا هَوٰى ۝ مَا ضَلَّ صَاحِبُكُمْ وَمَا غَوٰى ۝

3 అతను తన మనోవాంచలను అనుసరించి కూడా చెప్పటం
లేదు. 4 ఇది ఒక దైవవాణి, అతనిపై అవతరింప
జేయబడుతుంది. 5 గొప్ప వంతుడు అతనికి
నేర్పుతున్నాడు. 6 ఆయన గొప్ప వివేకవంతుడు. అతను
దిగ్మండలం ఎకువ భాగంపై ఉన్నప్పుడు. 7 ఆయన
అతనిముందుకు వచ్చి నిలబడ్డాడు, 8 తరువాత మరింత
దగ్గరకు వచ్చి పైన ఆగిపోయాడ. 9 ఈ విధంగా ఆయన
రెండు ధనుస్సుల అంత లేదా అంతకంటే కొంచెం తక్కువ
దూరంలో ఆగిపోయాడు. 10 అప్పుడు ఆయన అల్లాహ్
భక్తునికి, చేరవేయ వలసి ఉన్న వహీని చేరవేశాడు. 11 కళ్లు
చూచిన దానిలో హృదయం అసత్యాన్ని కలపలేదు. 12
అయితే మీరు, అతను కళ్లారా చూస్తూ ఉన్నదానిని గురించి
అతనితో వివాదానికి దిగుతారా? 13 తరువాత మరొకసారి
అతను ''సిద్రతుల్‌మున్ తహా'' వద్ద 14 ఆయనను
దిగుతూ ఉండగా చూశాడు. 15 అక్కడికి దగ్గరలోనే
''జన్నతుల్‌మావా'' ఉంది. 16 ఆ సమయంలో
''సిద్రహ్'' అలుముకొనేది అలుము కుంటూ ఉన్నది. 17
చూపులు తప్పిపోనూలేదు, హద్దును దాటిపోనూలేదు. 18
అతను తన ప్రభువు యొక్క గొప్ప గొప్ప సూచనలను
చూశాడు. 19 ఇప్పుడు చెప్పండి; ఈ లాత్, ఈ ఉజ్జా,
20 మూడోది ఒకదేవత అయిన మనాత్‌ల వాస్తవికతను
గురించి మీరు కాస్తయినా ఆలోచించారా? 21 ఏమిటి,
మీ కోసం కుమారుల్ను, దేవుని కోసం కుమార్తెవా? 22
ఇది చాలా ఘోరమైన విభజన! 23 అసలు ఇవి ఏమీకావు.
మీరూ, మీ తాత ముత్తాతలూ పెట్టుకున్న కొన్ని పేర్లు
మాత్రమే. అల్లాహ్ వాటికై ఏ ప్రమాణాన్నీ పంపలేదు.
యదార్ధమేమిటంటే, వారు కేవలం ఊహలనూ,
అనుమానాలనూ అనుసరిస్తున్నారు, మనోవాంచలకు
దాసులై పోయారు. వాస్తవానికి వారి ప్రభువు తరపునుండి
వారి వద్దకు సన్మార్గం వచ్చేసింది. 24 మానవుడు
కోరిందల్లా అతనికి సత్యం అవుతుందా? 25 ప్రపంచానికీ,
పరలోకానికీ యజమాని అల్లాహ్ మాత్రమే. 26
ఆకాశాలలో ఎంతో మంది దైవదూతలుఉన్నారు. కాని
వారి సిఫారసు ఏమాత్రం ఉపయోగపడదు, అల్లాహ్ తాను
ఎవరిని గురించైతే ఏదైనా విన్నపం వినదలుకుంటాడో,
ఎవరంటే ఆయనకు ఇష్టమో, అటువంటి వ్యక్తి విషయంలో
దానికి అనుమతి ఇస్తేనేతప్ప. 27 కాని పరలోకాన్ని
విశ్వసించని వారు దైవదూతలను దేవతల పేర్లతో
పిలుస్తున్నారు. 28 వాస్తవానికి ఈ విషయంలో వారి వద్ద

وَمَا يَنطِقُ عَنِ الْهَوَىٰ ۝ إِنْ هُوَ إِلَّا وَحْيٌ يُوحَىٰ ۝
عَلَّمَهُ شَدِيدُ الْقُوَىٰ ۝ ذُو مِرَّةٍ فَاسْتَوَىٰ ۝ وَهُوَ
بِالْأُفُقِ الْأَعْلَىٰ ۝ ثُمَّ دَنَا فَتَدَلَّىٰ ۝ فَكَانَ قَابَ
قَوْسَيْنِ أَوْ أَدْنَىٰ ۝ فَأَوْحَىٰ إِلَىٰ عَبْدِهِ مَا أَوْحَىٰ ۝ مَا
كَذَبَ الْفُؤَادُ مَا رَأَىٰ ۝ أَفَتُمَارُونَهُ عَلَىٰ مَا يَرَىٰ ۝
وَلَقَدْ رَآهُ نَزْلَةً أُخْرَىٰ ۝ عِندَ سِدْرَةِ الْمُنتَهَىٰ ۝
عِندَهَا جَنَّةُ الْمَأْوَىٰ ۝ إِذْ يَغْشَى السِّدْرَةَ مَا يَغْشَىٰ ۝
مَا زَاغَ الْبَصَرُ وَمَا طَغَىٰ ۝ لَقَدْ رَأَىٰ مِنْ آيَاتِ رَبِّهِ
الْكُبْرَىٰ ۝ أَفَرَأَيْتُمُ اللَّاتَ وَالْعُزَّىٰ ۝ وَمَنَاةَ الثَّالِثَةَ
الْأُخْرَىٰ ۝ أَلَكُمُ الذَّكَرُ وَلَهُ الْأُنثَىٰ ۝ تِلْكَ إِذًا قِسْمَةٌ
ضِيزَىٰ ۝ إِنْ هِيَ إِلَّا أَسْمَاءٌ سَمَّيْتُمُوهَا أَنتُمْ وَ
آبَاؤُكُم مَّا أَنزَلَ اللَّهُ بِهَا مِن سُلْطَانٍ ۚ إِن يَتَّبِعُونَ
إِلَّا الظَّنَّ وَمَا تَهْوَى الْأَنفُسُ ۖ وَلَقَدْ جَاءَهُم مِّن
رَّبِّهِمُ الْهُدَىٰ ۝ أَمْ لِلْإِنسَانِ مَا تَمَنَّىٰ ۝ فَلِلَّهِ
الْآخِرَةُ وَالْأُولَىٰ ۝ وَكَم مِّن مَّلَكٍ فِي السَّمَاوَاتِ لَا
تُغْنِي شَفَاعَتُهُمْ شَيْئًا إِلَّا مِن بَعْدِ أَن يَأْذَنَ اللَّهُ
لِمَن يَشَاءُ وَيَرْضَىٰ ۝ إِنَّ الَّذِينَ لَا يُؤْمِنُونَ بِالْآخِرَةِ
لَيُسَمُّونَ الْمَلَائِكَةَ تَسْمِيَةَ الْأُنثَىٰ ۝ وَمَا لَهُم بِهِ
مِنْ عِلْمٍ ۖ إِن يَتَّبِعُونَ إِلَّا الظَّنَّ ۖ وَإِنَّ الظَّنَّ لَا
يُغْنِي مِنَ الْحَقِّ شَيْئًا ۝ فَأَعْرِضْ عَن مَّن تَوَلَّىٰ ۝

عَنْ ذِكْرِنَا وَلَمْ يُرِدْ إِلَّا الْحَيٰوةَ الدُّنْيَا ۝ ذٰلِكَ
مَبْلَغُهُمْ مِّنَ الْعِلْمِ ۚ إِنَّ رَبَّكَ هُوَ أَعْلَمُ بِمَنْ ضَلَّ
عَنْ سَبِيلِهِ وَهُوَ أَعْلَمُ بِمَنِ اهْتَدٰى ۝ وَلِلّٰهِ مَا
فِي السَّمٰوٰتِ وَمَا فِي الْأَرْضِ لِيَجْزِيَ الَّذِينَ
أَسَاءُوا بِمَا عَمِلُوا وَيَجْزِيَ الَّذِينَ أَحْسَنُوا بِالْحُسْنٰى ۝
الَّذِينَ يَجْتَنِبُونَ كَبٰٓئِرَ الْإِثْمِ وَالْفَوَاحِشَ إِلَّا اللَّمَمَ
إِنَّ رَبَّكَ وَاسِعُ الْمَغْفِرَةِ ۚ هُوَ أَعْلَمُ بِكُمْ إِذْ أَنْشَأَكُمْ
مِّنَ الْأَرْضِ وَإِذْ أَنْتُمْ أَجِنَّةٌ فِي بُطُونِ أُمَّهٰتِكُمْ
فَلَا تُزَكُّوا أَنْفُسَكُمْ ۖ هُوَ أَعْلَمُ بِمَنِ اتَّقٰى ۝ أَفَرَأَيْتَ

ఎటువంటి జ్ఞానమూలేదు. వారు కేవలం అనుమానాలను అనుసరిస్తున్నారు. సత్యం స్థానంలో అనుమానం ఏమాత్రం ఉపయోగపడదు కదా! 29 కనుక ఓ ప్రవక్తా! మా ప్రస్తావన నుండి ముఖం త్రిప్పుకుని, భౌతిక జీవితం తప్ప మరొక ఆలోచన లేని వ్యక్తిని అతని మానాన అతనిని వదలిపెట్టు 30 వారికున్న జ్ఞానం ఇంతే. ఆయన మార్గం నుండి ఎవడు తప్పిపోయాడు, ఎవరు ఋజుమార్గంలో ఉన్నాడు అనే విషయాన్ని నీ ప్రభువే బాగా ఎరుగును. 31 భూమ్యాకాశాలలోని ప్రతివస్తువుకూ యజమాని అల్లాహ్‌యే - చెడు చేసేవారికి అల్లాహ్ వారి కర్మలకు ప్రతిఫలం ఇచ్చేందుకు, సదాచరణ వైఖరి అవలంబించిన వారికి మంచి ప్రతిఫలం ప్రసాదించేందుకు. 32 వారు పెద్ద పెద్ద పాపాలకు, స్పష్టమైన అసభ్య చేష్టలకు దూరంగా ఉంటారు, కొన్ని పొరపాట్లు తప్ప. నిస్సంశయంగా నీప్రభువు క్షమాగుణం అత్యంత విశాలమైనది. ఆయన మిమ్మల్ని భూమినుండి సృష్టించినప్పటి నుండి, మీరు మీ మాతృ గర్భాలలో ఇంకా పిండాలుగానే ఉన్నప్పటి నుండి ఎరుగును. కనుక మీ పవిత్రతను గురించి గొప్పలు చెప్పుకోకండి. నిజమైన భయభక్తులు గల వాడెవడో ఆయనకే బాగా తెలును.

<u>వాక్యాల సంబంధం :-</u> ఖుర్‌ఆన్ మీకు బోధిస్తున్నవి మీజ్యోతిష్కుల కబుర్ల వంటివి కావని ఇవి అల్లాహ్ (త) తన సన్నిహిత దైవదూత ద్వారా తన ప్రియ ప్రవక్త పై అవతరించిన దైవవాణి,అని వీటిలో ఎలాంటి వక్రత్వంగానీ, భ్రష్టత్వంగానీ ఉండే అనుమానమే లేదని పైగా దీని ప్రతిపదంవాస్తవంగా పరిగణించబడుతుందని పేర్కొనడం జరిగింది.

## <u>1 - 32 వాక్యాల వ్యాఖ్యానం :-</u>

1 - 18 - వాక్యం వరకు ప్రవక్త (స) యొక్క దైవదౌత్యాన్ని ధృవీకరిస్తూ, సమర్ధించడం జరిగింది దీన్ని నక్షత్రాలపై ప్రమానించేసి మరీ ప్రారంభించడం జరిగింది. అంటే భూమిపై కూడా వెలుగు లేకపోతే భూమంతా అంధకారంగా తమారవుతుంది. అని బోధించబడింది. దైవదౌత్యానికి ముందు జాతి వారందరూ అతన్ని సత్యసంధునిగా గురించేవారు. కాని నలభై సంవత్సరాల తర్వాత అతనికి దైవదౌత్యం ప్రసాదించబడిన తర్వాత దైవవాణి అవతరిస్తుందని అంటే దాన్ని ఎగతాళిగా కొట్టి సారేసేవారు తిరస్కరించేవారు ఖుర్‌ఆన్ దైవగ్రంథం కాదని ధిక్కరించారు.

3, 4 - అంటే ప్రవక్త (స) దైవవాణి ప్రకారమే బోధించేవారు, ఆదేశించేవారు. తనకు ఆదేశించ బడిన దాన్నే ప్రచారంచేసే వారు. ''కేవలం ఒక వ్యక్తి సిఫారసువల్ల ఒక వర్గం లేదా రెండు వర్గాల ప్రజలు స్వర్గంలో ప్రవేశిస్తారని '' ప్రవక్త (స) ప్రవచించారు. ఇబ్నె ఉమర్ ఇలా అంటున్నారు. ''నేను కస్తంచేసుకోగోరే, హదీసులను వ్రాసుకునే వాడిని అందువల్ల ప్రవక్త (స) నుండి ఈ హదీసులను వ్రాసుకునే వాడిని'' ఒక ఖురైష్‌నన్ను వారించాడు నేను మానివేసాను. ఆ తరువాత నేను ప్రవక్తను అడిగాను దానికి ప్రవక్త (స) అన్నారు'' ఎవరిచేతిలో నాప్రాణం ఉందో ఆయన సాక్షి నానోటి నుండి సత్యమే వెలువడుతుంది. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

8 – ''జిబ్రయీల్ (అ) అల్లాహ్ సందేశాన్ని అందజేసేందుకు ప్రవక్త (స) వద్దకు చేరుకున్నారు. అతనికి ప్రవక్త (స)కు మధ్య కేవలం రెండు గజాల దూరమే మిగిలింది.'' ఆయిషహ్ (ర), ఇబ్నేమస్ ఊద్, అబూజర్, అబూహురైరహ్‌ల వ్యాఖ్యానం ఇది. అయితే ఇమామ్ బుఖారీ అబ్దుల్లాహ్ బిన్ మస్ ఊద్ (ర) ద్వారా ''ప్రవక్త (స) జిబ్రయీల్ (అ)కు 600 రెక్కలు ఉండటం చూచారని'' ఉల్లేఖించారు. (తైసీరుర్రహ్మాన్)

10 – జిబ్రయీల్ (అ) ప్రవక్త (స)కు అతి దగ్గరకు చేరుకొని దైవవాణిని అందజేసారు. మరో అభిప్రాయం ప్రకారం అల్లాహ్ (త) జిబ్రయీల్ కు దైవవాణిని అందించారు. మరో అభిప్రాయం ప్రకారం అల్లాహ్ (త) తన దైవదూత ద్వారా తన ప్రవక్తకు దైవవాణి అందజేసాడు.

11,12 – మేరాజ్ రాత్రిలో ఆయన చూసిన దంతా వాస్తవమే అంటే సత్యాన్ని స్వీకరించి సత్యాన్నే అందజేసారు. ఇబ్నె అబ్బాస్ ప్రకారం ప్రవక్త (స) త హృదయం ద్వారా అల్లాహ్‌ను రెండ సార్లు చూసారు. (ముస్లిమ్), అబూజర్ (ర) ఉల్లేఖన ప్రకారం ''ఆయన సర్వము వెలుగే మరి నేనెలా చూడగలను అని ప్రవక్త (స) అన్నారు. (ముస్లిమ్) అంటే అగోచరజ్ఞానం అల్లాహ్ వద్దనే ఉంది. (లుఖ్మాన్ 34/31). ప్రవక్త (స) జిబ్రయీల్‌ను వాస్తవరూపంలో రెండు సార్లు చూచారు. (ఇబ్నేకసీర్)

16 – ఆరేగి పళ్ళు వృక్షంపై దైవదూతలు వ్యాపించి ఉన్నారని హదీసులలో ప్రస్తావించబడింది. ప్రభువుయొక్క వెలుగు తళ తళ మెరుస్తూ ఉండేది. అనేకరంగులు వ్యాపించి ఉన్నాయి అవి ఏమిటో నాకు తెలియదు.

ఇబ్నే మస్ ఊద్ ప్రకారం ప్రవక్త (స)కు స్వర్గ నరకాలు చూపించ బడ్డాయి. ఆయిన సిద్‌ర తుల్ మున్‌తహా వరకు వెళ్ళడం జరిగింది. అది ఏడన ఆకాశం పై ఉంది. పైకి వెళ్ళే ఆచరణలు ఇక్కడ స్వీకరించ బడతాయి. ప్రవక్త (స)కు ఇక్కడ అయిదు పూటల నమాజులు, సూరహ్ బఖరహ్ చివరి రెండు వాక్యాలు, విశ్వాసియొక్క మహాపాపాలకు క్షమాపణ బహూకరించబడ్డాయి. (అల్‌ఫజ్‌లుల్ కబీర్)

17 – అంటే అతని చూపు తప్పలేదు. ఆదేశించబడిన వాటినే విన్నారు చూచారు. (ఇబ్నె అబ్బాస్). ప్రసాదించ బడిన అనుగ్రహాలను పొంది కృతజ్ఞతలు తెలుపుకున్నారు. ప్రవక్త (స) జన్నతుల్ మావా మరియు దానిపై ఉన్నవాటిని చూచారు. (తఫ్‌సీర్‌ఇబ్నెకసీర్)

18 – ప్రవక్త (స) ఆరోజు రాత్రి తన ప్రభువు యొక్క గొప్ప గొప్ప నిదర్శనాలను చూచారు. మరికొందరు సిద్ రతుల్ మున్ తహాకు వెళ్ళినపుడు, వచ్చినపుడు వింతయిన నిదర్శనాలను చూచారని పేర్కొన్నారు. (తైసీరుర్రహ్మాన్)

19 – ఈ వాక్యంలో అల్లాహ్‌ను కాదని విగ్రహాలను ఆరాధించే అవి శ్వాసులను ఖండించటం జరిగింది. ఇబ్రాహీమ్ (అ) కేవలం అల్లాహ్ ప్రార్థన కొరకు కాబతుల్లాహ్‌ను నిర్మించారు. వీరు షైతాన్‌ను అనుసరిస్తున్నారు. విగ్రహాలకు గుళ్ళుకడుతున్నారు. ఈ విధంగా విగ్రహారాధనను వ్యాపింపజేస్తున్నారు.

**లాత్ విగ్రహం వాస్తవం :–** చెక్కబడిన ఒక తెల్లరాయి. ఈ విగ్రహం తాయిఫ్‌లో ఆరాధించబడేది దీనిపై తెరనుకప్పేవారు. దీని సేవకులుదీన్ని పరిశుభ్రంగా ఉంచే వారు లాత్ అనే ఈ వ్యక్తి హజ్ కాలంలో ప్రజలకు నీళ్ళు త్రాపించేవాడు. ఇతని మరణానంతరం ప్రజలు ఇతని సమాధివద్ద పూజారులుగా కూర్చునే వారు రానురాను అతన్ని ఆరాధించ సాగారు.

**ఉజ్జా :–** మక్కా మరియు తాయిఫ్‌ల మధ్య నఖ్‌ల అనే ప్రదేశంలో చెట్టు ఉండేది. దాని పైగోపురం కట్టబడింది దాన్ని వస్త్రాన్ని కప్పేవారు ఖురైషులుకూడా దాన్ని పవిత్రంగా భావించేవారు.

మనాత్ :- ఇది ఒక విగ్రహంపేరు. ఇది మక్కా మదీనాల మధ్య హదీద్లో ఉండేది అజ్ఞాన కాలంలో ఔస్, ఖజ్రజ్ దీన్ని గౌరవదృష్టితో చూచే వారు. ఇంకా ఇక్కడి నుండే హజ్ కొరకు ఇహ్రామ్ ధరించే వారు. ఇది వీరి మీఖాత్గా ఉండేది. అయితే కాబాగృహం వీటన్నిటికంటే ప్రవిత్రమైనదిగా భావించ బడేది. ఎందుకంటే దీన్ని ఇబ్రాహీమ్ (అ) నిర్మించారని అరబ్బులకు తెలిసి ఉండేది. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

23 - మీరు ఆరాధిస్తున్న ఈ ఆరాధ్యులలో ఆరాధనకు తగిన ఏగుణము లేదు. ఇవన్నీ మీరు కల్పించుకున్న పేర్లే వీటిలో ఎలాంటి వాస్తవం లేదు. ఇంకావీటికి ఎటువంటి ఆధారాలూలేవు. మీరు కేవలం మనో కాంక్షలను, అనుమానాలను అనుసరిస్తున్నారు. మీ ప్రభువు వద్ద నుండి స్పష్టమైన గ్రంధం వచ్చేసింది అందులో ఆయనే ఆరాధించాలని, ఆయనే ఆరాధనకు అర్హుడని ఆయన భూమ్యాకాశాలకూ, వాటి మధ్య ఉన్న వాటికీ యజమాని (తైసీరుర్రహ్మాన్)

24 - అంటే మీకు మీపై ఎటువంటి కట్టు బాట్లు విధించని ఆరాధ్యులు కావాలి. మీరు ఎవరిని కోరితే వారిని ఆరాధ్యాలుగా ఎంచుకుంటున్నారు. ఇంకా మీరు ఈ ఆరాధ్యులు మీ కోరకు సిఫారసు చేస్తారని భావిస్తున్నారు. వాస్తవం ఏమిటంటే ఉభయలో కాల అధికారాలూ అల్లాహ్ అధీనంలోనే ఉన్నాయి. (తైసీరుల్ ఖుర్ఆన్)

29 - మానుండి ఏమరుపాటుకుగురై ప్రాపంచిక వ్యామోహాలలో మునిగి ఉన్న అవిశ్వాసులకు దూరంగా ఉండమని అల్లాహ్ (త) తన ప్రవక్త (స)ను ఆదేశించడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

31 - ఈవాక్యంలో పరలో కాన్ని గురించి, దాని ప్రాముఖ్యతను గురించి, దాని వివేకాన్ని గురించి స్పష్టంగా తెలుపబడింది. ప్రపంచంలో ప్రజల కర్మల ఫలితాలు వెంటనే తెలియవు సన్మార్గానీ అవలంభించడానికి. ఈ ప్రపంచం కేవలం కర్మభూమి దీని ఫలితం పరలోకంలో లభిస్తుంది ఇక్కడ మంచివారు చెడ్డవారు అందరూకలసి ఉంటారు అక్కడ అందరూ వేరువేరుగా ఉంటారు.

32 - మంచి వారు విధులను నిర్వర్తిస్తారు. నిషిద్ధాలకూ దూరంగా ఉంటారు. ఉదా:- వ్యభిచారం, మత్తుపానీయాలు, వడ్డీ, హత్యలు ఇంకా ఎన్నో మహాపాపాలు ఉన్నాయి. అయితే వీరి వల్ల చిన్న చిన్న పొరపాట్లు అయిపోతాయి. అంటే చిన్న చిన్న పాపాలు, అబూహురైరహ్ ప్రకారం సైగలు చేయుట, ముద్దు పెట్టుట, చూచుట మొదలైనవి ఇబ్నే అబ్బాస్ ప్రకారం అల్లాహ్ (త) చిన్న చిన్న పాపాలను క్షమించి వేస్తాడు. ఎందుకంటే అల్లాహ్ కారుణ్యం చాలా విశాలమైనది. (తైసీరు ర్రహ్మాన్)

## 33 - 62 వాక్యాల అనువాదం :-

33 ఓ ప్రవక్తా! దైవమార్గం నుండి ముఖం త్రిప్పుకుని 34 కొంచెం మాత్రమే ఇచ్చి ఆగిపోయిన వ్యక్తిని కూడ నీవు చూశావా? 35 అతని వద్ద అతీంద్రియ జ్ఞానమేదైనా ఉందా అతడు యధార్థాన్ని చూసేందుకు? 36 మూసా ప్రవక్త గ్రంధాలలోనూ, తన వాగ్దానాన్ని నెరవేర్చి తన నిజాయితీని నిరూపించుకున్న 37 ఇబ్రాహీమ్ ప్రవక్త గ్రంధాలలోనూ వివరించబడిన విషయాల సమాచారమైది అతనికి అందలేదా? 38 ఆ విషయాలు ఏమిటంటే; బరువు మోసేవాడెవడూ ఇతరుల బరువును మోయడు. 39 దేనికై మానవుడు కృషి చేస్తాడో, అది తప్ప అతనికి మరొకటేదీ

الَّذِيْ تَوَلّٰى ۝ وَاَعْطٰى قَلِيْلًا وَّاَكْدٰى ۝ اَعِنْدَهٗ
عِلْمُ الْغَيْبِ فَهُوَ يَرٰى ۝ اَمْ لَمْ يُنَبَّاْ بِمَا فِيْ صُحُفِ
مُوْسٰى ۝ وَاِبْرٰهِيْمَ الَّذِيْ وَفّٰٓى ۝ اَلَّا تَزِرُ وَازِرَةٌ
وِّزْرَ اُخْرٰى ۝ وَاَنْ لَّيْسَ لِلْاِنْسَانِ اِلَّا مَا سَعٰى ۝

وَاَنَّ سَعْيَهٗ سَوْفَ يُرٰى ﴿40﴾ ثُمَّ يُجْزٰىهُ الْجَزَآءَ الْاَوْفٰى ﴿41﴾
وَاَنَّ اِلٰى رَبِّكَ الْمُنْتَهٰى ﴿42﴾ وَاَنَّهٗ هُوَ اَضْحَكَ وَاَبْكٰى ﴿43﴾
وَاَنَّهٗ هُوَ اَمَاتَ وَاَحْيَا ﴿44﴾ وَاَنَّهٗ خَلَقَ الزَّوْجَيْنِ
الذَّكَرَ وَالْاُنْثٰى ﴿45﴾ مِنْ نُّطْفَةٍ اِذَا تُمْنٰى ﴿46﴾ وَاَنَّ عَلَيْهِ
النَّشْاَةَ الْاُخْرٰى ﴿47﴾ وَاَنَّهٗ هُوَ اَغْنٰى وَاَقْنٰى ﴿48﴾ وَاَنَّهٗ
هُوَ رَبُّ الشِّعْرٰى ﴿49﴾ وَاَنَّهٗ اَهْلَكَ عَادَا الْاُوْلٰى ﴿50﴾
وَثَمُوْدَاْ فَمَآ اَبْقٰى ﴿51﴾ وَقَوْمَ نُوْحٍ مِّنْ قَبْلُ اِنَّهُمْ
كَانُوْا هُمْ اَظْلَمَ وَاَطْغٰى ﴿52﴾ وَالْمُؤْتَفِكَةَ اَهْوٰى ﴿53﴾
فَغَشّٰىهَا مَا غَشّٰى ﴿54﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكَ تَتَمَارٰى ﴿55﴾
هٰذَا نَذِيْرٌ مِّنَ النُّذُرِ الْاُوْلٰى ﴿56﴾ اَزِفَتِ الْاٰزِفَةُ ﴿57﴾
لَيْسَ لَهَا مِنْ دُوْنِ اللّٰهِ كَاشِفَةٌ ﴿58﴾ اَفَمِنْ هٰذَا
الْحَدِيْثِ تَعْجَبُوْنَ ﴿59﴾ وَتَضْحَكُوْنَ وَلَا تَبْكُوْنَ ﴿60﴾ وَ
اَنْتُمْ سٰمِدُوْنَ ﴿61﴾ فَاسْجُدُوْا لِلّٰهِ وَاعْبُدُوْا ﴿62﴾

లభించదు. 40 త్వరలోనే అతని కృషిని చూపించడం జరుగుతుంది, 41 దాని ప్రతిఫలం పూర్తిగా అతనికి ఇవ్వబడుతుంది. 42 చివరకు నీ ప్రభువు వద్దకే చేరవలసి ఉంది. 43 ఆయనే నవ్విస్తున్నాడు, ఏడిపిస్తున్నాడు. 44 ఆయనే మరణాన్ని, జీవితాన్ని ప్రసాదించాడు. 45 విడిచే ఒక బిందువు ద్వారా 46 జంటను ఆయనే సృష్టించాడు. 47 పరలోక జీవితాన్ని ప్రసాదించటం కూడా ఆయన బాధ్యతే. 48 సంపన్నునిగా చేసింది ఆయనే, ఆస్తిపాస్తులను ప్రసాదించిందీ ఆయనే. 49 ఆయనే సిరియస్ నక్షత్రానికి కూడ ప్రభువు; 50 ఆయనే ప్రాచీన ఆద్ జాద్ జాతిని నాశనం చేశాడు; 51 సమూద్ జాతిని ఒక్కడూ మిగలకుండా పూర్తిగా తుడిచిపెట్టాడు; 52 వారికి పూర్వం నూహ్ జాతిని నాశనం చేశాడు;ఎందుకంటే వారు స్వతహాగా పరమ దుర్మార్గులు, పరమవిద్రోహులు, 53 తలక్రిందులుగా పడిపోయిన జనపదాలను ఎత్తి విసిరిపారేశాడు. 54 తరువాత వాటిపై దానిని ఆవరింపజేశాడు, (నీకు తెలిసే ఉంది) దేనిని ఆవరింపజేశాడో. 55 కనుక ఓ మానవుడా! నీ ప్రభువు యొుక్క ఏయే అను గ్రహాలను గురించి నీవు అనుమానిస్తావు? 56 ఇదివరకు వచ్చిన హెచ్చరికలలోని ఒక హెచ్చరిక ఇది. 57 రానున్న గడియ సమీపంలోనే ఉన్నది. 58 అల్లాహ్ తప్ప ఇతరులెవ్వరూ దానిని తొలగించలేరు. 59 మీరు ఆశ్చర్య పడే విషయాలు ఇవేనా? 60 మీరు నవ్వుతున్నారా, ఏడుపురావటం లేదా మీకు? 61 పాటలతో, ఆటలతో వాటిని నిర్లక్ష్యం చేస్తున్నారా? 62 అల్లాహ్ ముందు మోకరిల్లండి, ఆయనకు దాస్యం చేయండి.

<u>వాక్యాల సంబంధం :-</u> కొందరు అల్లాహ్ మార్గంలో ఎలాంటి కృషిచేయకపోయినా ఎటువంటి త్యాగంచేయక పోయినా, మేము గొప్ప ప్రవక్తల సంతతిలోని వారమని, మేము స్వర్గంలో తప్పకుండా ప్రవేశిస్తామని డాబులు పలుకుతారు. ఇటువంటి వారికి వారి బోధనల గొప్ప గొప్పత్యాగాల పట్ల ప్రోత్సహించడం జరిగింది. వారికి గొప్ప గొప్ప స్థానాలు కుటుంబం, వంశం, వర్గం ఆధారంగా లభించలేదని, గొప్ప గొప్పత్యాగాల వల్లే వారికి ఈస్థానాలు లభించాయని గుర్తు చేయబడింది. అల్లాహ్ వద్ద కర్మలను తూయటం జరుగుతుంది. కర్మ ఒకరు చేస్తే ప్రతి ఫలం, శిక్ష ఇంకొకరికి ఇవ్వడం జరుగదు.

<u>33 - 62 వాక్యాల వ్యాఖ్యానం :-</u>

34 - ఉల్లేఖనలవల్ల ఈ రెండు వాక్యాలు వలీద్ బిన్ ముగీర గురించి అవతరించ బడ్డాయని తెలుస్తుంది ఇతడు ఖురైష్ ప్రముఖుల నాయకుడు. ఇతడు చాలా తెలివిగలవాడు. ఇతడు దైవసందేశ ప్రచారం పట్ల చాలా ప్రభావితుడయ్యాడు. విశ్వసించేందుకు సిద్ధంకూడా అయ్యాడు. కాని అతని ఒక స్నేహితుడు నేను కోరినంత

ధనం ఇస్తే పరలోకంలో నీకు పదేశిక్ష నేను భరిస్తాను అని అన్నాడు ఈ విధంగా అతడి వలలో చిక్కుకున్నాడు. తొలి విడతగా కొంత ఇచ్చాడు. కాని తరువాత ఏదో కారణంగా మిగిలిన ధనం ఇవ్వలేదు. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

39 – ఇమామ్ షాఫీ మరియు అతని ఇద్దరు శిష్యులు ఖుర్‌ఆన్ పఠన పుణ్యఫలం మృతులకు చేరదని నిరూ పించారని ఇబ్నెకసీర్ పేర్కొన్నారు. ఎందుకంటే అది వారి కర్మ కాదు. దీన్ని ప్రవక్త (స) గాని, ఆయన అనుచరులుగానీ ఏనాడు ఆచరించి చూపలేదు. సాక్ష్యాధారాల ద్వారా ధర్మాన్ని ఆచరించాలి. ఇందులో అభిప్రాయాలకు, పోలికలకు ఎటువంటి తావులేదు. ఆయితే వారి కొరకు దుఆచేయగలం, వారి తరపున దాన ధర్మాలు చయగలం, వీటి పుణ్యం వారికి చేరుతుంది ఎందుకంటే ఇవి ప్రవక్త అనుచరుల సాంప్రదాయల్లో ఉన్నాయి.

ఒక హదీసులో ఇలా ఉంది, ఒక వ్యక్తి మరణిస్తే అతని కర్మలు నిలిచిపోతాయి. అయితే కేవలం మూడు విధాలుగా అతనికి పుణ్యం చేరుతుంది. 1) పుణ్య సంతానం అతని కొరకు ప్రార్థిస్తే దాని పుణ్యం అతనికి చేరుతుంది. చాలా కాలం పనికి వచ్చే దానధర్మాలు ఇంకా ఇతరులు లాభం పొందే అతని జ్ఞానం. (తైసీరుర్రహ్మాన్)

43 – అల్లాహ్ యే మానవునికి నవ్వే ఏడ్చేగుణాలను ప్రసాదించాడు తాను ఎవరిని కోరితే వారిని సుఖాలు ఇచ్చి నవ్విస్తాడు. కష్టాలు ఇచ్చిఏడ్పిస్తాడు. (తైసీరుర్రహ్మాన్)

45, 46 – అంటే ఆ వీర్యపు బిందువు ద్వారా ప్రతి ప్రాణిని జతలుగా సృష్టించాడు అంటే మానవుణ్ని అనవసరంగా సృష్టించలేదు. (ఖియామహ్ 75/36-39) (తఫ్‌సీర్ ఇబ్నె కసీర్)

48 – అల్లాహ్ యే ధన సంపదలను ప్రజలకు ప్రసాదించాడు అంటే తాను కోరిన వారికి సంపదలు ప్రసాదిస్తాడు తాను కోరిన వారికి పేదరికానికి గురిచేస్తాడు. (తఫ్‌సీర్ ఇబ్నె కసీర్)

50 – అంటే ఆద్ బిన్ ఇరమ్ బిన్ సామ్ బిన్ నూహ్ సంతతిని, వీరు చాలామొండిగా, అహంకారంగా ప్రవర్తించేవారు. అందువల్లే వీరిని నాశనం చేయబడింది (ఫజ్ర్ 89/6 – 8) వీరు చాలా బలవంతులు, కాని వీరు అల్లాహ్ ప్రవక్తలను తిరస్కరించేవారు. అల్లాహ్ (త) వారి పై భయంకరమైన తఫానును అవతరింప జేసాడు ఇది 7 దినములు 8 రాత్రుల వరకు ఉధృతంగా కొనసాగింది ఫలితంగా అందరూ నాశనం అయ్యారు. (ఇబ్నెకసీర్)

55 – ఈ వాక్యంలో అల్లాహ్ (త) అవిశ్వాసులైన మానవులను మీరు మాఏ అనుగ్రహాలను తిరస్కరించగలరు? ఏఏ విషయాలను గురించి అనుమానం వ్యక్తం చేయగలరు? అని ప్రశ్నిస్తున్నాడు అన్నీ అల్లాహ్ అనుగ్రహాలే, వెనుకటి జాతుల ప్రస్తావన కూడా ఒక విధంగా అల్లాహ్ అనుగ్రహమే. (తైసీరుర్రహ్మాన్)

59 – ఇదే దో వింతయిన విషయంగా ఆశ్చర్యపోతా రెందుకు? పంపబడిన ప్రవక్తలందరూ దీన్ని గురించే బోధించారు. మీరు భయిపడి ఉండవలసింది, ఏడ్వవలసింది కాని మీరు దాన్ని ఎగతాళిగా తీసుకుంటున్నారు. దాని పర్యవన్ని మరచిప్రవర్తిస్తున్నారు. ఆట పాటల్లో సమయాన్ని వృధా చేస్తున్నారు. అని హెచ్చరించబడింది. (తైసీరు రహ్మాన్)

62 – అవిశ్వాసులను చీవాట్లు పెట్టిన తర్వాత అల్లాహ్ (త) ముస్లిములను అవిశ్వాసుల్లా కాకూడదని అల్లాహ్‌కు సజ్దాచేయమని, దాని ద్వారానే తమపాలకుడు, యజమని అయిన అల్లాహ్‌కు వినయ వినమ్రతలు, కృతజ్ఞతలు తెలుపు కోవాలని ఆదేశించాడు ఆరాధనల్లో సజ్దాయే గొప్ప ఆరాధన, ఇందులో దాసుడు తన నిస్సహాయతను వ్యక్తపరుస్తాడు. ఆదే విధంగా అల్లాహ్‌కు ఇష్టమైన ప్రతీ పని ఆరాధనగా పరిగణించ బడుతుంది ఒకసారి అనేక మంది అవిశ్వాసుల గుంపులో ప్రవక్త (స) ఈసూరాను పఠించి సజ్దాచేస్తే అవిశ్వాసులు కూడా సజ్దా చేయసాగారు. (తైసీరు రహ్మాన్)

## సూరహ్ ఖమర్ పరిచయం

సూరహ్ ఖమర్ మక్కాలో అవతరించబడింది. ఇందులో 55 వాక్యాలు, 3 రుకూలు ఉన్నాయి. ఇందులో పరలోకాన్ని గురించి ప్రస్తావించ బడింది 'ప్రళయం తప్పకుండా వస్తుంది. ఇందులో చంద్రుడు చీలిపోవటాన్ని నిరూపించ బడింది. ఈ సూరహ్‌లో ఖుర్ఆన్ గురించి హితబోధచేయబడింది. అంటే ఈ ఖుర్ఆన్‌ను చాలా సులభతరం చేసి అవతరించడం జరిగింది. మీరు దీనివల్ల లాభం పొందుతారని, దీన్ని మీరు పఠికించాలి ఆలోచించాలి. ఖుర్ఆన్ మీ ముందు వాస్తవాలను పెడుతుంది. మీరు కల్పితాలను అనుసరిస్తున్నారు. దీన్ని అవతరింపజేసి అల్లాహ్ (త) మీపై మహా ఉపకారం చేసాడు. దీనివల్ల మీకు అల్లాహ్ కారుణ్యం లభిస్తుంది. మరి మీరు ఆయన ఆగ్రహాన్ని కొని తెచ్చుకుంటారెందుకు?

## 1 – 32 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1 ప్రళయం గడియ దగ్గరకు వచ్చేసింది. చంద్రుడు చీలిపోయాడు. 2 కాని వారి పరిస్థితి ఎలా ఉందంటే, వారు ఏ సూచనను చుచినా తమ ముఖాలను తిప్పుకుంటున్నారు. ఇది చలామణిలో ఉన్న మంత్రజాలమే అని అంటున్నారు. 3 వారు (దీనిని కూడా) తిరస్కరించారు, తమ మనోవాంఛలను అనుసరించారు. ప్రతి వ్యవహారం చివరకు ఒక పర్యవసానానికి చేరవలసి ఉంటుంది. 4 వారి ముందుకు ప్రాచీన జాతుల వార్తలు వచ్చాయి; 5 తలబిరుసుతనం నుండి వారిని దూరంగా ఉంచటానికి వాటిలో కావలసినంత గుణపాఠం ఉంది; హితబోధ లక్ష్యం చాల వరకు నెరవేరటానికి కావలసిన వివేకమూ ఉంది. కాని హెచ్చరికలు వారి మీద పనిచేయటం లేదు. 6 కనుక ఓ ప్రవక్తా! వారినుండి ముఖం త్రిప్పుకో. పిలిచేవాడు దుర్భరమైన, భయంకరమైన ఒక విషయంవైపునకు పిలిచే రోజున, 7 ప్రజలు బిక్కచచ్చిన చూపులతో తమ సమాధుల నుండి, చెల్లా చెదరైపోయిన మిడుతల మాదిరిగా బయల్పడతారు; 8 పిలిచేవానివైపునకు పరుగెత్తుతూ ఉంటారు. తిరస్కారులే అప్పుడు, ''ఈ రోజు చాల కఠినమైన రోజు'' అని అంటారు. 9 వారికి పూర్వం నూహ్ జాతి వారు తిరస్కరించారు. వారు మా భక్తుణ్ణి అసత్యవాదిగా నిర్ణయించి, ఇతడు పిచ్చివాడు అని అన్నారు. అతను దారుణంగా కసిరికొట్టబడ్డాడు. 10 చివరకు అతను తన ప్రభువును ఇలా వేడుకున్నాడు, ''నేను ఓడిపోయాను. ఇక నీవే వారికి ప్రతీకారం చేయి. 11 ''అప్పుడు మేము కుంభవృష్టికురిసేలా ఆకాశద్వారాలు తెరిచాము. 12 భూమిని చీల్చి చెలమలుగా మార్చివేశాము. విధి నిర్ణయించిన పనిని పూర్తి చేయటానికి ఈ నీరంతా ఏకమైపోయింది. 13 మేము నూహ్‌ను పలకలు, మేకులు గల దానిపైకి ఎక్కించాము. 14 అది మా

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
اِقْتَرَبَتِ السَّاعَةُ وَانْشَقَّ الْقَمَرُ ۝ وَاِنْ يَّرَوْا اٰيَةً
يُّعْرِضُوْا وَيَقُوْلُوْا سِحْرٌ مُّسْتَمِرٌّ ۝ وَكَذَّبُوْا وَاتَّبَعُوْٓا
اَهْوَآءَهُمْ وَكُلُّ اَمْرٍ مُّسْتَقِرٌّ ۝ وَلَقَدْ جَآءَهُمْ مِّنَ
الْاَنْۢبَآءِ مَا فِيْهِ مُزْدَجَرٌ ۝ حِكْمَةٌ ۢ بَالِغَةٌ فَمَا
تُغْنِ النُّذُرُ ۝ فَتَوَلَّ عَنْهُمْ ۘ يَوْمَ يَدْعُ الدَّاعِ اِلٰى
شَيْءٍ نُّكُرٍ ۝ خُشَّعًا اَبْصَارُهُمْ يَخْرُجُوْنَ مِنَ
الْاَجْدَاثِ كَاَنَّهُمْ جَرَادٌ مُّنْتَشِرٌ ۝ مُّهْطِعِيْنَ اِلَى
الدَّاعِ ؕ يَقُوْلُ الْكٰفِرُوْنَ هٰذَا يَوْمٌ عَسِرٌ ۝ كَذَّبَتْ
قَبْلَهُمْ قَوْمُ نُوْحٍ فَكَذَّبُوْا عَبْدَنَا وَقَالُوْا مَجْنُوْنٌ
وَّازْدُجِرَ ۝ فَدَعَا رَبَّهٗٓ اَنِّيْ مَغْلُوْبٌ فَانْتَصِرْ ۝
فَفَتَحْنَآ اَبْوَابَ السَّمَآءِ بِمَآءٍ مُّنْهَمِرٍ ۝ وَّفَجَّرْنَا
الْاَرْضَ عُيُوْنًا فَالْتَقَى الْمَآءُ عَلٰٓى اَمْرٍ قَدْ قُدِرَ ۝
وَحَمَلْنٰهُ عَلٰى ذَاتِ اَلْوَاحٍ وَّدُسُرٍ ۝ تَجْرِيْ بِاَعْيُنِنَا ۚ
جَزَآءً لِّمَنْ كَانَ كُفِرَ ۝ وَلَقَدْ تَّرَكْنٰهَآ اٰيَةً فَهَلْ

పర్యవేక్షణలో నడుస్తూ ఉండేది. ఇది విలువ ఇవ్వబడని వ్యక్తి
కోసం చేయబడిన ప్రతీకారం. 15 ఆ నావను మేము ఒక
సూచనగా చేసి వదలిపెట్టాము. మరి హితబోధను
స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా? 16 చూడండి, నా శిక్ష
ఎలా ఉండినదో, నా హెచ్చరికలు ఎలా ఉండినవో, 17 మేము
ఈ ఖురాన్‌ను హితబోధకీరకుసులభమైన మార్గంగా చేసాము,
అయితే హితబోధను స్వీకరించేవాడు ఎవడైనా ఉన్నాడా? 18
ఆద్ జాతి ప్రజలు తిరస్కరించారు. అప్పుడు నా శిక్ష ఎలా
ఉండినతో, నా హెచ్చరికలు ఎలా ఉండినవో చూడండి. 19
పూర్తిగా అరిష్టదాయకమైన ఒక దుర్దినాన మేము ప్రచండమైన
ఒక తుఫాను గాలిని వారిపైకి పంపాము. 20 అది ప్రజలను
వ్రేళ్లు తెగిపోయిన ఖర్జూరపు బోదెల మాదిరిగా ఎత్తి ఎత్తి
విసిరివడవేస్తుండేది. 21 కనుక చూడండి, ఎటువంటిదో నా
శిక్ష ఎటువంటివో నా హెచ్చరికలు. 22 మేము ఈ ఖురాన్
ను హితబోధకై సులభమైన మార్గంగా చేశాము.
కాబట్టిహితబోధను స్వీకరించేవాడెవడైనా ఉన్నాడా? 23
సమూద్ జాతి వారు హెచ్చరికలను తిరస్కరించి 24 ఇలా
అన్నారు, ''అతను ఒక్కడు, అందులోనూ మనలోని వాడు.
మనం అలాంటి వ్యక్తి వెనుక నడవాలా? మనం గనక అతని
పట్ల విధేయతను పాటించితే, దాని అర్థం, మనం మార్గం
తప్పిపోయామన్న మాట, మన మతి పోయిందన్నమాట. 25
మన మధ్య కేవలం అతను ఒక్కడిపై నేనా హితబోధ
అవతరింపజేయబడింది? కాదు, ఇతడు పెద్ద అబద్ధాల
రాయుడు, డంబాలు పలికేవాడు. 26 ''అబద్ధాలరాయుడు,
డంబాలు పలికేవాడు ఎవడో రేపే వారికి తెలిసిపోతుంది. 27
మేము ఆడ ఒంటెను వారి కొరకు ఒక పరీక్షగా చేసి
పంపుతున్నాము. ఇక కొంచెం ఓపికతో చూడు, వారి గతి,
ఏమవుతుందో, 28 వారికీ, ఒంటెకూ మధ్య నీరు
పంచబడాలనీ, ప్రతి ఒక్కరూ తమ వంతురోజున నీటి వద్దకు
రావాలనీ వారికి తెలుపు.'' 29 చివరకు వారు తమ మనిషిని
పిలిచి చెప్పారు. అతడు ఈ కార్యభారాన్ని తన నెత్తిపై వేసుకుని
ఆడ ఒంటెను చంపేశాడు. 30 చూడండి, ఆపైన నా శిక్ష
ఎలా ఉండినదో, నా హెచ్చరికలు ఎలా ఉండినవో. 31 మేము
వారిపైకి ఒకే ఒక ప్రేలుడును పదిలాము. అప్పుడు వారు
త్రొక్కబడిన పశువుల దొడ్డి కంచె మాదిరిగా నుగునుగ్గు
అయిపోయారు. 32 మేము ఈ ఖురాన్‌ను హితబోధకై
సులభమైన మార్గంగా చేశాము. ఇక హితబోధను
స్వీకరించేవాడెవడైనా ఉన్నాడా?

مِنْ مُّدَّكِرٍ ۝ فَكَيْفَ كَانَ عَذَابِيْ وَنُذُرِ ۝ وَلَقَدْ
يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ مُّدَّكِرٍ ۝ كَذَّبَتْ
عَادٌ فَكَيْفَ كَانَ عَذَابِيْ وَنُذُرِ ۝ اِنَّآ اَرْسَلْنَا عَلَيْهِمْ
رِيْحًا صَرْصَرًا فِيْ يَوْمِ نَحْسٍ مُّسْتَمِرٍّ ۝ تَنْزِعُ النَّاسَ
كَاَنَّهُمْ اَعْجَازُ نَخْلٍ مُّنْقَعِرٍ ۝ فَكَيْفَ كَانَ عَذَابِيْ وَ
نُذُرِ ۝ وَلَقَدْ يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ فَهَلْ مِنْ
مُّدَّكِرٍ ۝ كَذَّبَتْ ثَمُوْدُ بِالنُّذُرِ ۝ فَقَالُوْٓا اَبَشَرًا مِّنَّا
وَاحِدًا نَّتَّبِعُهٗٓ اِنَّآ اِذًا لَّفِيْ ضَلٰلٍ وَّسُعُرٍ ۝ ءَاُلْقِيَ
الذِّكْرُ عَلَيْهِ مِنْۢ بَيْنِنَا بَلْ هُوَ كَذَّابٌ اَشِرٌ ۝
سَيَعْلَمُوْنَ غَدًا مَّنِ الْكَذَّابُ الْاَشِرُ ۝ اِنَّا مُرْسِلُوا
النَّاقَةِ فِتْنَةً لَّهُمْ فَارْتَقِبْهُمْ وَاصْطَبِرْ ۝ وَنَبِّئْهُمْ
اَنَّ الْمَآءَ قِسْمَةٌۢ بَيْنَهُمْ كُلُّ شِرْبٍ مُّحْتَضَرٌ ۝ فَنَادَوْا
صَاحِبَهُمْ فَتَعَاطٰى فَعَقَرَ ۝ فَكَيْفَ كَانَ عَذَابِيْ وَ
نُذُرِ ۝ اِنَّآ اَرْسَلْنَا عَلَيْهِمْ صَيْحَةً وَّاحِدَةً فَكَانُوْا
كَهَشِيْمِ الْمُحْتَظِرِ ۝ وَلَقَدْ يَسَّرْنَا الْقُرْاٰنَ لِلذِّكْرِ
فَهَلْ مِنْ مُّدَّكِرٍ ۝

<u>వాక్యాల సంబంధం :-</u> ఈ వాక్యాల్లో మొండి ఘటాల కోరికలపట్ల ఏమాత్రంప్రాముఖ్యత ఇవ్వనవద్దని, వారికి ఎంతపెద్ద నిదర్శనం చూపించినా వారు విశ్వసించరని, వీరు బుద్ధీ జ్ఞానాలను, వాస్తవాలను అను సరించే వారు కారని, వీరుమనోకాంక్షలను అనుసరిస్తున్నారని. ప్రాచీన జాతుల్లో వీరికొరకు ఎంతో గుణపాఠం ఉందని, అయితే వీరిలో గుణపాఠాన్ని గ్రహించేశక్తి కూడా లేదని, వీరు మీపిలుపును వినేవారు కారని, ప్రవక్త (స)ను ఓదార్చటం జరిగింది అయితే ఇందులో ప్రాచీన జాతుల చెడు పర్యవసానం ద్వారా గుణపాఠం నేర్చుకోమ్మని ఆదేశించడం జరిగింది.

## <u>1 – 32 వాక్యాల వ్యాఖ్యానం :-</u>

1 – ఈ వాక్యంలో రెండు విషయాలను గురించి తెలియజేయటం జరిగింది. 1) ప్రళయం సమీపించింది 2) చంద్రుడు రెండుగా చీలి పోయాడు ఈ రెండు విషయాలు ప్రామాణిక హదీసుల్లో పేర్కొనడం జరిగింది ప్రళయం సమీపించిందని ఇతర వాక్యాల్లో కూడా పేర్కొనడం జరిగింది. అంటే ప్రళయం సమీపించిందని ప్రజలను ఈ ప్రపంచం నాశనం అవుతుందని అందువల్ల పరలోకానికి సిద్ధ పడమని హెచ్చరించడం జరిగింది.

ఉమర్ (ర) ఉల్లేఖన ప్రకారం :- మేము ప్రవక్త (స) వద్దకూర్చున్నాము. అది సాయంత్రం సమయంన్న, అప్పుడు ప్రవక్త (స) మృతి చెందిన వారి కంటే మీ జీవితాలు ఇంతే మిగిలి ఉన్నాయి. మిగిలి ఉన్న అన పగటివేళను సూచించారు. (అహ్మద్)(స) ప్రళయంచాలా సమీపంగా ఉన్న సమయంలో నేను పంప బడ్డాను అని తన మధ్య వేలు, చూపుడు వేలు చూపించారు. రెండవ విషయం చంద్రుడు రెండగా చీలిపోవటం గురించి ధార్మిక విధ్వాంసులందరూ ఏకా భిప్రాయం కలిగి ఉన్నారు. మరో హదీసులో సహల్ బిన్ సఅద్ ఉల్లేఖన ప్రకారం ప్రవక్త (స) వలస పోవటానికి 5 సం.ల ముంది ఒక గొప్ప మహత్యం. చంద్రుడు రెండుగా చీలి హిర కొండ రెండు వైపులకు విడిపోవడం జరిగింది. దీనికి సంబంధించిన హదీసులన్నీ ప్రామాణికమైనవే. (తైసీరుర్రహ్మాన్)

4 – అంటే మానవుని ప్రతి కర్మకు ఏదో ఒక ఫలితం దక్కి తీరుతుంది. మీకు ప్రవక్త (స)కు మధ్య అభిప్రాయ బేధాలు ఉన్నాయి. అయితే ఏదో ఒక రోజు ఈ అభిప్రాయ బేధాలన్నీ! తొలగి సత్యాసత్యాలు ప్రస్ఫుటం అవుతాయి. ఎవరు సత్యం పై ఉన్నారు, మరెవరు అసత్యం పై ఉన్నారు అనేది తేలిపోతుంది. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

5 – అంటే ప్రాచీన జాతులను గురించి అనేకసార్లు ప్రస్తావించటం జరిగింది వాటి వల్ల వీరు గుణపాఠం నేర్చు కోవాలని, కాని వీటి పట్ల అశ్రద్ధవహించే వ్యక్తికి ఇవి దేవనికీ పనికి రావు. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

9– మీకంటే ముందు నూహ్ (అ)ను కూడా తిరస్కరించడం జరిగిందని, అతన్ని పిచ్చివాడుగా వర్ణించడం హెచ్చరించడం కూడా జరిగిందని ప్రవక్త (స)ను ఓ దార్చటం జరిగింది. (ఇబ్నెకసీర్)

11 – మేము ఆయన ప్రార్ధనను స్వీకరించాము ధారాళంగా వర్షాన్ని కురిపించాము. అన్ని వైపుల నుండి నీరు ఉప్పొంగసాగింది. భూమి పైఎక్కడ చూచినా ఊటలు పారసాగాయి. చివరికి వండుకునే పొయ్యి నుండి కూడా, ఇబ్నె అబ్బాస్ ప్రకారం అన్నివైపుల నుండి వర్షం కురవసాగింది. అంతే కాక మేఘాలు లేకుండానే వర్షం కురవసాగింది భూమంతా తుఫాను మయం అయిపోయింది. (ఇబ్నెకసీర్)

13 – అల్లాహ్ ఆదేశం ప్రకారం తయారు చేయబడిన పడవపైనూహ్ (అ) విశ్వాసులు, ప్రయానమయ్యారు. అల్లాహ్ రక్షణలో అది నడవసాగింది. నూహ్ (అ)ను పంపి అల్లాహ్ (త) వారిపై గొప్ప ఉపకారం చేసాడు. కాని దాన్ని వారు గుర్తించ లేదు కృతఘ్నుతకు పాల్పడ్డారు అల్లాహ్ (త) నూహ్ (అ)ను, విశ్వాసులను రక్షించాడు మిగిలిన వారందరినీ హతమార్చాడు. (తైసీరుర్రహ్మాన్)

15 – అల్లాహ్ (త)నూహ్ (అ) వృత్తాంతాన్ని గుణపాఠంగా మిగిలి ఉంచాడు. ప్రజలు దీన్నుండిగణ పాఠం

నేర్చుకోవాలి ఆలోచించాలి, పరికించాలి అంతపెద్ద బలవంతులే నాశనంచేయ బడితే మన మెంత అని తెలుసుకొని సన్మార్గాన్ని అవలంభించాలి అవిశ్వాసులకు, విగ్రహఆరాధకులకు ఇదే గతి పడుతుందని భయపడాలి. (తైసీరుర్రహ్మాన్)

17 – ఈ వాక్యంలో అల్లాహ్ (త) ఖుర్‌ఆన్‌ను కంఠ స్తంచేయడం, హితబోధలు, గుణపాఠాలు నేర్చు కోవటం సులభ తరంచేయడం జరిగిందని తెలుపటం జరిగింది అంతే కాక ఖుర్‌ఆన్ సులభంగా కఠస్తం అవుతుంది. అర్థమవుతుంది, దాని వృత్తాంతాలు, గుణపాఠాలు, ఉదాహరణలు విని ఆలోచించకుండా ఉండలేడు. అల్లాహ్ న్యాయ స్థానంలోనికి వెళ్ళే ఏ నేరస్తునికైనా ఇదే గతి పడుతుంది దీనికి వ్యతిరేకంగా విశ్వాసులకు అపూర్వమైన అనుగ్రహాలు లభిస్తాయి స్వర్గం లభిస్తుంది ఇందులో ముస్లిములకు ఖుర్‌ఆన్ పఠించమని కంఠస్తంచేయమని ప్రోత్సహించడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

27, 28 – సాలిహ్ (అ) ప్రార్థించగా అల్లాహ్ (త) బండరాతి నుండి సూలుతో ఉన్న ఒక ఒంటెను సృష్టించాడు అతని జాతి వారూ కోరింది ఇదే. ఆ ఆడ ఒంటె వారి ముందుకు వచ్చింది. అప్పుడైనా వారు సాలిహ్ (అ)ను విశ్వసించి ఉండవలసింది కాని వారు అప్పటికీ ఆయన్ని విశ్వసించ లేదు. అయితే అల్లాహ్ (త) తన బాధ్యతను నిర్వర్తించాడు. అప్పుడు అల్లాహ్(త) తన ప్రవక్తను సహనం వహిస్తూ లేచి ఉండమని, విజయం మీదే అని, ఉభయలోక్లాలో మీకు సహాయం చేయడం జరుగుతుందని, అప్పుడు నీరు పంచి వేయ బడింది. ఒక రోజు వారి శత్రువులు ఒక రోజు ఆ ఒంటె త్రాగుతుంది. (తఫ్‌సీర్‌ఇబ్నెకసీర్)

29 – వారు అల్లాహ్ కేద్రోహం తలపెట్టి ఖుద్దార్‌బిన్ సాలిఫ్ అనే ఒక వ్యక్తిని ఆ ఒంటెను చంపమని నియమించారు. వాడు బాణాల ద్వారా, కరవాలాల ద్వారా దానిరెండు కాళ్ళను కోసివేసాడు, ఆ తరువాత దాన్ని జబహ్ చేసాడు ఈ విధంగా ఆ జాతి పూర్తిగా అల్లాహ్ శిక్షకు గురయ్యే అర్హత పొందింది.

## 33 – 55 వాక్యాల అనువాదం :-

33 లూత్ జాతి హెచ్చరికలను తిరస్కరించింది. 34 మేము దానిపైకి రాళ్ళ విసరవేసే గాలిని పంపాము, కేవలం లూత్ ఇంటివారు మాత్రమే దాని నుండి సురక్షితంగా ఉన్నారు. మేము వారిని మా అనుగ్రహంతో రాత్రివేళ వేకువ జామున రక్షించాము. 35 కృతజ్ఞతలు తెలిపే ప్రతి మనిషికీ మేము ఇలా ప్రతిఫలం ప్రసాదిస్తాము. 36 లూత్ తన జాతిప్రజలను మా పట్టును గురించి హెచ్చరించాడు. కాని వారు హెచ్చరికలనన్నింటినీ సందేహాస్పదమైనవిగా భావించి మాటలతో ఎగరగొట్టేశారు. 37 తరువాత ఆతనిని వారు తన అతిథులను రక్షించుకోకుండా దూరంగా ఉంచటానికి ప్రయత్నించారు. చివరకు మేము వారి కళ్ళుపోగొట్టాము. 39 ''ఇక నా శిక్షను, నా హెచ్చరికలను రుచి చూడండి. 40 మేము ఈఖురాన్‌ను హితబోధకై సులభమైన మార్గంగా చేశాము. కనుక హితబోధను స్వీకరించే వాడైవడైనా ఉన్నాడా? ఉదయం పెందలకడనే ఒక తిరుగులేని శిక్ష వారిని పట్టుకుంది. 41 ఫిర్‌ఔన్ ప్రజల వద్దకు కూడా హెచ్చరికలు వచ్చాయి. 42 కాని వారు మా

كَذَّبَتْ قَوْمُ لُوطٍۭ بِالنُّذُرِ ۝

إِنَّآ أَرْسَلْنَا عَلَيْهِمْ حَاصِبًا إِلَّآ ءَالَ لُوطٍ ۖ نَّجَّيْنَٰهُم
بِسَحَرٍ ۝ نِّعْمَةً مِّنْ عِندِنَا ۚ كَذَٰلِكَ نَجْزِى مَن
شَكَرَ ۝ وَلَقَدْ أَنذَرَهُم بَطْشَتَنَا فَتَمَارَوْا۟ بِالنُّذُرِ ۝
وَلَقَدْ رَٰوَدُوهُ عَن ضَيْفِهِۦ فَطَمَسْنَآ أَعْيُنَهُمْ فَذُوقُوا۟
عَذَابِى وَنُذُرِ ۝ وَلَقَدْ صَبَّحَهُم بُكْرَةً عَذَابٌ
مُّسْتَقِرٌّ ۝ فَذُوقُوا۟ عَذَابِى وَنُذُرِ ۝ وَلَقَدْ يَسَّرْنَا
الْقُرْءَانَ لِلذِّكْرِ فَهَلْ مِن مُّدَّكِرٍ ۝ وَلَقَدْ
جَآءَ ءَالَ فِرْعَوْنَ النُّذُرُ ۝ كَذَّبُوا۟ بِـَٔايَٰتِنَا كُلِّهَا
فَأَخَذْنَٰهُمْ أَخْذَ عَزِيزٍ مُّقْتَدِرٍ ۝ أَكُفَّارُكُمْ خَيْرٌ مِّنْ

أُولَٰئِكُمْ أَمْ لَكُم بَرَاءَةٌ فِي الزُّبُرِ ۝ أَمْ يَقُولُونَ
نَحْنُ جَمِيعٌ مُّنتَصِرٌ ۝ سَيُهْزَمُ الْجَمْعُ وَيُوَلُّونَ الدُّبُرَ ۝
بَلِ السَّاعَةُ مَوْعِدُهُمْ وَالسَّاعَةُ أَدْهَىٰ وَأَمَرُّ ۝
إِنَّ الْمُجْرِمِينَ فِي ضَلَالٍ وَسُعُرٍ ۝ يَوْمَ يُسْحَبُونَ
فِي النَّارِ عَلَىٰ وُجُوهِهِمْ ذُوقُوا مَسَّ سَقَرَ ۝ إِنَّا
كُلَّ شَيْءٍ خَلَقْنَاهُ بِقَدَرٍ ۝ وَمَا أَمْرُنَا إِلَّا وَاحِدَةٌ
كَلَمْحٍ بِالْبَصَرِ ۝ وَلَقَدْ أَهْلَكْنَا أَشْيَاعَكُمْ فَهَلْ
مِن مُّدَّكِرٍ ۝ وَكُلُّ شَيْءٍ فَعَلُوهُ فِي الزُّبُرِ ۝ وَكُلُّ
صَغِيرٍ وَكَبِيرٍ مُّسْتَطَرٌ ۝ إِنَّ الْمُتَّقِينَ فِي جَنَّاتٍ وَ
نَهَرٍ ۝ فِي مَقْعَدِ صِدْقٍ عِندَ مَلِيكٍ مُّقْتَدِرٍ ۝

సూచనలన్నింటినీ తిరస్కరించారు. చివరకు మేము వారిని
పట్టుకున్నాము, మహా శక్తి సంపన్నుడు పట్టుకునే విధంగా,
43 మీ అవిశ్వాసులు వారికంటే గొప్పవారా? లేక
ఆకాశగ్రంథాలలో మీ కొరకేదైనా మినహాయింపు
వ్రాయబడి ఉన్నదా? 44 లేకపోతే వారు, ''మాది ఒక
శక్తివంతమైన వర్గం, మమ్మల్ని మేము రక్షించుకోగలం''
అని అంటారా? 45 త్వరలోనే ఈ వర్గం పరాజయం
పాలవుతుంది, వారంతా వెన్ను చూపి పారిపోతూ
కనిపిస్తారు. 46 కాని వారి గర్వం అణచటానికి అసలు
వాగ్దానం చేయబడిన సమయం ప్రళయమే. అది ఎంతో
విపత్కరమైన, అత్యంత జుగుప్సాకరమైన సమయం. 47
అసలు నేరస్తులు అపార్థానికి గురి అయ్యారు, వారికి
మతిపోయింది. 48 వారు బోర్లా పడవేయబడి, అగ్నిలోకి
ఈడ్చబడే రోజున వారితో, ''ఇప్పుడు చవి చూడండి
నరకం తాకిడిని'' అని చెప్పబడుతుంది. 48 మేము
ప్రతివస్తువునూ ఒక విధి నిర్ణయంతోపాటు సృష్టించాము.
50 మా ఆజ్ఞ కేవలం ఒకే అజ్ఞ అవుతుంది; రెప్పపాటులోనే
అది అమలులోకి వస్తుంది. 51 మీవంటి చాలామందిని
మేము నాశనం. చేసాము మరి హితబోధను స్వీకరించే
వాడెవడైనా ఉన్నాడా? 52 వారు చేసినదంతా గ్రంథాలలో
నమోదు చేయబడిఉంది. 53 ప్రతి విషయం చిన్నదీ, పెద్దదీ
వ్రాయబడి ఉంది. 54 అవిధేయతకు దూరంగా
ఉండేవారు, నిశ్చయంగా తోటలలో, కాలువలలో
ఉంటారు, 55 నిజమైన గౌరవ స్థానం, మహత్తరమైన
అధికారాలు గల చక్రవర్తికి సమీపంగా.

<u>వాక్యాల సంబంధం :-</u> వెనుకటి వాక్యాల్లో ప్రాచీన జాతుల పరిస్థితులను, వినాశనాలను పేర్కొనడం జరిగింది. ఇప్పుడు ఈ వాక్యాల్లో వారి పట్ల ఆ విధంగా ప్రవర్తించటం జరిగిందంటే మీ పట్ల కూడా ఆదే విధంగా ప్రవర్తించడం జరుగుతుందని, విశ్వాసులపట్ల అవిశ్వాసులపట్ల ఒకే విధంగా ప్రవర్తించడం జరగదని, విశ్వాసులను స్వర్గంలో పంపడం, అవిశ్వాసులను నరకంలోనికి పంపడం జరుగుతుందని పేర్కొనడం జరిగింది.

## 33 – 55 వాక్యాల వ్యాఖ్యానం :-

33 – లూత్ జాతి కూడా ప్రవక్తలను తిరస్కరించింది లూత్ (అ)ను తిరస్కరించడం అంటే ప్రవక్తలందరినీ తిరస్కరించడం అవుతుంది. లూత్ జాతి గురించి వెనుకటి అనేక సూరాల్లో ప్రస్తావించడం జరిగింది. కొంతమందిని తప్ప అందరినీ నాశనం చేయడం జరిగింది.

36 –లూత్ (అ) తన జాతిని హెచ్చరించారు. కాని అతని జాతి ప్రజలు తిరిగి అతన్నే హెచ్చరించేవారు. ఇక్కడి నుండి వెళ్ళి పొమ్మని లేదా బయటి నుండి వచ్చే బాట సారులకు ఆశ్రయం ఇవ్వ వద్దని ఆంక్షలు విధించారు. అయితే లూత్ (అ) వారిని సన్మార్గంలోనికి తేవడానికి అనేక విధాలుగా ప్రయత్నించారు. వినటానికి సిద్ధంగా లేని వారు

ఎలా అనుసరిస్తారు. ఏదో ఒక విధంగా తగాదాలకు దిగే వారు. (తైసీరుల్ ఖుర్‌ఆన్)
37 – వారిని శిక్షంచిన రాత్రి జిబ్రాయీల్, మికాయిల్, ఇస్రాఫీల్ అందమైన యువకుల రూపంలో వారిని పరీక్షించడానికి లూత్ (అ) ఇంటికి వచ్చారు. అతను వారిని తన ఇంటిలోనికి అహ్వానించారు. అవిశ్వాసి అయిన అతని భార్య తన జాతి వారికి మా ఇంటికి అందమైన యువకులు వచ్చారని తెలియపరచింది. వెంటనే నాలుగువైపుల నుండి వచ్చిచేరారు. లూత్ (అ) తన ఇంటి తలుపులు ముసి వేసారు. కాని ఆ దుర్మార్గులు తలుపులు బ్రద్దలు గొట్టిలోపలికి చొరబడ్డారు. లూత్ (అ) వారిని అనేక విధాలుగా నచ్చ జెప్పారు. జిబ్రయీల్ తన రెక్కలతో వారి కళ్ళపై కొట్టాడు వెంటనే వారి కళ్ళుపోయాయి. చేసేది లేక వెనుతిరిగిపారిపోయారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)
41,44 – అంటే ఫిర్ ఔన్ వద్దకు కూడా ప్రవక్త మూసా (అ), హారూన్‌లను పంపడం జరిగింది. విశ్వసిస్తే స్వర్గసుఖాలు లభిస్తాయాని, తిరస్కరిస్తే కఠిన శిక్షకు గురవుతారని హితబోధ చేయడం జరిగింది. వారి కొరకు గొప్ప గొప్ప మహత్యాలు కూడా ప్రదర్శించడం జరిగింది. కాని వారు ప్రవక్తలను, వాటినీ తిరస్కరించారు. ఫలితంగా వారిని నైలునదిలో ముంచి వేయడం జరిగింది. ఈ విధంగా వారిని సమూలంగా నాశనం చేయడం జరిగింది.(ఇబ్నెకసీర్)
44 – ఒక వేళ ఖురైష్ అవిశ్వాసులు తమ ధనం పై, బలగంపై సంఖ్యపై తమ్ము తాము బలవంతులుగా భావిస్తూ అహంకారంగా ప్రవర్తిస్తే ప్రవర్తినించ నివ్వండి వారు ఓటమిని తప్పకుండా చవి చూస్తారు. అలాగే జరిగింది కూడా. బద్ర్‌యుద్ధమైదానంలో అనేక మంది అవిశ్వాసులు చంపబడ్డారు. (తైసీరుర్రహ్మాన్)
47 – ఇహలోకంలో దుర్మార్గానికి పాల్పడేవారు, సత్యాన్ని తిరస్కరించి అసత్యాన్ని అనుసరించేవారు పరలోకంలో నరకంలో ప్రవేశిస్తారు. నరకాగ్ని వారి శరీరాలను, ముఖాలను, కాల్చివేస్తుంది. వారిని ఈడ్చుకు పోవటం జరుగుతుంది. (తైసీరుర్రహ్మాన్)
49 – తన సృష్టితాలను సృష్టించేముందు కూడా అల్లాహ్‌కు అన్ని తెలుసు ఏవస్తువైనా అల్లాహ్ ఆదేశం వల్లే ఉనికిలోనికి వస్తుంది. రాక ముందు కూడా పవిత్ర గ్రంథంలో భద్రంగా ఉంటుంది. అదేవిధంగా పాపాత్ములకు శిక్షంచడం జరుగుతుందని పుణ్యాత్ములను స్వర్గంలో పంపడం జరుగుతుందని కూడా ఈ గ్రంథంలో పేర్కొన బడిఉంది. అబూహురైరహ్ ఉల్లేఖన :- అవిశ్వాసులు జాతకంగురించి ప్రవక్త (స)తో వాదోపవాదానికి దిగారు అప్పుడు ఈ సూర హ్‌లోని 47, 48, 49 వాక్యాలు అవతరించ బడ్డాయి. (ముస్లిమ్, తిర్‌మిజి)
52 – చిన్న పెద్ద పాప కార్యాలన్నీ దెవదూతలద్వారా కర్మల పత్రంలో వ్రాయడం జరుగుతుంది. 53వ వాక్యాంలో కూడా దీన్ని గురించీ, గుచ్చి చెప్పడం జరిగింది. మానవుని ఏకర్మనూ మరచి పోవటంగానీ పొరపాటు జరగడం గాన్నీ ఉండదు. ''ఆయిష హ్ (ర) 'మాములుగా భావించే పాపాలకూ దూరంగా ఉండు. వాటిని అల్లాహ్ తరపు నుండి నోట్ చేస్తున్నవారున్నారు.'' అని ప్రవక్త (స) హెచ్చరించారు. (తైసీరుర్రహ్మాన్)

## సూరహ్‌అర్రహ్మాన్ పరిచయం :-

సూరహ్‌రహ్మాన్ మదీనాలో అవతరించబడింది. ఇందులో 78 వాక్యాలు, 3 రుకూలు ఉన్నాయి ఇందులో అల్లాహ్ అనుగ్రహాలను గురించి పేర్కొన బడింది అల్లాహ్ (త) మానవులకు అనేక అనుగ్రహాలు ప్రసాదించాడు. వాటన్నిటిలో మానవుల మార్గ దర్శకత్వానికి అవతరింపజేసిన ఖుర్‌ఆన్ చాలా గొప్పది. ప్రళయంరానున్న దని, అల్లాహ్‌ను ఆరాధించే వారే సాఫల్యపొందుతారని, అల్లాహ్‌ను వదలి ఇతరులను ఆరాధించే వారు నరకాగ్నికి గురవు తారని ప్రవక్త (స) అవిశ్వాసులను హెచ్చరించేవారు మీరన్నట్లు మేము అవిశ్వాసులమే, విగ్రహారాధకులమే మేము పాప కార్యాలే చేస్తాం. మరి మాపై దైవశిక్ష అవతరించచదెందుకు అని మొండిగా వాదించేవారు. ఈ సూరహ్‌లో తిరస్కరించవద్దని హెచ్చరించబడింది. మొండితనంతో ధిక్కరించే వారిని శ్రద్ధ చూపేటట్లు ప్రయత్నించకపోతే అతడు విశ్వసిస్తాడని ఆశించలేము.

## 1 - 45 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1 పరమ కృపాశీలుడు. 2 ఈ ఖురాన్‌ను బోధించాడు. 3 ఆయనే మానవుణ్ణి సృష్టించి, 4 అతనికి మాట్లాడటం నేర్పాడు. 5 సూర్యుడూ, చంద్రుడూ ఒక నియమావళికి కట్టుబడి ఉన్నారు. 6 నక్షత్రాలూ, సజ్దాచేస్తూ ఉన్నాయి. 17 ఆయన ఆకాశాన్ని పైకి లేపాడు, త్రాసును నెలకొలిపాడు. 8 కనుక మీరు త్రాసుల్లో మోసగించరాదని; 9 న్యాయంగా, ధర్మం తూయండి, తూకంలో తక్కువ చేయకండి. 10 ఆయన భూమిని సకల సృష్టిరాసులకై సృజించాడు. 11 అందులో అన్నిరకాల రుచికరమైన పండ్లు పుష్కలంగా ఉన్నాయి, ఖర్జూరపు వృక్షాలు ఉన్నాయి; వాటి పండ్లు పొరలలో చుట్టబడి ఉన్నాయి. 12 రకరకాల ధాన్యాలు ఉన్నాయి. వాటిలో పొట్టుకూడ ఉంటుంది, గింజలూ ఉంటాయి. 12 కనుక జిన్నాతులారా! మానవులారా! మీరు మీ ప్రభువు యొక్క ఏయే అనుగ్రహాలను తిరస్కరించగలరు? 14 ఆయన మానవుణ్ణి పెంకువంటి ఎండిన మురుగుడు మట్టితో సృష్టించాడు; 15 జిన్నాతులను అగ్ని జ్వాలలతో పుట్టించాడు. 16 కనుక జిన్నాతులారా! మానవులారా! మీరు మీ ప్రభువు శక్తిసామర్ధ్యాల ఏయే విచిత్రకార్యాలను తిరస్కరిస్తారు? 17 రెండు తూర్పులకూ, రెండు పడమరలకూ, యజమాని, ప్రభువు ఆయనే. 18 కనుక మీరు మీ ప్రభువు యొక్క ఏయే విశేషాలను తిరస్కరిస్తారు? 19 రెండు సముద్రాలు ఒకదానితో ఒకటి కలిసిపోయేటందుకు ఆయన వాటిని వదలిపెట్టాడు. 20 అయినా వాటి మధ్య ఒక తెర అడ్డంగా ఉన్నది. అవి దానిని అధిగమించవు. 21 కనుక మీరు మీ ప్రభువు శక్తి సామర్థ్యాలను తిరస్కరిస్తారు? 22 ఈ సముద్రాలలో ముత్యాలూ, పగడాలూ లభిస్తాయి. 23 కనుక మీరు మీ ప్రభువు యొక్క ఏయే ఘన కార్యాలను తిరస్కరిస్తారు? 24 - 25 సముద్రంలో కొండలవలె నిలబడి ఉన్న ఎత్తైన ఈ ఓడలు ఆయనవే. 25 కాబట్టి మీరు మీ ప్రభువు యొక్క ఏయే ఉపకారాలను తిరస్కరించగలరు? 26 ఈ పుడమిపై ఉన్న ప్రతి వస్తువూ నాశనమై పోయేదే. 27 కేవలం మహోన్నతుడూ, మహోపకారి అయిన నీ ప్రభువు మాత్రమే మిగిలి ఉండేవాడు. 28 కనుక మీరు మీ ప్రభువు ఏయే ఘనకార్యాలను తిరస్కరిస్తారు? 29 భూమ్యాకాశాలలో ఉన్న సమస్తమూ తమ అవసరాల

بِسۡمِ اللّٰهِ الرَّحۡمٰنِ الرَّحِيۡمِ

الرَّحۡمٰنُ ۙ عَلَّمَ الۡقُرۡاٰنَ ؕ خَلَقَ الۡاِنۡسَانَ ۙ عَلَّمَهُ
الۡبَيَانَ ۝ اَلشَّمۡسُ وَ الۡقَمَرُ بِحُسۡبَانٍ ۙ وَّالنَّجۡمُ وَ
الشَّجَرُ يَسۡجُدٰنِ ۝ وَالسَّمَآءَ رَفَعَهَا وَوَضَعَ الۡمِيۡزَانَ ۙ
اَلَّا تَطۡغَوۡا فِى الۡمِيۡزَانِ ۝ وَاَقِيۡمُوا الۡوَزۡنَ بِالۡقِسۡطِ وَلَا
تُخۡسِرُوا الۡمِيۡزَانَ ۝ وَالۡاَرۡضَ وَضَعَهَا لِلۡاَنَامِ ۙ
فِيۡهَا فَاكِهَةٌ ۙ وَّالنَّخۡلُ ذَاتُ الۡاَكۡمَامِ ۖ ۝ وَالۡحَبُّ
ذُو الۡعَصۡفِ وَ الرَّيۡحَانُ ۚ فَبِاَىِّ اٰلَاۤءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ۝ خَلَقَ الۡاِنۡسَانَ مِنۡ صَلۡصَالٍ كَالۡفَخَّارِ ۙ
وَخَلَقَ الۡجَآنَّ مِنۡ مَّارِجٍ مِّنۡ نَّارٍ ۚ فَبِاَىِّ اٰلَاۤءِ
رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝ رَبُّ الۡمَشۡرِقَيۡنِ وَرَبُّ الۡمَغۡرِبَيۡنِ ۚ
فَبِاَىِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝ مَرَجَ الۡبَحۡرَيۡنِ
يَلۡتَقِيٰنِ ۙ بَيۡنَهُمَا بَرۡزَخٌ لَّا يَبۡغِيٰنِ ۚ فَبِاَىِّ اٰلَاۤءِ
رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝ يَخۡرُجُ مِنۡهُمَا اللُّؤۡلُؤُ وَالۡمَرۡجَانُ ۚ
فَبِاَىِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝ وَلَهُ الۡجَوَارِ الۡمُنۡشَئٰتُ
فِى الۡبَحۡرِ كَالۡاَعۡلَامِ ۚ فَبِاَىِّ اٰلَاۤءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ۝
كُلُّ مَنۡ عَلَيۡهَا فَانٍ ۖ ۚ وَّ يَبۡقٰى وَجۡهُ رَبِّكَ
ذُو الۡجَلٰلِ وَالۡاِكۡرَامِ ۚ فَبِاَىِّ اٰلَاۤءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ۝ يَسۡـئَلُهٗ مَنۡ فِى السَّمٰوٰتِ وَالۡاَرۡضِ ؕ
كُلَّ يَوۡمٍ هُوَ فِىۡ شَاۡنٍ ۚ

నిమిత్తం ఆయననే అర్థిస్తున్నాయి. ప్రతి క్షణం ఆయన ఒక
వినూత్న వైభవంతో వెలుగుతూ ఉంటాడు. 30 కాబట్టి మీరు
మీ ప్రభువు యొక్క ఏయే సామర్థ్యాలను తిరస్కరిస్తారు?
31 భూమికి భారమైన వారలారా! అతి త్వరలో మేము
తీరికగా మీ లెక్క తీసుకుంటాము మీరు మీ ప్రభువు యొక్క
ఏయే ఉపకారాలను నిరాకరిస్తారో. 33 జిన్నాతుల,
మానవుల వర్గీయులారా! మీరు గనక భూమ్యాకాశాల
పరిహద్దులు నుండి పారిపోగలిగితే, పారిపోయి చూడండి.
మీరు అలా పారిపోలేరు. దానికోసం ఎంతో శక్తి ఉంటేనే తప్ప.
34 మీ ప్రభువు యొక్క ఏయే శక్తి సామర్థ్యాలను
నిరాకరిస్తారు? 35 మీ పైకి అగ్ని జ్వాలలను, పొగను
వదలటం జరుగుతుంది. దానిని మీరు ఎదుర్కోలేరు. మీరు
మీ ప్రభువు యొక్క ఏయే శక్తిసామర్థ్యాలను
తిరస్కరించగలరు? 37 తరువాత ఆకాశం బ్రద్దలై ఎర్రని
చర్మం మాదిరిగా ఎర్రబడిపోయినప్పుడు. 38 మీరు మీ
ప్రభువు యొక్క ఏయే శక్తి సామర్థ్యాలను
తిరస్కరించగలరు? 39 ఆరోజున ఏమానవుణ్ణీ, ఏ
జిన్నాతునూ అతని పాపాలను గురించి అడిగే అవసరం
ఉండదు; 40 మీ ఇరువర్గాల వారు మీ ప్రభువు యొక్క
ఏయే ఉపకారాలను తిరస్కరిస్తారో, 41 అక్కడ నేరస్తులు
తమ ముఖాలనుబట్టే గుర్తించబడతారు. వారిని
నుదుటి జుత్తు, కాళ్ళు పట్టుకొని ఈడ్చుకుపోవటం
జరుగుతుంది. 42 మీరు మీ ప్రభువు యొక్క ఏయే శక్తి
సామర్థ్యాలను తిరస్కరించగలరు?. 43 నేరస్తులు అబద్ధమని
కొట్టిపారేస్తూ ఉండిన నరకమే ఇది. అదే నరకంలో, 44
కాగుతున్న నీళ్ల మధ్య వారు అటూఇటూ తిరుగుతూ
ఉంటారు. 45 మరి మీరు మీ ప్రభువు యొక్క ఏయే శక్తి
సామర్థ్యాలను తిరస్కరించగలరు.?

فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٣٠﴾
سَنَفْرُغُ لَكُمْ اَيُّهَ الثَّقَلٰنِ ﴿٣١﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿٣٢﴾ يٰمَعْشَرَ الْجِنِّ وَالْاِنْسِ اِنِ اسْتَطَعْتُمْ
اَنْ تَنْفُذُوْا مِنْ اَقْطَارِ السَّمٰوٰتِ وَالْاَرْضِ
فَانْفُذُوْا لَا تَنْفُذُوْنَ اِلَّا بِسُلْطٰنٍ ﴿٣٣﴾ فَبِاَيِّ اٰلَآءِ
رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٣٤﴾ يُرْسَلُ عَلَيْكُمَا شُوَاظٌ مِّنْ
نَّارٍ ۙ وَّنُحَاسٌ فَلَا تَنْتَصِرٰنِ ﴿٣٥﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿٣٦﴾ فَاِذَا انْشَقَّتِ السَّمَآءُ فَكَانَتْ وَرْدَةً
كَالدِّهَانِ ﴿٣٧﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٣٨﴾
فَيَوْمَئِذٍ لَّا يُسْئَلُ عَنْ ذَنْۢبِهٖٓ اِنْسٌ وَّلَا جَآنٌّ ﴿٣٩﴾
فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٤٠﴾ يُعْرَفُ الْمُجْرِمُوْنَ بِسِيْمٰهُمْ
فَيُؤْخَذُ بِالنَّوَاصِيْ وَالْاَقْدَامِ ﴿٤١﴾ فَبِاَيِّ اٰلَآءِ
رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٤٢﴾ هٰذِهٖ جَهَنَّمُ الَّتِيْ يُكَذِّبُ بِهَا
الْمُجْرِمُوْنَ ﴿٤٣﴾ يَطُوْفُوْنَ بَيْنَهَا وَبَيْنَ حَمِيْمٍ اٰنٍ ﴿٤٤﴾
فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٤٥﴾ وَلِمَنْ خَافَ

**వాక్యాల సంబంధం :-** ఈ వాక్యాల్లో అల్లాహ్ అనుగ్రహాలను పేర్కొనడం జరిగింది. ఒకటి ఖుర్‌ఆన్, రెండు సత్యాన్ని నిరూపించే సాక్ష్యాధారాలు, అల్లాహ్ (త) మానవున్ని ఒక్క వీర్య బిందువుతో సృష్టించి వినేవాడు, చూచే వాడుగా అనేక అనుభవాలుగలవాడుగా చేసాడు. అతని కొరకు ఏర్పాట్లన్ని చేసాడు ఆతరువాత ఏఏ అనుగ్రహాలను తిరస్కరిస్తారు అని ప్రశ్నిస్తున్నాడు.

## 1 - 45 వాక్యాల వ్యాఖ్యానం :-

1 - అలాహ్ (త) ఈ సూరహ్‌ను అర్రహ్మాన్ ద్వారా సూచించాడు. ఈ పదం అల్లాహ్ కారుణ్యమూర్తి అని నిరూపిస్తుంది. ఆతరువాత అల్లాహ్ తన అనుగ్రహాలను, వరప్రసాదాలను పేర్కొన్నాడు ఈ అనుగ్రాహాల్లో ఖుర్‌ఆన్ ప్రధానమైనది. అల్లాహ్ (త) తన దాసులపట్ల కరుణించి వారికి లాభం చేకూర్చేందుకు ఈ గ్రాంధాన్ని అవతరింపజేసాడు. అల్లాహ్ ఆదేశించిన వాటిని ఆచరించి, నిషేధించిన వాటికి దూరంగా ఉండి అల్లాహ్‌ను

తృప్తిపరచాలి.

వ్యాఖ్యాన కర్తల ప్రకారం అవిశ్వాసులు ఈ నామాన్ని వ్యతిరేకించేవారు. ఈ ఖుర్‌ఆన్ గ్రంథం మానవుల కల్పితం కాదని దీన్ని రహ్మాన్ తన దాసులైన మహమ్మద్ (స) పై అవతరింపజేసారని సెలవియ్యబడింది.
(తైసీరుర్రహ్మాన్)

3 – అల్లాహ్ (త) మానవునికి మాట్లాడే శక్తినిచ్చి మరో ఉపకారం చేసాడు దీనిద్వారా తన పరిస్థితులను, స్థితిగతులను మనోభావాలను వివరంగా వ్యక్త పరచగలడు. ఇంకా చూచే శక్తి, వినేశక్తి, బుద్ధి, తెలివితేటలు, పరికించే శక్తి, సంకల్పం మొదలైన వాటిలో ప్రతి ఒక్కటి చాలా విలువైన అనుగ్రహం మానవునికి వీటి అవసరం ఎంతైనా ఉంది.
(తైసీరుల్‌ఖుర్‌ఆన్)

5 – అంటే సూర్య చంద్రాదులు ఒక వ్యవస్థ ప్రకారం తమ తమ హద్దుల్లో పరిభ్రమిస్తున్నాయి.
(తఫసీర్ ఇబ్నె కసీర్)

9 – అంటే తూనికల్లో హెచ్చుతగ్గులు చేయకండి (ఇస్రా 35/17) సరిగ్గా తూచి ఇవ్వండి.
(ఇబ్నె కసీర్)

10 – అంటే అల్లాహ్ (త) ఆకాశాన్ని పైకప్పుగా ఎలా నిర్మించాడో అదే విధంగా భూమిని కూడా పరచి వేశాడు అందులో పర్వతాలను, కొండలను దిగ్గొట్టాడు. వీటి వల్ల మానవులు ప్రశాంతంగా జీవించగలుగుతారు. అనేక రూపాల, రంగుల, భాషల మానవులు భూమిలో అన్ని వైపుల వ్యాపించి ఉన్నారు. (తఫ్సీర్ ఇబ్నే కసీర్)

11 – ఫలాల గురించి ప్రస్తావించినపుడు ఖర్జూరాన్ని ప్రత్యేకంగా పేర్కొనడం జరిగింది. ఎందుకంటే ఇతర ఫలాలకన్నా ఖర్జూరంలో శక్తినిచ్చే పదార్థాలు చాలా ఆధికంగా ఉన్నాయి. ఖర్జూరం మరియు నీరు కలసి ఆహారంగా పని చేస్తాయి. ఆయిషహ్ (ర) ఉల్లేఖన:– ఒక్కోసారి మాఇంట్లో రెండు నెలల వరకు పొయ్యి వెలిగేది కాదు రెండు నల్లని పదార్థాలతోనే మేము సరిపెట్టుకునేవారు. (ఖర్జూరం, కుండలోని నీళ్ళు) (బుఖారీ) (తైసీరుల్ ఖుర్‌ఆన్)

13 – తన అనేక అనుగ్రహాలను గురించి ప్రస్తావించిన తర్వాత అల్లాహ్ (త) జిన్నులను, మానవులను ఉద్దేశించి మీరుమా ఏ అనుగ్రహాన్ని తిరస్కరించ గలరు. ఈ అనుగ్రహాలన్ని ఉపకారాలన్నిటిని గుర్తుంచుకొని నోటి ద్వారా, ఆచరణల ద్వారా కృతజ్ఞతలు తెలుపాలని హిత బోధ చేస్తున్నామని ఆదేశిస్తున్నాడు. మనంచూస్తున్నవి, పొందుతున్నావి. అన్ని అల్లాహ్ అనుగ్రహాలే. (తైసీరుర్రహ్మాన్)

17 – విశ్వంలో ఉన్న ప్రతి వస్తువుకు అల్లాహ్ యే ప్రభువు సూర్య చంద్రుల ఉదమాస్తనాశాలలో మానవుల కొరకు ఎన్నో లాభాలు ఉన్నాయి. కాలాలు మారటం, రుతువులు మారటం, అంటే మానవులు జిన్నులు ఏ అనుగ్రహాన్నీ తిరస్కరించలేరు.

19 – అల్లాహ్ (త) మంచినీటి, ఉప్పునిటి సముద్రాలను ఒకే సారి ప్రవహింపజేసాడు. రెండూ ఒకే సారి ప్రవహిస్తూ ఉంటాయి. కాని ఆరెండు పరస్పరం కలవవు ఒక దానిలో మంచి నీళ్ళు ఉన్నాయి. వీటిని మానవుడు త్రాగుతాడు. తన పొలాలకు, చెట్లకు వేస్తాడు రెండవ దానిలో ఉప్పునీళ్ళు ఉన్నాయి. దీనివల్ల గాలి చల్లగా ఉంటుంది చేపలు, రత్నాలు, ముత్యాలు ఇంకా విలువైన వస్తువులెన్నోలభిస్తాయి. (తైసీరుర్రహ్మాన్)

24 – అల్లాహ (త) మానవునికి ఎంత బుద్ధి బలాన్ని ఇచ్చాడంటే మానవుడు కొండల్లాంటి ఓడలు నిర్మించాడు ఇవిసముద్రాన్ని చీల్చుతూ ముందుకు సాగిపోతాయి. అంటే అసలు ఈ శక్తియుక్తులు మానవునివి కావు ఇవన్ని అల్లాహ్‌వే (తైసీరుర్రహ్మాన్)

26 – భూమిపై జీవిస్తున్న ప్రాణులెన్నో నాశనం అవుతాయి. సృష్టితాల్లో ఏవీ మిగిలి ఉండవు. కేవలం భగవంతుడు, దేవుడు, అల్లాహ్ ఒక్కడే మిగిలి ఉంటాడు. ఆయనే గొప్పవాడు, ఔన్నత్యం గలవాడు అధికారం గలవాడు మానవుడు ఈ విషయాల్ని గుర్తుంచుకోవాలి :–

1) మానవ జీవితం నిర్ణయించబడి ఉంది, అందువల్ల దాన్ని అల్లాహ్ ఆరాధనలోనే గడపాలి.
2) ప్రాపంచిక అనుగ్రహాలన్ని నాశనం అయ్యేవే. అందువల్ల అల్లాహ్‌తో సంబంధాలు కలిగి ఉండటంలోనే లాభం ఉంది.
3) కష్టాల్లో, దుఖాల్లో, సహనం పాటించాలి ఎందుకంటే ఇక్కడి సుఖాలు, దుఃఖాలు రెండూ తాత్కాలికమైనవే.
4) అల్లాహ్‌ను వదలి ఇతరుల్ని ఆరాధ్యులుగా చేసుకోరాదు. ఎందుకంటే నశించేవాడు ఆరాధ్యుడు కాలేడు.
(తైసీరుర్రహ్మాన్)

29 – ఈ వాక్యంలో అల్లాహ్ (త) తన గొప్పతనాన్ని ప్రకటిస్తున్నాడు ఆయనకు ఎవరి అవసరం లేదు. అక్కర లేని వాడు . ఇతరులందరూ ఆయన అవసరం ఉన్నవారే. ఆయన అనుగ్రహాల ద్వారా లాభంపొందుతున్నారు. ఆయన అవసరం లేనిదే జీవించనూలేరు మరణించనూలేదు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

33 – అంటే వారు అల్లాహ్ పట్టు నుండి విడిపించుకోలేరు, పారి పోలేరు. తప్పించుకొని పోనూలేరు. మరణించినా, జీవించినా అల్లాహ్ పరిధిలోనే దైవదూతలు ఏడు పంక్తుల్లో కాపలా కాస్తుంటారు. (తఫ్ సీర్ ఇబ్నె కసీర్)

35 – అవిశ్వాసులు నరకాగ్ని యొక్క హాహాకారాలు విని హతాసుతులై అటుఇటూ పారిపోవటానికి ప్రయత్నిస్తారు. కాని దైవదూతలు పంక్తుల మాదిరిగా ఉండటం చూచి తమ తమస్థానాలకు తిరిగి వచ్చి నిల్చుంటారు.
(తైసీరుర్రహ్మాన్)

39 – ప్రళయ దినం నాడు శవాలు తమ సమాధుల నుండి లేచి తీర్పుమైదానం వైపు పరిగెత్తుతుంటారు ఆరోజు మానవులను, జిన్నులను వారి పాపాల గురించి ప్రశ్నించడం జరుగుదు. ఎందుకంటే వీరందరూ తమ చిహ్నాలను బట్టి గుర్తించబడతారు. మానవులు నరకం, నరకవాసులను గుర్తు చేసుకొని తమ్మతాము సరిదిద్దుకోగలరు అంటే ఇవీ అలాహ్ అనుగ్రహాలే. (తైసీరుర్రహ్మాన్)

44 – నరకాగ్ని వేడికి నరకవాసులకు తీవ్రంగా దాహంవేసే కాగే నీటి సరస్సు వైపుకు పరిగెత్తుతారు. వారికి ఆ కాగే నీరు త్రాపించి తీసుకురావటం జరుగుతుంది. మళ్ళి దాహంవేస్తుంది మళ్ళీ అటు వైపు పరిగెడతారు. క్రమంతప్పకుండా అలాగే జరుగుతూ ఉంటంది. (తైసీరుర్రహ్మాన్)

## 46 – 78 వాక్యాల అనువాదం :-

46 తన ప్రభువు సన్నిధిలో హాజరుకావలసి ఉంటుందనే భయం కలిగి ఉండే ప్రతి వ్యక్తికి రెండు తోటలు లభిస్తాయి. 47 కనుక మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు నిరాకరిస్తారు? 48 పచ్చగా, కనులపండువుగా ఉండే కొమ్మలతో, రెమ్మలతో నిండి ఉంటాయి. 49 మీ ప్రభువు యొక్క ఏయేబహుమానాలను మీరు నిరాకరించగలరు? 50 రెండుతోటలలోనూ రెండు సెలయేర్లు ప్రవహిస్తూ ఉంటాయి. 51 మరి మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు నిరాకరించగలరు? 52 రెండు తోటలలోనూ ప్రతిపండూ రెండు విధాలుగా ఉంటుంది. 53 మీ ప్రభువు యొక్క ఏఏ బహుమానాలను మీరు తిరస్కరించగలరు? 54 స్వర్గవాసులు దళసరి పట్టు వస్త్రపు అంచుగల తివాచీలపై దిండ్లకు ఆనుకుని ఆసీనులై ఉంటారు. ఆ తోటలలోని చెట్ల కొమ్మలు పండ్లతో వంగిపోయి ఉంటాయి. 55 మీ ప్రభువు యొక్క ఏయే

مَقَامَ رَبِّهٖ جَنَّتٰنِ ﴿٤٦﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٤٧﴾
ذَوَاتَآ اَفْنَانٍ ﴿٤٨﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٤٩﴾
فِيْهِمَا عَيْنٰنِ تَجْرِيٰنِ ﴿٥٠﴾ فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا
تُكَذِّبٰنِ ﴿٥١﴾ فِيْهِمَا مِنْ كُلِّ فَاكِهَةٍ زَوْجٰنِ ﴿٥٢﴾
فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٥٣﴾ مُتَّكِـِٕيْنَ عَلٰى فُرُشٍۢ
بَطَآئِنُهَا مِنْ اِسْتَبْرَقٍ ؕ وَجَنَا الْجَنَّتَيْنِ دَانٍ ﴿٥٤﴾
فَبِاَيِّ اٰلَآءِ رَبِّكُمَا تُكَذِّبٰنِ ﴿٥٥﴾ فِيْهِنَّ قٰصِرٰتُ

బహుమానాలను మీరు తిరస్కరించగలరు? 56 ఈ మహాభాగ్యాల మధ్య సిగ్గులొలికే చూపులు గల సుకన్యలు ఉంటారు. ఈ స్వర్గవాసులకు పూర్వం వారిని ఏమానవుడుగానీ, ఏ జిన్నాతుగానీ తాకి ఉండలేదు. 57 కనుక మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు నిరాకరించగలరు? 58 వారు కెంపుల, ముత్యాల మాదిరిగా ఎంతో అందంగా ఉంటారు. 59 మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు తిరస్కరించగలరు? 60 సత్కార్యానికి ప్రతిఫలం సత్కార్యం కాక మరేమవుతుంది? 61 కనుక మీ ప్రభువు యొక్క ఏయే లక్షణాలను మీరు తిరస్కరించగలరు? 62 ఆ రెండు తోటలు కాకుండా మరో రెండు తోటలు కూడా ఉంటాయి. 63 మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు తిరస్కరించగలరు? 64 అవిదట్టమైన ముదురు పచ్చని తోటలు. 65 మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు తిరస్కరిస్తారు? ఆరెండు వాటలలో రెండు చెలములు పొంగిపొర్లుతూ ఉంటాయి. వాటిలో పండ్లూ ఫలాలూ, ఖర్జూరాలూ, దానిమ్మకాయలూ పుష్కలంగా ఉంటాయి. 72 మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు తిరస్కరించగలరు? 73 ఈ మహాభాగ్యాల మధ్య శీలవతులూ, సౌందర్యవతులూ అయిన భార్యలు ఉంటారు. 74 మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు నిరాకరించగలరు? గుడారాలలో సురక్షితంగా ఉంచబడిన సుందరీమణులు ఉంటారు. 75 మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు తిరస్కరించగలరు? ఈ స్వర్గవాసులకు పూర్వం ఏమానవుడు గాని, ఏజిన్నాతుగానీ తాకి ఉండలేదు మీరు మీ ప్రభువు యొక్క ఏవో అనుగ్రహాలను తిరస్కరిస్తారు? ఆ స్వర్గవాసులు ఆకుపచ్చని తివాచీలపై, అందమైన, విలువైన పరుపులపై దిండ్లకు ఆనుకొని ఆసీనులై ఉంటారు. 77 మీ ప్రభువు యొక్క ఏయే బహుమానాలను మీరు తిరస్కరిస్తారు? 78 మహామహిమాన్వితుడూ, దయామయుడూ అయిన నీ ప్రభువు పేరు ఎంతో శుభకరమైనది.

الطَّرْفِ لَمْ يَطْمِثْهُنَّ إِنْسٌ قَبْلَهُمْ وَلَا جَانٌّ ۝
فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝ كَأَنَّهُنَّ الْيَاقُوتُ
وَالْمَرْجَانُ ۝ فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝
هَلْ جَزَاءُ الْإِحْسَانِ إِلَّا الْإِحْسَانُ ۝ فَبِأَيِّ
آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝ وَمِنْ دُونِهِمَا
جَنَّتَانِ ۝ فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝
مُدْهَامَّتَانِ ۝ فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝
فِيهِمَا عَيْنَانِ نَضَّاخَتَانِ ۝ فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا
تُكَذِّبَانِ ۝ فِيهِمَا فَاكِهَةٌ وَنَخْلٌ وَرُمَّانٌ ۝
فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝ فِيهِنَّ خَيْرَاتٌ
حِسَانٌ ۝ فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝ حُورٌ
مَقْصُورَاتٌ فِي الْخِيَامِ ۝ فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا
تُكَذِّبَانِ ۝ لَمْ يَطْمِثْهُنَّ إِنْسٌ قَبْلَهُمْ وَلَا جَانٌّ ۝
فَبِأَيِّ آلَاءِ رَبِّكُمَا تُكَذِّبَانِ ۝ مُتَّكِئِينَ عَلَىٰ
رَفْرَفٍ خُضْرٍ وَعَبْقَرِيٍّ حِسَانٍ ۝ فَبِأَيِّ آلَاءِ
رَبِّكُمَا تُكَذِّبَانِ ۝ تَبَارَكَ اسْمُ رَبِّكَ ذِي الْجَلَالِ
وَالْإِكْرَامِ ۝

## వాక్యాల సంబంధం :-

వెనుకటి వాక్యాల్లో అల్లాహ్ (త) అనుగ్రహాలను గురించి పేర్కొనడం జరిగింది. ఈ వాక్యాల్లో అల్లాహ్ విచారణపట్ల భయపడేవారికి రెండు వనాలు ఉన్నాయని పేర్కొన బడింది. అ తోటలు కళకళలాడుతూ ఉంటాయి. వాటిలో సెలయేర్లు పారుతూ ఉంటాయి ఇంకా ఇతర అనుగ్రహాలను, కూడా పేర్కొనడం జరిగింది.

**46 - 78 వాక్యాల వ్యాఖ్యానం :-**

46 - పైవాక్యాల్లో అల్లాహ్ (త) ఇహలోకంలో ఇచ్చిన అనుగ్రహాలను గుర్తుచేసాడు. ఈ వాక్యాల్లో తాను ప్రసాదించనున్న కొన్ని అనుగ్రహాలను గుర్తు చేస్తున్నాడు వీటిని తన దాసులకు స్వర్గంలో ప్రసాదిస్తాడు. ఇటువంటి వారు ఇహలోకంలో దైవభీతి పరులై, విధేయులై జీవించేవారు దైవవిచారణకు భయపడే వారికీ, విధులను నిర్వర్తించే వారికి, పాపాలకు దూరంగా ఉండే వారికి రెండు స్వర్గాలు ఇస్తానని వాగ్దానంచేస్తున్నాడు ఒకటి సత్కార్యాలు చేసినందుకు, రెండనది పాపాలకు దూరంగా ఉండి నందుకు ఒక దాని పేరు జన్నతు అద్న్ రెండవ దాని పేరు జన్నతున్నయీమ్. (తైసీరుర్రహ్మాన్)

54 - స్వర్గంలోని పడకలు చాలా ఆహ్లాదకరంగా, ఎంతో విలాసవంతంగా ఉంటాయి. ఇవే కాక స్వర్గవాసులకొరకు ఎన్నో సుఖభోగాలు ఉన్నాయి ఫలాలను పండను తినే ఉద్దేశ్యం కలిగినపుడు వాటి చెట్లు దగ్గరకు వచ్చేస్తాయి. అక్కడ అల్లాహ్‌కు తప్ప మరెవరికీ తెలియని భోగ భాగ్యాలు ఉంటాయి. (సూరతుస్సజ్‌దహ్మాన్) చూడండి. (తైసీరుర్రహ్మాన్)

56 - 57 - అంటే అక్కడ అతి సుందరమైన కన్యలు, సిగ్గులొలుకుతూ తమ భర్తలకు స్వాగతం పలుకుతారు. వీరు స్వర్గంలో తమ భర్తలను తప్ప ఇతరులెవరినీ అందగాళ్ళుగా భావించరు. వారి భర్తలు తప్ప ఇతరులెవ్వరూ వారిని పొందటంగానీ, చూడటంగానీ జరుగుదు. (తఫ్‌సీర్‌ఇబ్నెకసీర్)

62 - పైన పేర్కొన్న స్వర్గాలే కాక మరో రెండు స్వర్గాలు కూడా ఉన్నాయి. అవి జన్నతుల్ ఫిర్‌దౌస్, జన్నతుల్ నూవా అంటే మానవుడు దైవం ప్రసాదించిన ఏ అనుగ్రహాన్నీ తిరస్కరించలేడు. (తైసీరుర్రహ్మాన్)

70 - 71 - అంటే స్వర్గంలో అతి సందరమైన, సుగుణవంతురాలైన సంతోష పరిచే కన్యలు ఉంటారు. ఒక హదీసు ప్రకారం ఈ కన్యలు కవిత్వాలు చదువుతారు. వాటిలో మేము గుణవతులమని, సందరాంగులమని మమ్మల్ని మా భర్తలకొరకు సృష్టించటం జరిగిందని విన్నవించుకుంటారు (తఫ్‌సీర్ ఇబ్నే కసీర్)

76 - 77 - స్వర్గంలోని తోటలు, ఉద్యానవనాలు, విలాసవస్తువులు ప్రతీదీ ఆకుపచ్చగా, పశుపుపచ్చగా ఉంటాయి. ఇవి ఎంత ఆహ్లాదకరంగా ఉంటాయంటే వీటిని ప్రాపంచిక విలాసవస్తువులతో పోల్చలేము. (తఫ్ సీర్ ఇబ్నే కసీర్)

78 - దైవం పేరు అల్లాహ్ అంటే దేవుడు. దేవునికి రహ్మాన్ అని కూడా పేరు ఉంది. అంటే కరుణామయుడు అని అర్థం. ఉన్న ఇతర పేర్లన్ని అయన గుణాలను తెలుపుతాయి. అంటే అల్లాహ్ గౌరవనీయుడూ ఇతరులను గౌరవించేవాడు, ఉపకారం చేపేవాడు (తైసీరుర్రహ్మాన్)

**సూరతుల్ వాఖిఅహ్ పరిచయం :-**

ఈ సూరహ్‌మక్కాలో అవతరించింది ఇందులో 94 వాక్యాలు 3 రుకూలు ఉన్నాయి. ఇందులో తీర్పు దినం తప్పకుండా రాబోతుందని ఇందుల్లో ఎటువంటి అనుమానానికి తావులేదని ఖురైష్ అహంకారులను హెచ్చరించడం జరిగింది. ఆరోజు మంచి చెడులను, ధర్మాన్ని అధర్మాన్ని తూయటం జరుగుతుంది మంచి చేసిన వారు స్వర్గంలో, చెడుకుపాల్పడిన వారు నరకంలో ప్రవేశిస్తారు.

**1 - 56 వాక్యాల అనువాదం :-**

బిస్మిల్లాహిర్రహ్‌మానిర్రహీమ్

1 సంభవించనున్న ఆ సంఘటన సంభవించినప్పుడు, 2 దాని సంభవాన్ని ఎవరూ ధిక్కరించలేరు. 3 అది తారుమారు చేసివేసే అపద అవుతుంది. 4 భూమి మొత్తం

بِسْمِ اللَّهِ الرَّحْمَٰنِ الرَّحِيمِ

إِذَا وَقَعَتِ الْوَاقِعَةُ ۝ لَيْسَ لِوَقْعَتِهَا كَاذِبَةٌ ۝

خَافِضَةٌ رَّافِعَةٌ ۝ إِذَا رُجَّتِ الْأَرْضُ رَجًّا ۝

అప్పుడు ఒక్క సారిగా తీవ్రంగా ఊపివేయబడుతుంది.
5 పర్వతాలు చెదరిపోయిన 6 ధూళిరేణువుల్లా
తునాతునకలైపోతాయి. 7 మీరు అప్పుడు
మూడువర్గాలుగా విడిపోతారు; 8 కుడిపక్షంవారు;
కుడిపక్షం వారి ని గురించి ఏమనాలి. 9 ఎడమ పక్షంవారు;
ఎడమ పక్షంవారిని గురించి ఏమనాలి. 10 ముందు వారైతే
ముందున్నవారే. 11 వారే సన్నిహితులు, 12 సకల
భోగభాగ్యాలతో నిండి ఉన్న స్వర్గవనాలలో ఉంటారు. 13
వారిలో ముందువారి నుండి చాలా మంది ఉంటారు, 14
వెనుక వారి నుండి తక్కువ మంది ఉంటారు. 15 బంగారు
దారాలతో అల్లిన ఆసనాలపై దిండ్లకు అనుకొని 16
ఎదురెదురుగా కూర్చుండి ఉంటారు. 17 వారి
సమావేశాలలో నిత్య బాల్యంకల బాలురు, 18 మధువు
ప్రవహించే చెలమనుండి నింపిన మధుపాత్రలు, గిన్నెలు,
గాజుగ్లాసులు కూజాలు తీసుకొని తిరుగుతూ ఉంటారు.
19 దానిని త్రాగటం వల్ల వారి తల తిరగటం కాని, వారికి
బుద్ధిమాంద్యం కలగటం గాని జరగదు. 20 వారు వారి
ముందు వారికి ఇష్టమైన రకరకాల రుచికరమైన పండ్లను
ఉంచుతారు, 21 ఇష్టమైన దానిని తీసుకోవటానికి; పక్షుల
మాంసాన్ని ఉంచుతారు. 22 వారి కొరకు అందమైన
కళ్ళుగల 'హూర్'లు (రమణీయులు) ఉంటారు. 23
వారు దాచిపెట్టిన ఆణిముత్యాల్ల ఎంతో అందంగా
ఉంటారు. 24 ఇదంతా వారు ప్రపంచంలో చేస్తూ వచ్చిన
కర్మలకు ప్రతిఫలంగా వారికి లభిస్తుంది. 25 అక్కడ వారు
పనికి మాలిన విషయాలు గానీ, అపరిశుద్ధవచనాలు గానీ
వినరు. 26 ఏ విషయం అయినా, సరిగానే, నవ్యముగానే
ఉంటుంది. 27 ఇక కుడిపక్షంవారు; 28 కుడిపక్షంవారిని
గురించి ఏమనాలి. 29 వారు ముళ్ళు లేని రేగుచెట్లు, 30
అరటి పండ్లగెలలు, 31 దూరంగా వ్యాపించి ఉండే నీడలు,
32 ఎల్లప్పుడూ ప్రవహించే నీరు, 33 ఎన్నటికి అంతంకాని,
నిరాటంకంగా లభించే అసంఖ్యాకమైన పండ్లు 34 మరియు
ఎత్తైన ఆసనాలు వీటి మధ్య ఉంటారు. 35 వారి భార్యలను
మేము ప్రత్యేకంగా సరిక్రొత్త పంథాలో సృష్టిస్తాము, 36
వారిని కన్యలుగా చేస్తాము. 37 వారు తమ భర్తలను
అమితంగా ప్రేమిస్తారు, వయస్సులో సమంగా ఉంటారు.
38 ఇదంత కుడిపక్షం వారికొరకు. 39 వారిలో
ముందువారు చాలామంది ఉంటారు, 40 వెనుక వారు
కూడా చాలామంది ఉంటారు. 41 వ్యతిరేక పక్షంవారు;

وَّ بُسَّتِ الْجِبَالُ بَسًّا ۝ فَكَانَتْ هَبَآءً مُّنْۢبَثًّا ۝
وَّكُنْتُمْ اَزْوَاجًا ثَلٰثَةً ۝ فَاَصْحٰبُ الْمَيْمَنَةِ ۙ
مَآ اَصْحٰبُ الْمَيْمَنَةِ ۝ وَاَصْحٰبُ الْمَشْــَٔمَةِ ۙ
مَآ اَصْحٰبُ الْمَشْــَٔمَةِ ۝ وَالسّٰبِقُوْنَ السّٰبِقُوْنَ ۝
اُولٰٓئِكَ الْمُقَرَّبُوْنَ ۝ فِىْ جَنّٰتِ النَّعِيْمِ ۝
ثُلَّةٌ مِّنَ الْاَوَّلِيْنَ ۝ وَقَلِيْلٌ مِّنَ الْاٰخِرِيْنَ ۝
عَلٰى سُرُرٍ مَّوْضُوْنَةٍ ۝ مُّتَّكِـِٔيْنَ عَلَيْهَا مُتَقٰبِلِيْنَ ۝
يَطُوْفُ عَلَيْهِمْ وِلْدَانٌ مُّخَلَّدُوْنَ ۝ بِاَكْوَابٍ
وَّاَبَارِيْقَ ۙ وَكَاْسٍ مِّنْ مَّعِيْنٍ ۝ لَّا يُصَدَّعُوْنَ
عَنْهَا وَلَا يُنْزِفُوْنَ ۝ وَفَاكِهَةٍ مِّمَّا يَتَخَيَّرُوْنَ ۝
وَلَحْمِ طَيْرٍ مِّمَّا يَشْتَهُوْنَ ۝ وَحُوْرٌ عِيْنٌ ۝
كَاَمْثَالِ اللُّؤْلُؤِ الْمَكْنُوْنِ ۝ جَزَآءًۢ بِمَا كَانُوْا
يَعْمَلُوْنَ ۝ لَا يَسْمَعُوْنَ فِيْهَا لَغْوًا وَّلَا تَاْثِيْمًا ۝
اِلَّا قِيْلًا سَلٰمًا سَلٰمًا ۝ وَاَصْحٰبُ الْيَمِيْنِ ۙ مَآ
اَصْحٰبُ الْيَمِيْنِ ۝ فِىْ سِدْرٍ مَّخْضُوْدٍ ۝ وَّطَلْحٍ
مَّنْضُوْدٍ ۝ وَّظِلٍّ مَّمْدُوْدٍ ۝ وَّمَآءٍ مَّسْكُوْبٍ ۝ وَّ
فَاكِهَةٍ كَثِيْرَةٍ ۝ لَّا مَقْطُوْعَةٍ وَّلَا مَمْنُوْعَةٍ ۝
وَّفُرُشٍ مَّرْفُوْعَةٍ ۝ اِنَّآ اَنْشَاْنٰهُنَّ اِنْشَآءً ۝
فَجَعَلْنٰهُنَّ اَبْكَارًا ۝ عُرُبًا اَتْرَابًا ۝ لِّاَصْحٰبِ
الْيَمِيْنِ ۝ ثُلَّةٌ مِّنَ الْاَوَّلِيْنَ ۝ وَثُلَّةٌ مِّنَ
الْاٰخِرِيْنَ ۝ وَاَصْحٰبُ الشِّمَالِ ۙ مَآ اَصْحٰبُ
الشِّمَالِ ۝

42 వ్యతిరేక పక్షంవారిని గురించి ఏమని చెప్పాలి. 43 వారు వడగాలి. మధ్య సలసలకాగే నీటిలో, 44 నల్లని పొగల నీడలో ఉంటారు. 45 అది చల్లగానూ ఉండదు, సుఖంగానూ ఉండదు. 46 ఈ గతి పట్టకముందు వారు సంపన్నులుగా ఉండేవారు, 47 చెప్పినా వినకుండా మూర్ఖంగా మహాపాపాలు చేస్తూఉండేవారు. 48 వారు ఇలా అనేవారు, ''మేము మరణించి మట్టిగా మారిపోయినప్పుడు, అస్థిపంజరంగా అయి పోయినప్పుడు, మళ్లీ లేపబడతామా? 49 పూర్వం గతించిన మా తాతముత్తాతలు కూడా లేపబడతారా?'' 50 ప్రవక్తా! వారితో ఇలా అను, ''నిశ్చయంగా గతించినవారు, తరువాత వారు, 51 అందరూ ఒక రోజున తప్పకుండా సమావేశపరచబడతారు. దాని నిర్ణయించబడి ఉంది.'' 52 మార్గభ్రష్టులారా! తిరస్కారులారా! 55 మీరు జఖ్ఖూమ్ చెట్టును ఆహారంగా తింటారు. 54 దానితోనే మీరు మీకడుపులను నింపుకుంటారు. 55 ఆపై సలసలకాగే నీటిని దాహండున్నఒంటెల మాదిరిగా త్రాగుతారు. 56 తీర్పు దినంనాడు వీరికి లభించే ఆతిధ్యపు పదార్థాలు ఇవి.

فِيْ سَمُوْمٍ وَّحَمِيْمٍ ۙ وَّظِلٍّ مِّنْ
يَّحْمُوْمٍ ۙ لَّا بَارِدٍ وَّلَا كَرِيْمٍ ۝ اِنَّهُمْ كَانُوْا
قَبْلَ ذٰلِكَ مُتْرَفِيْنَ ۚ وَكَانُوْا يُصِرُّوْنَ
عَلَى الْحِنْثِ الْعَظِيْمِ ۚ وَكَانُوْا يَقُوْلُوْنَ ۙ اَئِذَا
مِتْنَا وَكُنَّا تُرَابًا وَّعِظَامًا ءَاِنَّا لَمَبْعُوْثُوْنَ ۙ
اَوَاٰبَآؤُنَا الْاَوَّلُوْنَ ۝ قُلْ اِنَّ الْاَوَّلِيْنَ وَ
الْاٰخِرِيْنَ ۙ لَمَجْمُوْعُوْنَ ۙ اِلٰى مِيْقَاتِ يَوْمٍ
مَّعْلُوْمٍ ۝ ثُمَّ اِنَّكُمْ اَيُّهَا الضَّآلُّوْنَ الْمُكَذِّبُوْنَ ۙ
لَاٰكِلُوْنَ مِنْ شَجَرٍ مِّنْ زَقُّوْمٍ ۙ فَمَالِـُٔوْنَ
مِنْهَا الْبُطُوْنَ ۚ فَشٰرِبُوْنَ عَلَيْهِ مِنَ
الْحَمِيْمِ ۚ فَشٰرِبُوْنَ شُرْبَ الْهِيْمِ ۝ هٰذَا
نُزُلُهُمْ يَوْمَ الدِّيْنِ ۝ نَحْنُ خَلَقْنٰكُمْ فَلَوْلَا

<u>వాక్యాల సంబంధం :-</u> తీర్పు దినం రాబోతున్నదని ఇందులో ఎలాంటి అనుమానం లేదని, ఆనాడు మంచీ చెడు, ధర్మం అధర్మం, సత్యం అసత్యం అన్ని వేరు చేయబడుతాయని, ఆరోజు ప్రజలు మూడు వర్గాలుగా విభజించబడుతారన్నీ పేర్కొనటం జరిగింది.

<u>1- 56 వాక్యాల వ్యాఖ్యానం :-</u>

1 – అంటే తీర్పు దినం తప్పకుండా వస్తుంది ఇందులో ఎటువంటి అనుమానమూ లేదు. (తైసీరుర్రహ్మాన్)

5 – అంటే భూమంతా కంపిస్తుంది. పర్వతాలు, కొండలు తమ పట్టుతప్పుతాయి. పరస్పరం ఢీ కొని మట్టిరేణువుల్లా మారి సోతాయి వాటిని గాలి ఎగరేసుకు పోతుంది. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

7 – ఆరోజు ప్రజలందరుమూడు వర్గాలుగా విడిపోతారు.

1) స్వర్గవాసులు 2) నరకవాసులు 3) సన్నిహితులు. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

10 – అంటే సన్నిహితులు. ప్రవక్తల సందేశాన్ని స్వీకరించడంలో, సత్కార్యాల్లో పోటీ పడేవారు మస్జిదుల్లో అందరి కంటే ముందు వెళ్ళేవారు, జిహాద్‌లో అందరికంటే మందు పాల్గొనే వారు. (తఫ్సిర్ ఇబ్నె కసీర్)

11 - 12 - వీరు అందరికంటే సనిహితంగా ఉంటారు. స్వర్గ విలాసాల్లో ఉంటారు. ఇబ్నె ఉమర్ ఉల్లేఖన ప్రకారం :- దైవదూతలు అల్లాహ్ తో నీవు మానవులకు భూలోక జీవితాన్ని ప్రసాదించావు మరి మాకోసం పరలోకాన్ని ప్రసాదించు ''అని విన్నవించుకున్నారు. ఇలా మూడు సార్లు ప్రార్థించారు. అప్పుడు అల్లాహ్ (త) మా చేతులతో చేసిన వాడిని కేవలం ఒక్క ఆదేశం ద్వారా సృష్టించిన వారిలా చేయను అని సమాధానం ఇచ్చాడు.

(ఇబ్నె అబీ హాతిమ్) (తఫ్ సీర్ ఇబ్నే కసీర్)

13 – సన్నిహితుల సంఖ్య అధికంగా ఉంటుంది అందులో ప్రవక్త అనుచర సంఘంలోని సంఖ్య అల్పంగా ఉంటుంది. (తైసీరుర్రహ్మాన్)

17 – స్వర్గ వాసులచుట్టూ బాల సేవకులుగా తిరుగుతుంటారు. వీరు చనిపోయిన పసి పిల్లలు అయి ఉంటారు. లేదా అవిశ్వాసుల బిడ్డలై ఉంటారు. లేదా స్వర్గవాసుల సేవకోసం వారిని సృష్టించటం జరుగుతుంది. ఈ బాలురు రకరకాల మధుపాత్రలను అందిస్తూ ఉంటారు ఈపానియాల వల్ల మత్తుగానీ, అనారోగ్యం గానీ రావటం ఉండదు. (తైసీరుర్రహ్మాన్)

23 – అంటే ఆకన్యలు మాత్యాల్లా, రత్నాల్లా ఉంటారు. తెల్లని గ్రుడ్లలా ఉంటారు. (తఫ్‌సీర్ ఇబ్నేకసీర్)

24 – విశ్వాసుల ఒక వర్గం ఉంటుంది స్వర్గవాసులలో సగంమంది ముహమ్మద్ (స) అను సంఘం నుండే ఉంటారు. (ముస్లిం)

45,46 – వీరు ప్రాపంచిక బోగవిలాసాల్లోనిమగ్నమయి ఉండేవారు. సత్యాన్ని తిరస్కరించేవారు అన్యాయంగా ప్రవర్తించేవారు. మహాపాపాలకు ఒడిగట్టేవారు. అవిశ్వాసాన్ని, సాటికల్పించటాన్ని ప్రోత్సహించేవారు. (తఫ్‌సీర్ ఇబ్నే కసీర్)

52 – రాకాసిజేముడు చెట్టు, ఇది చాలా చేదుగా ఉంటుంది. విషపురితమైనదిగా ఉంటుంది. ఇది శరీరానికి తగిలితే మొటిమలు, పుళ్ళు అయిపోతాయి. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

56 – తీర్పు దినం నాడు పాపాత్ములకు నరకంలో గొప్ప ఆతిధ్యం ఇవ్వ బడుతుంది అనేక విధాలుగా వారిని హింసించడం జరుగుతుంది. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

**57 – 96 వాక్యాల అనువాదం :-**

57 మేము మిమ్మల్ని సృష్టించాము, మరెందుకు మీరు ఈ విషయాన్ని ధ్రువీకరించరు? 58 ఎప్పుడైనా మీరు ఇలా ఆలోచించారా; మీరు విడిచే ఈ రేతస్సుతో 59 బిడ్డను మీరు తయారుచేస్తారా లేక దానిని సృష్టించేవారము మేమా? 60 మేము మీ మధ్య మరణాన్ని విభజించాము, మీ రూపాలను మార్చివేసి, 61 మీరు ఎరుగని మరో రూపంలో మిమ్మల్ని సృష్టించే విషయంలో మేము బలహీనులము కాము. 62 మీ మొదటి పుట్టుకను గురించి మీకు తెలిసే ఉంది. మరెందుకు మీరు గుణపాఠం నేర్చుకోరు? 63 ఎప్పుడైనా మీరు ఇలా ఆలోచించారా మీరు నాటే ఈ విత్తనాలతో 64 పొలాలను మీరు పండిస్తారా లేక వాటిని పండించేవారము మేమా? 65 మేము తలచుకుంటే ఈపంట పొలాలను పొట్టుగా చేసి వేస్తాము. 66 అప్పుడు మీరు, ''మేము చాలా నష్టంలో పడిపోయామని, 67 అసలు మా అదృష్టమే కాలి పోయిందని'' రకరకాలుగా మాటలు చెప్పుకుంటారు. 68 ఎప్పుడైనా మీరు కళ్ళు తెరచి చూశారా; మీరు త్రాగే ఈ **నీటిని మబ్బులనుండి మీరు కురిపించారా లేక దానిని** కురిపించే వారముమేమా? 70 మేము తలచుకుంటే దానిని **ఎంతో ఉప్పుగా ఉండేలా చేయగలము. అలాంటప్పుడు**

تُصَدِّقُوْنَ ۞ اَفَرَءَيْتُمْ مَّا تُمْنُوْنَ ۞ ءَاَنْتُمْ
تَخْلُقُوْنَهٗٓ اَمْ نَحْنُ الْخٰلِقُوْنَ ۞ نَحْنُ قَدَّرْنَا
بَيْنَكُمُ الْمَوْتَ وَمَا نَحْنُ بِمَسْبُوْقِيْنَ ۞ عَلٰٓى اَنْ
نُّبَدِّلَ اَمْثَالَكُمْ وَنُنْشِئَكُمْ فِيْ مَا لَا تَعْلَمُوْنَ ۞
وَلَقَدْ عَلِمْتُمُ النَّشْاَةَ الْاُوْلٰى فَلَوْلَا تَذَكَّرُوْنَ ۞
اَفَرَءَيْتُمْ مَّا تَحْرُثُوْنَ ۞ ءَاَنْتُمْ تَزْرَعُوْنَهٗٓ اَمْ
نَحْنُ الزّٰرِعُوْنَ ۞ لَوْ نَشَآءُ لَجَعَلْنٰهُ حُطَامًا
فَظَلْتُمْ تَفَكَّهُوْنَ ۞ اِنَّا لَمُغْرَمُوْنَ ۞ بَلْ نَحْنُ
مَحْرُوْمُوْنَ ۞ اَفَرَءَيْتُمُ الْمَآءَ الَّذِيْ تَشْرَبُوْنَ ۞
ءَاَنْتُمْ اَنْزَلْتُمُوْهُ مِنَ الْمُزْنِ اَمْ نَحْنُ الْمُنْزِلُوْنَ ۞
لَوْ نَشَآءُ جَعَلْنٰهُ اُجَاجًا فَلَوْلَا تَشْكُرُوْنَ ۞

افرءيتم النار التي تورون ۝ ءانتم انشاتم
شجرتها ام نحن المنشـون ۝ نحن جعلنها
تذكرة ومتاعا للمقوين ۝ فسبح باسم
ربك العظيم ۝ فلا اقسم بموقع النجوم ۝
وانه لقسم لو تعلمون عظيم ۝ انه لقران
كريم ۝ في كتب مكنون ۝ لا يمسه الا
المطهرون ۝ تنزيل من رب العلمين ۝
افبهذا الحديث انتم مدهنون ۝ وتجعلون
رزقكم انكم تكذبون ۝ فلولا اذا بلغت
الحلقوم ۝ وانتم حينئذ تنظرون ۝ ونحن
اقرب اليه منكم ولكن لا تبصرون ۝ فلولا
ان كنتم غير مدينين ۝ ترجعونها ان كنتم
صدقين ۝ فاما ان كان من المقربين ۝
فروح وريحان وجنت نعيم ۝ واما ان
كان من اصحب اليمين ۝ فسلم لك من
اصحب اليمين ۝ واما ان كان من المكذبين
الضالين ۝ فنزل من حميم ۝ وتصلية
جحيم ۝ ان هذا لهو حق اليقين ۝ فسبح
باسم ربك العظيم ۝

మీరు కృతజ్ఞులై ఎందుకు ఉండరు? 71 మీరు రాజేసే అగ్నిని గురించి ఎప్పుడైనా ఆలోచించారా? 72 దానికి సంబంధించిన వృక్షాన్ని మీరు సృష్టించారా లేక దానిని సృష్టించిన వారము మేమా? 73 మేము దానిని జ్ఞాపకసాధనంగాను, అవసరం ఉన్న వారికొరకు ప్రయోజనకారి గాను చేశాము. 74 కనుక ఓ ప్రవక్తా! మహోన్నతుడైన నీ ప్రభువు నామాన్ని స్మరించు. 75 కనుక ఎంత మాత్రం కాదు, నక్షత్రాల స్థానాలు, సాక్షిగా చెబుతున్నాను; 76 మీరు తెలుసుకుంటే, ఇది చాలా పెద్ద ప్రమాణం; 77 ఇది ఒక మహోన్నతమైన ఖురాన్; 78 ఒక సురక్షితమైన గ్రంథంలో వ్రాయబడి ఉంది. 79 దానిని పరిశుద్ధులు తప్ప మరెవరూతాకలేరు. 80 ''ఇది సకల లోకాల ప్రభువు అవతరింపజేసినటువంటిది. 81 అయినా మీరు ఈ వాణిని తేలిక తీసుకుంటారా? 82 ఈ మహాభాగ్యాన్ని తిరస్కరించటమే మీరు మీ జీవనోపాధిగా చేసుకున్నారా? 83 ఇక మీరు గనక ఎవరికీ బానిస కాకపోతే, ఈ అభిప్రాయంలో మీరు గనక సత్యవంతులే అయితే, 84 చనిపోయే వాడి ప్రాణంగొంతులోకి వచ్చినప్పుడు, 85 అతడు చనిపోతున్నాడని మీరు కళ్లారా చూస్తూ ఉంటారు, 86 ఆ సమయంలో పోయే ప్రాణాన్ని మీరు తిరిగి ఎందుకు తీసుకురాలేరు? 87 అప్పుడు మీకంటే మేము అతనికి చాల దగ్గరలో ఉంటాము, కాని మీకు కనిపించము. 88 తరువాత ఆ చనిపోయే మనిషి సాన్నిధ్యులలోని వాడైతే, 89 అతని కొరకు సుఖం, మంచి ఆహారం, మహాభాగ్యాలతో నిండి ఉన్న స్వర్గం ఉంటాయి. 90 ఒకవేళ అతడు కుడి పక్షంలోనివాడి ఉంటే. 91 నీకు శాంతి కలుగుగాక ! నీవు కుడి పక్షంలోని వాడవు అని అని అతనికి స్వాగతం పలకబడుతుంది. ౯ ఒకవేళ అతడు తిరస్కరించే మార్గభ్రష్టులలోనివాడై ఉంటే, 93 అతనికి ఇవ్వబడే ఆతిథ్యం సలసలకాగే నీరు 94 మరియు నరకంలోకి విసరవేయటం 95 ఇదంతా తిరుగులేని సత్యం, 96 కనుక ప్రవక్తా! మహోన్నతుడైన నీప్రభువు పేరును స్తుతించు.

<u>వాక్యాల సంబంధం :-</u> గతవాక్యాల్లో తీర్పు దినంనాడు ప్రజలు మూడు వర్గాలుగా విభజించబడుతారు. అని పేర్కొనడం జరిగింది ఈ వాక్యాల్లో మీ ప్రవర్తన మారక పోతే అస్‌హాబు షిమాల్‌కి పట్టిన గతే మీకు పడుతుందని ఖురైష్ ప్రజలకు హెచ్చరించడం జరిగింది. ఈ విషయాన్ని బలపరిచే సాక్షాధారాలను, సూచనలను కూడా పేర్కొనటం జరిగింది. వీటిని కేవలం అహంకారులే తిరస్కరిస్తారు. దీనికి తోడుగా ఖుర్‌ఆన్ ప్రత్యేకతను, గొప్పతనాన్ని షైతాన్

నుండి భద్రంగా ఉందని, దీన్ని తిరస్కరించి ఆపదలు, ఇక్కట్లు కొని తెచ్చుకోవద్దని హితబోధచేస్తూ హెచ్చరించబడింది.

**57 – 96 వాక్యాల వ్యాఖ్యానం :-**

57 – అవిశ్వాసులు పరలోకాన్ని, ప్రళయాన్ని, తీర్పుదినాన్ని తిరస్కరించేవారు. దానికి అల్లాహ్ మీరు ఏమీ లెనప్పుడు మేము మిమ్మల్నీ సృష్టించాము. అలాంటిది మరి ఇప్పుడెందుకు సృష్టించలేము? మళ్ళీ సృష్టించటం చాలా సులువు మరి మికెందుకు అర్థంకాదు ?

60 – చావును మీలోని ప్రతి ఒక్కరికీ తప్పని సరిగా విధించాము. ఇది మీరు మా అధీనంలోనే ఉన్నారని, అనవసరంగా మీరు సృష్టించబడలేదని, మిమ్మల్ని మళ్ళీ తిరిగి లేపటం జరుగుతుందని మిమ్మల్ని విచారించటం జరుగుతుందని నిరూపిస్తుంది. (తైసీరుర్రహ్మాన్)

68 – మీరు త్రాగే మంచి నీటిని మేమే కురిపిస్తామని, దాన్ని మీరు అనేక విధాలుగా ఉపయోగిస్తారని, దీన్ని మీరు అంగీకరిస్తారని, మరి ఏకత్వాన్ని ఎందుకు తిరస్కరిస్తారని, మళ్ళీ లేపలేడని ఎందుకు బావిస్తారని ప్రశ్నిచడం జరిగింది. (తైసీరుర్రహ్మాన్)

71 – అగ్గిరాయిని మీరు సృష్టించారా లేక మేమా? అదేవిధంగా అరబ్ ప్రాంత్రంలో రెండు రకాలచెట్లు ఉన్నాయి. వీటిని ఒక దానితో ఒకటి రగిడితే అగ్గిపుడుతుంది. అదేవిధంగా ప్రపంచంలో మీరు రాజేస్తున్న ఈ అగ్గి నరకాగ్నిలో 70వ వంతు.

73 – మానవులందరూ అగ్ని ద్వారానే తమ ఆహారాన్ని తయారు చేస్తారు. అందరూ దీన్నుండి లాభం పొందుతున్నారు అగ్ని రాళ్ళద్వారా, ఇనుము ద్వారా పుడుతుంది మానవులు దీన్ని గమనించాలి. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

86,87 – మీరు అల్లాహ్ అధీనంలోనే ఉన్నారని, మరణానంతర జీవితం ఉందని అనటానికి మీ ఆత్మలే సరైన సాక్ష్యాలు మీ శరీరాలనుండి మీ ఆత్మలను ప్రవేశింపజేసిందీ మేమే తీసేది మేము అదే విధంగా మళ్ళీ ఆత్మలను ప్రవేశాపజేస్తాము మీ జన్మలో, మీ జీవితంలో, మీమరణంలో మీకు ఏమాత్రం పాత్రలేనప్పుడు మరణానంతర జీవితంలో ఎందుకు జోక్యంచేసుకుంటారు. (తఫ్సీర్ ఇబ్నేకసీర్)

90,91 – మరణించిన వారు పుణ్యాత్ములైతే దైవదూతలు వారికి పరలోక శుభవార్తలు అందజేస్తారు.

96 – ప్రవక్త (స) పై ఈ వాక్యం అవతరించినపుడు ఈ వాక్యాన్ని రకూలో పఠించమని ఆదేశించారు. (తఫ్సీర్ ఇబ్నెసీర్)

**సూరహ్ హదీద్ పరిచయం**

ఇది మదీనాలో అవతరించబడింది. ఇందులో 129 వాక్యాలు, 4 రుకూలు ఉన్నాయి. అల్ వాఖిఅహ్, అల్ హదీద్ సూరాల అవతరణకాలం, ప్రదేశం వేరైనా రెంటిలో ఒకే విధమైన పోలికలు, ఆదేశాలు ఉన్నాయి. అందరి కంటే ముందు సత్కార్యాల్లో పాల్గొన్న వారిని ప్రొత్సహించడం జరిగింది. మక్కా విజయానికి ముందు సత్కార్యాల్లో పాల్గొన్న వారు తరువాత పాల్గొన్న వారి కంటే గొప్ప వారు. అయితే అల్లాహ్ (త) ఇరువర్గాలను ప్రియభక్తులుగా పరిగణించాడు. దీనికి తోడుగా ముస్లిములను సత్కార్యాల్ల, ఘన కార్యాల్ల పట్ల ప్రోత్సహించడం జరిగింది.

## 1 - 15 వాక్యాల అనువాదం :-

బిస్మిల్లాహిర్రహ్మానిర్రహీమ్

1 భూమిలోనూ, ఆకాశాలలోనూ ఉన్న ప్రతి వస్తువూ అల్లాహ్ పవిత్రతను కొనియాడుతోంది. ఆయనే శక్తిమంతుడు, వివేకవంతుడూను. 2 భూమ్యాకాశాల సామ్రాజ్యానికి ప్రభువు ఆయనే. ఆయనే జీవితాన్ని ప్రసాదిస్తున్నాడు, మరణాన్ని కలిగిస్తున్నాడు, ప్రతివస్తువుపై అధికారం కలిగి ఉన్నాడు. 3 ఆయనే ఆరంభమూ, ఆయనే అంతమూ; ఆయనే బాహ్యమూ, ఆయనే గూఢమూ. ఆయనకు ప్రతి వస్తువును గురించి తెలుసు. 4 ఆయనే ఆకాశాలనూ, భూమినీ, ఆరు దినాలలో సృష్టించాడు, తరువాత అధికార పీఠాన్ని అధిష్ఠించాడు. భూమి లోపలకు పోయేదీ, అందులో నుండి వెలుపలకు వచ్చేదీ, ఆకాశం నుండి దిగేదీ, దానిలోపలకు ఎక్కేదీ, అంతా ఆయన జ్ఞాన పరిధిలో ఉన్నది. మీరు ఎక్కడ ఉన్నా ఆయన మీతో ఉన్నాడు చేస్తూ ఉన్నా మీరు దానిని ఏపని ఆయన చూస్తున్నాడు. 5 ఆయనే భూమ్యాకాశాల సామ్రాజ్యానికి అధిపతి. సమస్త వ్యవహారాలు నిర్ణయనిమిత్తం ఆయనవైపునకే తీసుకుపోబడతాయి. 6 ఆయనే రాత్రిని పగలులోకీ పగలును రాత్రిలోకి ప్రవేశింపజేస్తాడు. హృదయాలలో దాగి ఉన్న రహస్యాలను సైతం ఆయన ఎరుగును. 7 అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తనూ విశ్వసించండి, ఆయన మిమ్మల్ని ఏ వస్తువులపై ఖలీఫాగా నియమించాడో, వాటిలో నుండి ఖర్చు పెట్టండి. మీలో విశ్వసించి ధనం ఖర్చుపెట్టే వారికి గొప్ప ప్రతిఫలం లభిస్తుంది. 8 మీకు ఏమయింది, అల్లాహ్‌ను మీరు విశ్వసించరు? వాస్తవానికి ప్రవక్త, మీ ప్రభువును విశ్వసించండని మీకు పిలుపునిస్తున్నాడు. ఆయన మీచేత ప్రమాణం చేయించుకున్నాడు. మీరు నిజమైన విశ్వాసులే అయితే. తన దాసునిపై స్పష్టమైన వాక్యాలను అవతరింపజేస్తూ ఉన్నవాడు అల్లాహ్‌యే, 9 ఆయన వాటి ద్వారా మిమ్మల్ని చీకట్ల నుండి వెలుగులోకి తీసుకురా దలచుకున్నాడు. యదార్థం ఏమిటంటే, మీరంటే ఎంతో వాత్సల్యం, ఎంతో దయ ఉన్నాయి. 10 అసలు మీరు అల్లాహ్ మార్గంలో ఖర్చు పెట్టకపోవటానికి కారణం ఏమిటి? వాస్తవానికి భూమ్యాకాశాల వారసత్వం అల్లాహ్‌కు మాత్రమే ఉంది? మీలో విజయం తరువాత

بِسْمِ اللّٰهِ الرَّحْمٰنِ الرَّحِيْمِ
سَبَّحَ لِلّٰهِ مَا فِي السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَهُوَ الْعَزِيْزُ
الْحَكِيْمُ ۝ لَهٗ مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ يُحْيٖ وَ
يُمِيْتُ ۚ وَهُوَ عَلٰى كُلِّ شَيْءٍ قَدِيْرٌ ۝ هُوَ الْاَوَّلُ
وَالْاٰخِرُ وَالظَّاهِرُ وَالْبَاطِنُ ۚ وَهُوَ بِكُلِّ شَيْءٍ
عَلِيْمٌ ۝ هُوَ الَّذِيْ خَلَقَ السَّمٰوٰتِ وَالْاَرْضَ
فِيْ سِتَّةِ اَيَّامٍ ثُمَّ اسْتَوٰى عَلَى الْعَرْشِ ۚ يَعْلَمُ مَا
يَلِجُ فِي الْاَرْضِ وَمَا يَخْرُجُ مِنْهَا وَمَا يَنْزِلُ
مِنَ السَّمَآءِ وَمَا يَعْرُجُ فِيْهَا ۚ وَهُوَ مَعَكُمْ اَيْنَ
مَا كُنْتُمْ ۚ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ بَصِيْرٌ ۝ لَهٗ
مُلْكُ السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ وَاِلَى اللّٰهِ تُرْجَعُ
الْاُمُوْرُ ۝ يُوْلِجُ الَّيْلَ فِي النَّهَارِ وَيُوْلِجُ النَّهَارَ
فِي الَّيْلِ ۚ وَهُوَ عَلِيْمٌۢ بِذَاتِ الصُّدُوْرِ ۝ اٰمِنُوْا
بِاللّٰهِ وَرَسُوْلِهٖ وَاَنْفِقُوْا مِمَّا جَعَلَكُمْ مُّسْتَخْلَفِيْنَ
فِيْهِ ۚ فَالَّذِيْنَ اٰمَنُوْا مِنْكُمْ وَاَنْفَقُوْا لَهُمْ اَجْرٌ
كَبِيْرٌ ۝ وَمَا لَكُمْ لَا تُؤْمِنُوْنَ بِاللّٰهِ ۚ وَالرَّسُوْلُ
يَدْعُوْكُمْ لِتُؤْمِنُوْا بِرَبِّكُمْ وَقَدْ اَخَذَ مِيْثَاقَكُمْ
اِنْ كُنْتُمْ مُّؤْمِنِيْنَ ۝ هُوَ الَّذِيْ يُنَزِّلُ عَلٰى
عَبْدِهٖۤ اٰيٰتٍۭ بَيِّنٰتٍ لِّيُخْرِجَكُمْ مِّنَ الظُّلُمٰتِ
اِلَى النُّوْرِ ۚ وَاِنَّ اللّٰهَ بِكُمْ لَرَءُوْفٌ رَّحِيْمٌ ۝ وَمَا
لَكُمْ اَلَّا تُنْفِقُوْا فِيْ سَبِيْلِ اللّٰهِ وَلِلّٰهِ مِيْرَاثُ
السَّمٰوٰتِ وَالْاَرْضِ ۚ لَا يَسْتَوِيْ مِنْكُمْ مَّنْ اَنْفَقَ
مِنْ قَبْلِ الْفَتْحِ وَقٰتَلَ ۚ اُولٰٓئِكَ اَعْظَمُ دَرَجَةً
مِّنَ الَّذِيْنَ اَنْفَقُوْا مِنْ بَعْدُ وَقٰتَلُوْا ۚ وَكُلًّا
وَّعَدَ اللّٰهُ الْحُسْنٰى ۚ وَاللّٰهُ بِمَا تَعْمَلُوْنَ خَبِيْرٌ ۝
مَنْ ذَا الَّذِيْ يُقْرِضُ اللّٰهَ قَرْضًا حَسَنًا فَيُضٰعِفَهٗ

ఖర్చు పెట్టినవారు, జిహాద్ చేసినవారు, విజయానికి
పూర్వం ఖర్చు పెట్టిన వారితో, జిహాద్ చేసిన వారితో
ఎన్నటికి సమానులు కాలేరు. వారి అంతస్తు, తరువాత
ఖర్చుపెట్టిన వారికంటే, జిహాద్ చేసినవారి కంటే గొప్పది.
అయినా అల్లాహ్ ఉభయులకూ మంచివాగ్దానాలు చేసి
ఉన్నాడు. మీరు చేసిన దానిని అల్లాహ్ బాగా ఎరుగును.
11 అల్లాహ్‌కు రుణం ఇచ్చేవాడెవడైనా ఉన్నాడా? మంచి
రుణం; అటువంటి వానికి అల్లాహ్ దానిని ఎన్నోరెట్లు పెంచి
తిరిగి ఇస్తాడు. అతనికి ఎంతో శ్రేష్ఠమైన ప్రతిఫలం
లభిస్తుంది. 12 విశ్వాసులైన స్త్రీ పురుషుల ముందూ, వారి
కుడివైపునా వెలుగు పరుగెడుతూ ఉండటాన్ని నీవు
చూస్తావు. ఆ రోజున ''ఈనాడు మీకు
శుభవాంకలుగుతుంది'' అని అనబడుతుంది.
క్రిందకాలువలు ప్రవహించే స్వర్గవనాలు ఉంటాయి, అక్కడ
వారు శాశ్వతంగా ఉంటారు. ఇదే మహత్తరమైన సాఫల్యం.
13 ఆనాడు కపట పురుషుల కపట స్త్రీల పరిస్థితి ఎలా
ఉంటుందంటే, వారు విశ్వాసులతో, ''కొంచెం మావైపు
చూడండి, మేము మీ వెలుగు ద్వారా కొంత ప్రయోజనం
పొందుతావు'' అని అంటారు. కాని వారితో,
''వెనక్కివెళ్ళండి. మీ వెలుగును మరొక చోట ఎక్కడైనా
వెతుక్కోండి'' అని అనబడుతుంది. తరువాత వారి మధ్య
ఒక గోడను అడ్డుగా నిలబెట్టటం జరుగుతుంది. దానికి
ఒక ద్వారం కూడ ఉంటుంది. ఆ ద్వారానికి లోపల
సౌఖ్యం, బయటవమాత్రం యాతన. 14 వారు
విశ్వాసులతో, ''మేము మీతో కలసి ఉండలేదా?'' అని
ఎలుగెత్తి మాటిమాటికీ అరుస్తూ ఉంటారు. విశ్వాసులు
ఇలా సమాధానం ఇస్తారు, ''నిజమే, కాని మిమ్మల్ని మీరే
స్వయంగా పరీక్షకు గురిచేసుకున్నారు, అవకాశవాదానికి
పాల్పడ్డారు, సందేహంలో పడిపోయారు. లేనిపోని ఆశలు
మిమ్మల్ని మోసం చేశాయి. చివరకు అల్లాహ్ నిర్ణయం
వచ్చేసింది. అంతిమక్షణం వరకూ ఆ గజమొనగాడు
మిమ్మల్ని అల్లాహ్ విషయంలో మోసం చేస్తూవచ్చాడు. 15
కనుక ఈ రోజు మీనుండి ఎలాంటి పరిహారమూ
తీసుకోబడదు. బాహాటంగా అవిశ్వాసానికి ఒడిగట్టిన వారి
నుండి కూడా పరిహారమూ తీసు కోవటం జరగదు. మీ
నివాస స్థలం నరకం, అదే మీ మంచి చెడలను చూస్తుంది.
ఇది చాలా చెడ్డ పర్యవసానం.

لَهٗ وَلَهٗۤ اَجْرٌ كَرِيْمٌ ﴿١١﴾ يَوْمَ تَرَى الْمُؤْمِنِيْنَ وَ
الْمُؤْمِنٰتِ يَسْعٰى نُوْرُهُمْ بَيْنَ اَيْدِيْهِمْ وَبِاَيْمَانِهِمْ
بُشْرٰىكُمُ الْيَوْمَ جَنّٰتٌ تَجْرِيْ مِنْ تَحْتِهَا الْاَنْهٰرُ
خٰلِدِيْنَ فِيْهَا ؕ ذٰلِكَ هُوَ الْفَوْزُ الْعَظِيْمُ ﴿١٢﴾ يَوْمَ
يَقُوْلُ الْمُنٰفِقُوْنَ وَالْمُنٰفِقٰتُ لِلَّذِيْنَ اٰمَنُوا
انْظُرُوْنَا نَقْتَبِسْ مِنْ نُّوْرِكُمْ ۚ قِيْلَ ارْجِعُوْا
وَرَآءَكُمْ فَالْتَمِسُوْا نُوْرًا ؕ فَضُرِبَ بَيْنَهُمْ بِسُوْرٍ لَّهٗ
بَابٌ ؕ بَاطِنُهٗ فِيْهِ الرَّحْمَةُ وَظَاهِرُهٗ مِنْ قِبَلِهِ
الْعَذَابُ ﴿١٣﴾ يُنَادُوْنَهُمْ اَلَمْ نَكُنْ مَّعَكُمْ ؕ قَالُوْا بَلٰى
وَلٰكِنَّكُمْ فَتَنْتُمْ اَنْفُسَكُمْ وَتَرَبَّصْتُمْ وَارْتَبْتُمْ
وَغَرَّتْكُمُ الْاَمَانِيُّ حَتّٰى جَآءَ اَمْرُ اللّٰهِ وَغَرَّكُمْ
بِاللّٰهِ الْغَرُوْرُ ﴿١٤﴾ فَالْيَوْمَ لَا يُؤْخَذُ مِنْكُمْ فِدْيَةٌ
وَّلَا مِنَ الَّذِيْنَ كَفَرُوْا ؕ مَاْوٰىكُمُ النَّارُ ؕ هِيَ
مَوْلٰىكُمْ ؕ وَبِئْسَ الْمَصِيْرُ ﴿١٥﴾ اَلَمْ يَاْنِ لِلَّذِيْنَ
اٰمَنُوْۤا اَنْ تَخْشَعَ قُلُوْبُهُمْ لِذِكْرِ اللّٰهِ وَمَا نَزَلَ
مِنَ الْحَقِّ ۙ وَلَا يَكُوْنُوْا كَالَّذِيْنَ اُوْتُوا الْكِتٰبَ
مِنْ قَبْلُ فَطَالَ عَلَيْهِمُ الْاَمَدُ فَقَسَتْ قُلُوْبُهُمْ ؕ

**వాక్యాల సంబంధం :-** సూరహ్ ప్రారంభంలో అల్లాహ్ గుణగుణాలను, గొప్ప తనాన్ని, శక్తులను, నిర్ణయాలను గూర్చి పేర్కొనడం జరిగింది. అదేవిధంగా అవిశ్వాస బలహీనులను అల్లాహ్‌కు, ఆయన ప్రవక్త (స)కు విధేయుత చూపాలని గుచ్చి చెప్పడం జరిగింది. దైవమార్గంలో దాన ధర్మాలు చేస్తే తీర్పు దినం నాడు వారికొరకు వెలుగులభిస్తుందని, అందువల్ల నిర్మలమైన మనస్సుతో దాన ధర్మాలు చేయాలని ప్రోత్సహించడం జరిగింది.

## 1 – 15 వాక్యాల వ్యాఖ్యానం :-

1 – అంటే జీవులూ, నిర్జీవులూ అన్ని అల్లాహ్‌ను స్తుతిస్తూనే ఉన్నాయి (ఇస్రా 44/17)ని చూడండి.

3 – ఈ వాక్యం చాలా ముఖ్యమైనది. ఇబ్నే అబ్బాస్ (ర) సహచరుల్లో ఒకరు నామనసులో ఎన్నో అనుమానలు వస్తుంటాయని విన్నవించు కున్నారు దానికిగి అనుమానాలు వచ్చినపుడు మనసులో అల్లాహ్‌ను ప్రార్థించమని ఉపదేశించారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

7 – ముస్లిములు అల్లాహ్ పట్ల, ప్రవక్త(స) పట్ల ధృఢ విశ్వాసం కలిగి ఉండాలి వారి విశ్వాసం వారి ఆచరణల ద్వారా వ్యక్తం అవ్వాలి అల్లాహ్ ప్రసాదించిన ధనాన్ని ధర్మసమ్మతంగా ఖర్చుచేయాలి ఈ ధనానికి అసలు యజమాని అల్లాహ్, అయితే మానవునికి దానిలో అధికారాలు ఇవ్వబడ్డాయి. ఏది ఏమైనా అల్లాహ్ మార్గంలో దాన ధర్మాలు చేయమని ప్రోత్సహించడంజరిగింది. (తైసీరుర్రహ్మాన్)

11 – అబుస్స ఊద్ ప్రకారం అల్లాహ్ (త) ముందు తన మార్గంలో ఖర్చుచేయమని ఆదేశించాడు. పిసినారిగా వ్యవహరించే వారిని చీవాట్లు పెట్టడం జరిగింది. అల్లాహ్ మార్గంలో ఖర్చు చెయమని ప్రోత్సహించడం జరిగింది అల్లాహ్ మార్గంలో ఖర్చు చేసిన వారు అల్లాహ్‌కు రుణం ఇచ్చినట్టే. దాని ప్రతి ఫలం వారి తప్పకుండా లభిస్తుంది. దాన ధర్మాలు చేసేవారు మంచి ఉద్దేశంతో చేయాలి తన కుటుంబంపై, బంధువులపై ఖర్చు చేయాలి అంటే ప్రతి మంచి కార్యంలో పాల్గొనాలి. (తైసీరుర్రహ్మాన్)

12 – ముస్లిములకు వారి సత్కార్యాలకు తగినట్టు వెలుగు లభిస్తుంది, వారికి అన్ని వైపుల వ్యాపించి ఉంటుంది. వారు తమ కార్యాలకను గుణంగా పుల్‌సిరాత్‌ను దాటుతారు. (తఫ్సీర్ ఇబ్నెకసీర్)

13 – ఈ వెలుగు మీకు విశ్వాసం, మరియు సత్కార్యాల ద్వారా లభించింది విశ్వసించే, సత్కార్యాలు చేసే మైదానం భూలోకం, ఇక్కడ వెలుగు కావాలంటే అక్కడ విశ్వసించి సత్కార్యాలు చేసి ఉండవలసింది.(తైసీరుల్ ఖుర్‌ఆన్)

15 – అంటే ఇది విశ్వాసుల, కపటాకారులసంభాషణ అక్కడ మీరు ధన సంపదలవెంట పడ్డారు. ఇక్కడమీకు ధన సంపదలు లభించినా ఏమీలాభం చేకూరదు. నరకాగ్ని నుండి మిమ్మల్ని మీరు రక్షించుకోనూలేరు. లేదా మేమూ మిమ్మల్ని రక్షించలేము. (తైసీరుల్‌ఖుర్‌ఆన్)

## 16 – 29 వాక్యాల అనువాదం :-

16 విశ్వాసుల హృదయాలు అల్లాహ్ ప్రస్తావనవల్ల చలించే సమయం, ఆయన అవతరింపజేసిన సత్యం ముందు వంగిపోయే సమయం ఇంకా రాలేదా? పూర్వం గ్రంథం ఇవ్వ బడిన ప్రజలలా వారు మారిపోకూడదు. ఒక సుదీర్ఘకాలం వారిపై గడచిపోయింది. అప్పుడు వారి హృదయాలు కఠిన మయ్యాయి. ఈనాడు వారిలో అనేకులు పరమ దుర్మార్గులు, 17 బాగా గుర్తుంచుకోండి, అల్లాహ్ భూమికి, మరణం తరువాత జీవంపోస్తాడని; మేము సూచనలను మీకు స్పష్టంగా చూపించాము,

وَكَثِيرٌ مِّنْهُمْ فَاسِقُونَ ﴿١٦﴾ اعْلَمُوا أَنَّ اللَّهَ
يُحْيِي الْأَرْضَ بَعْدَ مَوْتِهَا ۚ قَدْ بَيَّنَّا لَكُمُ
الْآيَاتِ لَعَلَّكُمْ تَعْقِلُونَ ﴿١٧﴾ إِنَّ الْمُصَّدِّقِينَ
وَالْمُصَّدِّقَاتِ وَأَقْرَضُوا اللَّهَ قَرْضًا حَسَنًا يُضَاعَفُ

బహుశా మీరు విజ్ఞతతో వ్యవహరిస్తారని. 18 స్త్రీ
పురుషులలో దాన ధర్మాలు చేసి అల్లాహ్‌కు మంచి రుణం
ఇచ్చేవారికి, ఎన్నో రెట్లు పెంచి దానిని తిరిగి ఇవ్వటం
జరుగుతుంది; వారికి ఎంతో మంచి ప్రతిఫలం లభిస్తుంది.
19 అల్లాహ్‌నూ, ఆయన ప్రవక్తలనూ విశ్వసించిన వారే
తమ ప్రభువు దృష్టిలో సత్య సంధులు మరియు
సాక్షులూను. వారికి వారి ప్రతిఫలం, వారి జ్యోతి
లభిస్తాయి. అవిశ్వాసానికి పాల్పడినవారు, మా వాక్యాలను
నిరాకరించినవారే నరకవాసులవుతారు. 20 బాగా
తెలుసుకోండి, ఈ ప్రాపంచిక జీవితం ఒక ఆట, ఒక
వినోదం, బాహ్యపటాటపం, పరస్పరం ప్రగల్భాలు
పలకటం, సంపద, సంతానాల విషయంలో ఒకరిపై ఒకరు
ఆధిక్యం పొందటానికి ప్రయత్నించటం తప్ప మరేమీకాదు.
దాని ఉదాహరణ ఇలా ఉంది; వర్షం కురిసింది. అప్పుడు
దాని వల్ల మొలకెత్తి పెరిగిన చెట్లూ చేమలను చూచి, రైతులు
సంతోషపడ్డారు. తరువాత, అవే పండుతాయి. ఆ తరువాత
అవి పసుపుపచ్చగా మారిపోవటాన్ని నీవు చూస్తావు. ఆపై
అవి ఎండిపోయి పొట్టుగా మారిపోతాయి. దీనికి భిన్నంగా,
పరలోకం ఇలా ఉంటుంది. అక్కడ తీవ్రమైన శిక్ష
ఉంటుంది, అల్లాహ్ క్షమాభిక్ష, ఆయన ప్రసన్నత
ఉంటాయి. ప్రాపంచిక జీవంతం ఒక మాయతడిక తప్ప
మరేమీకాదు. 21 మీ ప్రభువు క్షమాభిక్ష వైపునకు
పరుగెత్తండి, ఒకరికంటే ముందు ఒకరు పోయే కృషి
చేయండి; ఆకాశాలంత, భూమియంత విశాలమైన
స్వర్గంవైపునకు పరుగెత్తండి. అది అల్లాహ్‌నూ, ఆయన
ప్రవక్తలనూ విశ్వసించిన వారి కొరకు సిద్ధంచేయబడింది.
ఇది అల్లాహ్ అనుగ్రహం; తాను కోరిన వారికి
అయనదానిని ప్రసాదిస్తాడు. అల్లాహ్ ఎంతో అనుగ్రహం
కలవాడు. 22 భూమిపై గానీ లేదా స్వయంగా మీ
అత్మలపైగానీ అవతరించే ఏ ఆపద అయనా సరే, దానిని
మేము ఉనికిలోకి తీసుకువచ్చేముందు ఒక గ్రంథంలో వ్రాసి
పెట్టకుండా ఉండలేదు. అలా చేయటం అల్లాహ్‌కు చాలా
సులభం. 23 మీకు ఎలాంటి నష్టం జరిగినా, దానికి మీరు
బాధపడకుండా ఉండాలని, అల్లాహ్ మీకు ఏదైనా
ప్రసాదిస్తే, దానికి మీరు మురిసిపోకుండా ఉండాలని.
తమను తాము గొప్పవారమని భావించి, అహంభావం
ప్రదర్శించే వారికి అల్లాహ్ ప్రేమించడు. 24 వారు
స్వయంగా లోభత్వం పాటించటమే కాక,
ఇతరులనుకూడా లోభత్వానికి పురికొలుపుతారు. ఇక,
ఒకవేళ ఎవడైనా ముఖం త్రిప్పుకుంటే, సద్గుణ సంపన్నుడైన
అల్లాహ్ అక్కరలేనివాడు. 25 మేము మా ప్రవక్తలను

لَهُمْ وَلَهُمْ اَجْرٌ كَرِيْمٌ ﴿١٨﴾ وَالَّذِيْنَ اٰمَنُوْا
بِاللّٰهِ وَرُسُلِهٖٓ اُولٰٓئِكَ هُمُ الصِّدِّيْقُوْنَ ۖ وَالشُّهَدَآءُ
عِنْدَ رَبِّهِمْ ۭ لَهُمْ اَجْرُهُمْ وَنُوْرُهُمْ ۭ وَالَّذِيْنَ
كَفَرُوْا وَكَذَّبُوْا بِاٰيٰتِنَآ اُولٰٓئِكَ اَصْحٰبُ
الْجَحِيْمِ ﴿١٩﴾ اِعْلَمُوْٓا اَنَّمَا الْحَيٰوةُ الدُّنْيَا لَعِبٌ
وَّلَهْوٌ وَّزِيْنَةٌ وَّتَفَاخُرٌۢ بَيْنَكُمْ وَتَكَاثُرٌ فِي
الْاَمْوَالِ وَالْاَوْلَادِ ۭ كَمَثَلِ غَيْثٍ اَعْجَبَ الْكُفَّارَ
نَبَاتُهٗ ثُمَّ يَهِيْجُ فَتَرٰىهُ مُصْفَرًّا ثُمَّ يَكُوْنُ
حُطٰمًا ۭ وَفِي الْاٰخِرَةِ عَذَابٌ شَدِيْدٌ ۙ وَّمَغْفِرَةٌ
مِّنَ اللّٰهِ وَرِضْوَانٌ ۭ وَمَا الْحَيٰوةُ الدُّنْيَآ
اِلَّا مَتَاعُ الْغُرُوْرِ ﴿٢٠﴾ سَابِقُوْٓا اِلٰى مَغْفِرَةٍ
مِّنْ رَّبِّكُمْ وَجَنَّةٍ عَرْضُهَا كَعَرْضِ السَّمَآءِ
وَالْاَرْضِ ۙ اُعِدَّتْ لِلَّذِيْنَ اٰمَنُوْا بِاللّٰهِ وَ
رُسُلِهٖ ۭ ذٰلِكَ فَضْلُ اللّٰهِ يُؤْتِيْهِ مَنْ يَّشَآءُ ۭ
وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿٢١﴾ مَآ اَصَابَ مِنْ
مُّصِيْبَةٍ فِي الْاَرْضِ وَلَا فِيْٓ اَنْفُسِكُمْ اِلَّا
فِيْ كِتٰبٍ مِّنْ قَبْلِ اَنْ نَّبْرَاَهَا ۭ اِنَّ ذٰلِكَ
عَلَى اللّٰهِ يَسِيْرٌ ﴿٢٢﴾ لِّكَيْلَا تَاْسَوْا عَلٰي مَا
فَاتَكُمْ وَلَا تَفْرَحُوْا بِمَآ اٰتٰىكُمْ ۭ وَاللّٰهُ لَا
يُحِبُّ كُلَّ مُخْتَالٍ فَخُوْرِۨ ﴿٢٣﴾ الَّذِيْنَ يَبْخَلُوْنَ
وَيَاْمُرُوْنَ النَّاسَ بِالْبُخْلِ ۭ وَمَنْ يَّتَوَلَّ
فَاِنَّ اللّٰهَ هُوَ الْغَنِيُّ الْحَمِيْدُ ﴿٢٤﴾ لَقَدْ اَرْسَلْنَا
رُسُلَنَا بِالْبَيِّنٰتِ وَاَنْزَلْنَا مَعَهُمُ الْكِتٰبَ
وَالْمِيْزَانَ لِيَقُوْمَ النَّاسُ بِالْقِسْطِ ۚ وَاَنْزَلْنَا
الْحَدِيْدَ فِيْهِ بَاْسٌ شَدِيْدٌ وَّمَنَافِعُ لِلنَّاسِ
وَلِيَعْلَمَ اللّٰهُ مَنْ يَّنْصُرُهٗ وَرُسُلَهٗ بِالْغَيْبِ ۭ
اِنَّ اللّٰهَ قَوِيٌّ عَزِيْزٌ ﴿٢٥﴾ وَلَقَدْ اَرْسَلْنَا نُوْحًا وَّ
اِبْرٰهِيْمَ وَجَعَلْنَا فِيْ ذُرِّيَّتِهِمَا النُّبُوَّةَ وَالْكِتٰبَ

فَمِنْهُمْ مُّهْتَدٍ ۚ وَكَثِيْرٌ مِّنْهُمْ فٰسِقُوْنَ ﴿٢٦﴾ ثُمَّ
قَفَّيْنَا عَلٰٓى اٰثَارِهِمْ بِرُسُلِنَا وَقَفَّيْنَا بِعِيْسَى
ابْنِ مَرْيَمَ وَاٰتَيْنٰهُ الْاِنْجِيْلَ ۙ وَجَعَلْنَا فِيْ
قُلُوْبِ الَّذِيْنَ اتَّبَعُوْهُ رَاْفَةً وَّرَحْمَةً ۭ وَرَهْبَانِيَّةَ
ابْتَدَعُوْهَا مَا كَتَبْنٰهَا عَلَيْهِمْ اِلَّا ابْتِغَاۗءَ رِضْوَانِ
اللّٰهِ فَمَا رَعَوْهَا حَقَّ رِعَايَتِهَا ۚ فَاٰتَيْنَا الَّذِيْنَ
اٰمَنُوْا مِنْهُمْ اَجْرَهُمْ ۚ وَكَثِيْرٌ مِّنْهُمْ فٰسِقُوْنَ ﴿٢٧﴾
يٰٓاَيُّهَا الَّذِيْنَ اٰمَنُوا اتَّقُوا اللّٰهَ وَاٰمِنُوْا بِرَسُوْلِهٖ
يُؤْتِكُمْ كِفْلَيْنِ مِنْ رَّحْمَتِهٖ وَيَجْعَلْ لَّكُمْ نُوْرًا
تَمْشُوْنَ بِهٖ وَيَغْفِرْ لَكُمْ ۭ وَاللّٰهُ غَفُوْرٌ رَّحِيْمٌ ﴿٢٨﴾ۙ
لِّئَلَّا يَعْلَمَ اَهْلُ الْكِتٰبِ اَلَّا يَقْدِرُوْنَ عَلٰي شَيْءٍ
مِّنْ فَضْلِ اللّٰهِ وَاَنَّ الْفَضْلَ بِيَدِ اللّٰهِ يُؤْتِيْهِ
مَنْ يَّشَاۗءُ ۭ وَاللّٰهُ ذُو الْفَضْلِ الْعَظِيْمِ ﴿٢٩﴾

స్పష్టమైన సూచనలతో, హితోపదేశాలతో పంపాము.
వారితోపాటు గ్రంథాన్నీ, త్రాసునూ అవతరింపజేశాము;
ప్రజలు న్యాయంపై స్థిరంగా ఉండాలని. ఇనుమునూ
దింపాము. అందులో మహత్తరమైన శక్తి ఉన్నది. ప్రజలకు
ప్రయోజనాలూ ఉన్నాయి. ఇలా ఎందుకు చేయ
బడిందంటే, ఆయనను చూడకుండానే ఎవడు
ఆయనకూ, ఆయన ప్రవక్తలకూ సహాయపడతాడో
అల్లాహ్‌కు తెలియాలని. నిశ్చయంగా అల్లాహ్ ఎంతో
దృఢమైనవాడు, సర్వశక్తిమంతుడూను. 26 మేము
నూహ్‌నూ, ఇబ్రాహీమ్‌నూ పంపాము. ఆ ఇద్దరి సంతతిలో
ప్రవక్తపదవినీ, గ్రంథన్నీ పెట్టాము. తరువాత వారి
సంతానంలో కొందరు సన్మార్గాన్ని అవలంబించారు; కాని
చాలామంది అవిధేయత చూపారు. 27 వారి తరువాత
మేము వరుసగా ప్రవక్తలను పంపాము. వారందరి తరువాత
మర్యమ్ కుమారుడు ఈసాను ప్రభవింపజేశాము,
ఆయనకు ఇన్ జీల్ ను ప్రసాదించాము. ఆయనను
అనుసరించిన వారి హృదయాలలో మేము జాలిని,
కరుణను కలిగించాము. వైరాగ్యాన్ని వారు స్వయంగా
కల్పించుకున్నా. మేము దానిని పాటించే విషయంలో,
నాయ్యంచేకూర్చలేక పోయరు. వారిలో విశ్వసించినవారికి
మేము వారి ప్రతిఫలాన్ని ప్రసాదించాము. కాని వారిలో
పలుపురు అవిధేయులు.28 విశ్వసించిన ప్రజలారా!
అల్లాహ్‌కు భయపడండి, ఆయన ప్రవక్తను విశ్వసించండి.
అల్లాహ్ మీకు తన కారుణ్యంలోనుంచి రెట్టింపు భాగాన్ని
ప్రసాదిస్తాడు, మీకు జ్యోతిని ప్రసాదిస్తాడు, దాని
వెలుగులో మీరు నడుస్తారు, మీ పొరపాట్లను క్షమిస్తాడు.
అల్లాహ్ ఎంతో క్షమించేవాడు, కనికరించేవాడూను. 29
అల్లాహ్ అనుగ్రహంపై వారికి ఏ విధమైన గుత్తాధిపత్యం
లేదనీ, అల్లాహ్ అనుగ్రహం స్వయంగా ఆయన చేతులలోనే
ఉన్నదనీ, తానుకోరిన వారికి ఆయన దానిని
ప్రసాదిస్తాడనీ, ఆయన గొప్ప అనుగ్రహశాలి అనీ గ్రంథ
ప్రజలు తెలుసుకోవాలని.

<u>వాక్యాల సంబంధం :-</u> గత వాక్యాల్లో అల్లాహ్ మార్గంలో దాన ధర్మాలు చేయమని ప్రోత్సహించడం జరిగింది. ఈ వాక్యాల్లో అల్లాహ్ మార్గంలో దాన ధర్మాలు చేసేవారు నిశ్చింతగా ఉండాలి. ఎందుకంటే అల్లాహ్ (త) వారి దాన ధర్మాలను, ప్రయత్నాలను వృధాచేయడు. వారికి గొప్ప ప్రతిఫలం ప్రసాదిస్తాడు అయితే ప్రాపంచికసు ఖాలను, పొందుతూ పరలోకాన్ని, అల్లాహ్ క్షమాపణ పట్ల అశ్రద్ధ వహిస్తున్న వారు తమ్ము తామ సరిదిద్దు కోవాలి ఎందుకంటే ఆల్లాహ్ కారుణ్న చాలా విశాలమైనది అంతేకాక జిహాద్ కొరకు సిద్ధం కమ్మని, అల్లాహ్ మార్గలో విశాల హృదయంతో

దాన ధర్మాలు చేయమని ముస్లిములను ఆదేశించటం జరిగింది.

## 16 – 29 – వాక్యాల వ్యాఖ్యం :–

16 – తాబియీన్లల్లో ఫుజైల్ బిన్ అయాజ్ అనే ఒక దొంగ ఉండే వారు ఒకసారి దోపిడీ, దొంగతనం వ్యవహారంలో నిమగ్నమయి. ఎవరో ఈ వాక్యాన్ని అతను వినినట్లు పఠించారు దీని ప్రభువు అతను అప్పటికప్పుడే పశ్చాత్తాపంచెంది ఆవృత్తిని మానివేసి న్యాయంగా ధర్మంగా సంపాదాస్తూ అల్లాహ్‌ను ఆరాధిస్తూ జీవితం గడిపారు. అల్లాహ్ ప్రియభక్తుల్లో వీరు ప్రముఖులు. (తైసీరుల్ ఖుర్‌ఆన్)

19 – అంటే అల్లాహ్‌నూ , ఆయన ప్రవక్తనూ విశ్వసించే వారు సత్యసంధులు. సాక్ష్యుల కొరకు వారి ప్రభువు వద్ద గొప్ప ప్రతిఫలం ఉంది. ప్రజలు మూడు విధాలుగా ఉన్నారు. ధృవీకరించేవారు, విశ్వసించే వారు, అమరవీరులు. (నిసా 4 / 49) అంటే అల్లాహ్‌కు, ఆయన ప్రవక్తకూ విధేయత చూపే వారు ప్రవక్తలతో, సత్య సంధులతో, అమర వీరులతో పాటు ఉంటారు. (తఫ్సీర్ ఇబ్నె కసీర్)

20 – అల్లాహ్ (త) ఈ వాక్యంలో ఇహలోకం నిలకడలేనిదని ధృవీకరించాడు. ప్రపంచంవైపు మానవుడు శారీరకంగా మానసికంగా నిమగ్నమయి ఉంటాడు. అల్లాహ్‌ను పరలోకాన్ని మరచిపోతాడు. పరస్పర అహంకారాలకు, పోటీలకు, గర్వాలకు గురవుతాడు ప్రాపంచిక జీవితం ఒక వర్షం లాంటిది. దాని వల్ల చెట్లు చేమలు, పోలాలు, పంటలు పచ్చగా ఉంటాయి. చూస్తూ ఉండగా అవి పశుపుగా మారి పోట్టుగా మారి పోతాయి. భూమంతా ఖాళీ స్థలంగా మారి పోయి అక్కడ ఏమీ లేనట్లుగా అయిపోతుంది. (తైసీరుర్రహ్మాన్)

25 – అల్లాహ్ (త) ఈ వాక్యంలో ప్రవక్తలను పంపించటంలో గల ఉద్దేశ్యాన్ని పేర్కొన్నాడు ప్రవక్తలకు మహిమలు, సూచనలు ఇవ్వబడ్డాయి. దైవగ్రంథం ఇవ్వబడింది ఇందులో దైవా దేశాలు, సూచనలు నిషిద్ధాలు హితబోధలు ఇవ్వబడ్డాయి. మూడవదాన్ని అల్లాహ్ (త) తూనికగా పేర్కొన్నాడు.

★★★★★